సంపుటము - XI
నెం. 5

24 డిసెంబరు, 1993,
గురువారము,
(శక సం. 1914,
పుష్య o - 3).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	ప్రకటన.	.. 591
2.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు.	.. 591
3.	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు.	.. 606

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1993

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్తులు

అధికార నివేదిక

(ఎనిమిదవ సమావేశము : రెండవ రోజు)

గురువారము, 24 డిసెంబరు, 1992

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు జపాను సహాయం

51–

*7260–సర్వశ్రీ టి· పురుషోత్తమరావు (వరంగల్లు), జి· ముకుందరెడ్డి (పెద్దపల్లి), జె· రత్నాకరరావు (బుగ్గారం), బి· వేదవ్యాస్ (మల్లేశ్వరం):– ఆర్థిక, విద్యుచ్ఛక్తి-శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు 77 కోట్ల రూపాయలను అందించుటకు జపాను ప్రభుత్వం అంగీకరించినదా;

(ఆ) అయినచో, సదరు సహాయంతో చేపట్టదలచిన పనులేవి; విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో ఎంత అభివృద్ధికి అవకాశమున్నది?

ఆర్థిక మరియు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) శ్రీశైలం ఎడమ గట్టు పవర్ ప్రాజెక్టు కోసం ఓఇసిఎఫ్/జపాన్ దాదాపు రూ· 5·48 కోట్ల రుణాన్ని అందచేసింది·

(ఆ) ప్రాజెక్టు సివిలు పనులు నిర్వహించే నిమిత్తం రాష్ట్రంలోని మొట్టమొదటి భూగర్భ పవర్ హౌస్ కోసం జనరేటింగు పరికరాలు, తత్సంబంధమైన ఇతర పరికరాలను సేకరించే నిమిత్తం ఈ రుణాన్ని మంజూరు చేయడం జరిగింది· ఈ ప్రాజెక్టు, సాలుసరి 700 మిలియను యూనిట్ల విద్యుచ్ఛక్తితో 900 మెగావాట్ల అదనపు సామర్థ్యాన్ని ఇస్తుంది·

శ్రీ టి· పురుషోత్తమరావు:– అధ్యక్షా! ఈ అప్పుపై వడ్డీ రేటు ఎంత? ఎన్ని సంవత్సరాలలో తీరిగి చెల్లించాలి? దీనిని సాంకేతికపరమైన పనులుపైన ఎంత ఖర్చు పెడుతున్నారు? సివిల్ వర్క్స్ పైన ఎంత ఖర్చుపెడుతున్నారు? దీనికి ఏమైనా ఎయిడ్

*An asterisk before the name indicates confirmation by the Member.

పెడుతున్నారు? సివిల్ వర్క్సు పైన ఎంత ఖర్చుపెడుతున్నారు? దీనికి ఏమైనా ఎయిడ్ కూడ ఉన్నదా? ఈ ప్రాజెక్టు ఎన్ని సంవత్సరాలలో పూర్తి అవుతుందని మీ అంచనా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా! మొత్తం అంటే దీనికి ఒరిజినల్‌గా లోను శాంక్షన్ అయినది రు· 548 కోట్లు తరువాత అడిషనల్ లోను రు· 420 కోట్లు, మొత్తం 968 కోట్ల రూపాయలు శాంక్షన్ అయినది· తరువాత దీనికి 20 సంవత్సరాలలో రిపేమెంటు పిరియడ్ 2½ శాతం వడ్డీ· ఇది ఎప్పుడు ప్రారంభం అవుతుంది అన్నారు· 1996 జులైలో దీనిని ప్రారంభించాలనే ఆలోచనతో కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి·

శ్రీ బి· పురుషోత్తమరావు అధ్యక్షా! సివిల్ వర్క్సుపైన ఎంత ఖర్చుపెడుతున్నారు? టన్నికల్ వర్క్సుపైన ఎంత ఖర్చుపెడుతున్నారు? ఇందులో ఇంపోర్టెడు చేసుకోనే మెటీరియల్ కూడా ఏమ్మా ఉందా?

శ్రీ కె రోశయ్య:– అధ్యక్షా! నేను ఇందాక మనవిచేశాను 548 కోట్లు పర్టిక్యులర్ శాంక్షన్‌లో Loan has been sanctioned for purchase of equipment and other things. మిగిలినటువంటి 420 కోట్లు రూపాయలు ట్రాన్స్‌మిషన్ ఆఫ్ ల్నస్ పవర్ హౌస్ నుంచి మిగిలినటువంటి వాటి కోసం అంటే యాక్సువల్‌గా ఒకచోట కాదు నేను ఊరకే చదివి వినిపిస్తాను శ్రీశైలం నుంచి హైదరాబాదు, విజయవాడ మరియు కర్నూలు లైన్సు వేసే దానికి – అలాగే దీంట్లో ఎక్విప్‌మెంటు ఫారిన్ కొంత ఉన్నది అయితే వీలువ ఎ మేరకు ఉన్నదో నా దగ్గర సమాచారం లేదు

శ్రీ బి· పురుషోత్తమరావు:– అధ్యక్షా ఎయిడ్ ఏమైనా ఉన్నదా?

Sri K. Rosaiah:- There is no aid.

శ్రీ జి· ముకుందరెడ్డి:– అధ్యక్షా! జపాన్ సహాయంతో చేపట్టినటువంటి కార్యక్రమాలు ఏ సంవత్సరంలో ప్రారంభించారు? కార్యక్రమాలు కాలనిర్దేశిత ప్రకారం జరుగుతున్నాయా? ఒకవేళ జరగకపోయినట్లయితే ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? మంత్రిగారు చెప్పినట్లు 1996లో ఈ యొక్క అశించిన ప్రయోజనాలు ప్రజలకు అందే విధంగా ఈ కార్యక్రమాలు షెడ్యూల్డు ప్రకారంగా జరుగుతున్నాయా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా! మొట్టమొదట్లో సెంట్రల్ ఎల్టిక్రికల్ అథారిటీ 13-5-86 అప్రూవల్ ఇచ్చింది ఇన్ ప్రిన్సిపుల్· తరువాత ప్లానింగ్ కమీషన్ వారు 1-9-1986న దీనికి ఆమోదం తెలియపరచడం జరిగింది· గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 10-2-1988 వెన్డ్ అగ్రిమెంటు ఫర్ 548 కోట్ల రూపాయలు· అలాగే మిగిలినటువంటి వాటిని దరిమిలా చేస్తున్నాము· ఆలస్యము జరగకుండా మనం నిర్ణీత సమయంలో పూర్తి చేసే దానికి సర్వవిధాల ప్రయత్నం చేస్తున్నాము· ముందు ముందు కూడా ప్రయత్నం చేసి మనకు ఉన్న కొరతను తగ్గించేదానికి కొంతమేరకైనా సకల ప్రయత్నాలు చేస్తామని మనవిచేస్తున్నాను·

శ్రీ కె· రత్నాకరరావు:– అధ్యక్షా! జపాను సహాయముగా ఇప్పినటువంటి డబ్బు ఇప్పటివరకు ఎంత ఖర్చు అయినది? పని ఎంత అయినది? ఇంకా కావలసినది ఎంత? ఈ డబ్బు సరిపోతుందా? ఇంతే కాకుండా బన్నల్ ద్వారా ఏది అయితే విద్యుత్ ఉత్పత్తి చేస్తూ ఉందో దాని గురించి పని ఎంత దూరం వచ్చింది? ఇంకా ఎంత కావలసి ఉన్నది? వివరంగా చెప్పమని కోరుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా! సివిల్ వర్క్స్ మీద ఇప్పటివరకు 140·97 లక్షలు ఆర్డర్సు ప్లేస్ చేయడం జరిగింది· అలాగే ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటుకు సంబంధించి రు· 589·50 లక్షలు వీలువెనటువంటి పరికరాల కోసం సుమిటోమో కార్పొరేషన్ జపాను వారికి జనరేటింగ్ ఎక్విప్‌మెంటు వాటిని ఆర్డర్సు ప్లేసు చేయడం జరిగింది·

శ్రీ బి· వేదవ్యాస్:– అధ్యక్షా! జపాను సహాయంతో ఇతర ప్రాజెక్టులు ఏమైనా ప్రారంభిస్తారా? జపాన్ సహాయమే కాకుండా వరల్డ్ బ్యాంకు నిధులతో ఇతర పవర్ ప్రాజెక్టులు మన రాష్ట్రంలో ప్రారంభించేదానికి అవకాశం ఉన్నదా?

– శ్రీ కె· రోశయ్య:– ఇప్పుడు ఓ·ఇ·సి·ఎఫ్·తో మనం సహాయం తీసుకొంటూ ప్రారంభిస్తున్న వాటిని గురించి వివరణకు సంబంధించిన ప్రశ్న· కొత్తగూడెంలో ఉన్నటువంటి ధర్మల్ పవర్ స్టేషను ఎక్విప్‌మెంటుకు జపాను సంస్థలు సరఫరా చేశాయి· వాటి లైఫ్ దాదాపు అంతానికి వస్తుంది· అందువల్ల వారితో సంప్రదించి అక్కడున్నటువంటి మిషనరీ లైఫ్ ఎక్సటెన్షన్ మరియు రీమోడలింగ్ కోసం ఒక ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశాము· అది కూడా 87·56 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుంది· Union Minister for Finance informed that the matter is receiving the attention of the Government of India.

శ్రీ సిపెష్· వితల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా! 548 కోట్ల రూపాయలు రుణం తీసుకొన్నారు· అందు నుంచి ఎన్ని మీషన్స్ తెప్పించారు? ఎన్ని టెక్నికల్ మెషీనరీ తెప్పించారు· జనరేటర్సు తెప్పించారా? అదేవిధంగా అదనంగా 400 కోట్ల రూపాయలు తీసుకొన్నారు కదా! దాని లెన్సు ఏక కాలంలో నిర్వహించబడుతున్నాయా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా! ఈ రెండు ప్రశ్నలకు జవాబు చెప్పినాను· మళ్లీ పెద్దలు అడిగినారు కనుక ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటు మెసర్సు సుమిటోమో కార్పొరేషను జపాను వారికి 589·50 లక్షల రూపాయలు వీలువెన ఎక్విప్‌మెంటు సరఫరా చేసేదానికి ఆర్డర్సు ప్లేస్ చేశాము· అలాగే సివిల్ వర్క్సు కోసం 140·95 లక్షలు మనం ఆర్డర్సు ప్లేస్ చేశాము· విజయవాడ, కర్నూలు, వైజాగ్‌బాదు వాటి అన్నిటికి లెన్సు వేసే నిమిత్తం·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కికల్):– ఇప్పుడు ఈ మెషీనరీ జపాను దగ్గర కొంటున్నాము· మన దగ్గర దానికి ఇతర దేశాల దగ్గర కన్నా జపాను దగ్గర కన్నా జపాను దగ్గర తక్కువకు దొరుకుతుందా? ఎక్కువ అవుతుందా? అట్లాగే సంవత్సరంలో ఎన్ని మాసాలు కరెంటు ఉత్పత్తి అవుతుంది అనే అంచనా వుందా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా! రిజర్వాయర్‌లో నీరు ఉండడాన్ని బట్టి కాలం నిర్ణయం అవుతుంది. రిజర్వాయర్‌లో ఫుల్‌గా నీరు వుంటే హెచ్చు కాలం వస్తుంది. రిజర్వాయర్‌లో నీరు తక్కువగా ఉన్నప్పుడు మనం పవర్ ఎక్కువగా జనరేట్ చేసేదానికి అస్కారం ఉండదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– అధ్యక్షా! ఆ ప్రవాహం వచ్చినప్పుడు ఇది సాధ్యం అయ్యేది రిజర్వాయర్‌లో నీరు వదిలిపెట్టే సమస్య రాదు. ప్రవాహం వచ్చినప్పుడు సంభవం అయ్యేది.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా! మనం అంచనా తయారుచేసేటప్పుడు త్యాఅవుట్ ది ఇయర్ పవర్ జనరేట్ చేయడానికి వీలు ఉంటుంది.

8.40 శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్):– అధ్యక్షా, గతములో ఒకసారి సమాధానం
ఉ. యిచ్చినప్పుడు గాని యిప్పుడు సమాధానం యిచ్చినప్పుడుగాని మంత్రిగారు జపాన్ ఆర్థిక సహాయంతో రాయలసీమలో థర్మల్ పవర్ స్టేషను, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషను, రామగుండం థర్మల్ పవర్ స్టేషను, అదే విధంగా నెల్లూరులో కృష్ణపట్టణం థర్మల్ పవర్ స్టేషను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వానికి అనుమతి కొరకు ప్రతిపాదనలు పంపారని చెప్పారు. వాటి గురించి కేంద్ర ప్రభుత్వం ఏమి చేసింది? జపాన్ ఆర్థిక సహాయముతో యీ నాలుగు ప్రాజక్టులను ఎప్పుడు చేపడుతారు?

శ్రీ కె. రోశయ్య:– ఎగ్జాక్టుగా జపాన్ అని కాదు. ఫారిన్ లోన్ అసిస్టెన్స్ కోసం పోష్ చేసే నిమిత్తం గవర్నమెంటు ఆఫ్ యిండియాకు యిస్తాము. వారు ఏ ఏ విదేశాల నుండి ఏ ఏ సంస్థల నుండి ఎంత వస్తుంది, ఏ సంస్థకు దీనిని పోష్ చేయవచ్చునేది వారే నిర్ణయం చేస్తారు. ముద్దనూరు విషయం చెప్పారు. మనం ఏసియన్ డెవలప్‌మెంటు బ్యాంకు నుండి లోన్ తీసుకొని మనం ఆ పని చేసుకున్నాము. అలాగే కొత్తగూడెములో ల్యాప్ ఎక్స్‌టెన్షన్ అండ్ మోడర్నయిజేషన్‌కు మళ్ళీ జపాన్‌కు పోవలసి వుంటుంది, ఎందుకంటే ఎక్విప్‌మెంటు అంతా కూడ జపాన్ వారు యిచ్చారు. కాబట్టి వారి వద్దలోహం వుంటుంది, నాలెడ్జ్ వుంటుంది, అందుకని వారి దగ్గర నుండి కావాలని అడిగాము. గవర్నమెంటు ఆఫ్ యిండియా వారు సూత్రప్రాయంగా అంగీకరించి వారితో చర్చలు చేసేటప్పుడు దానిని యింక్లూడ్ చేస్తామన్నారు. అలాగే మిగతా అనేక ప్రాజక్టుల కోసము మనము యింటర్నేషనల్ ఏజన్సీల సహాయం కావాలని గవర్నమెంటు ఆఫ్ యిండియాను అడిగినప్పుడు వాటికి అమోదం తెలిపిన తరువాత వాటిని ఎవరికి కావాలంటే వారికి పోష్ చేస్తుంది.

పి.డబ్ల్యు.డి. వర్షాకాలంలో అక్రమాలు

52–

*7169–సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి

(అలంపూర్), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట), సి· నర్సిరెడ్డి (మక్తల్), ఎన్· చంద్రబాబునాయుడు (కుప్పం), శ్రీమతి పి·జె· అమృత కుమారి (పాలకొండ), కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం), డి·ఎస్·ఎస్· శివాజీ (సోంపేట), ఎ· నరేంద్ర (హిమాయత్‌నగర్), ఎం· రఘుమారెడ్డి (నల్గొండ), వి· చందర్‌రావు (కోదాడ), జి· అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాజధాని నగరంలోని అన్ని ప్రభుత్వ వాహనాలకు మరమ్మతులు హైదరాబాదులోని పి·డబ్ల్యు·డి· వర్క్‌షాపులో చేయబడు విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, మరమ్మతులు చేయుటకు దిగుమతి చేసికొనవలసిన విడి భాగాలను వర్క్‌షాపు వారు నేరుగా తెప్పించుచున్నారా లేక ఏజెంట్ల ద్వారా పొందుచున్నారా;

(ఇ) ఇటీవల ఈ విడిభాగాలను కొనుగోలు చేయుటలో అక్రమాలు ఏవైనా కనుగొన్నారా;

(ఈ) అయినచో, ఈ విషయంలో తీసికొన్న చర్యఏమి?

ముఖ్యమంత్రిగారి తరపున, వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కుడిపూడి ప్రభాకర రావు):– (అ) రాష్ట్రభవన్, అతిథి గృహ శాఖ, మంత్రులు, సచివాలయ శాఖలకు చెందిన వాహనాల నిర్వహణ, మరమ్మత్తు పనులను, హైదరాబాదులోని పి·డబ్ల్యు·డి· వర్క్‌షాపులు, నోర్సు డివిజనుకు చెందిన స్వేట్ గ్యారేజీలో చేపట్టడం జరుగుతున్నది·

(ఆ) విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న కార్లకు అవసరమయ్యే విడి భాగాలను ఆ కార్ల తయారీదార్ల నుంచి సేకరించవలసి వుంటుంది· వారు ఆ విడి భాగాలను సరఫరా చేయలేకపోయినట్లయితే, వాటిని హైదరాబాదులోని పి·డబ్ల్యు·డి· వర్క్‌షాపుల జనరల్ సూపరింటెండెంటు, దిగుమతి లైసెన్సు ఉన్న స్థానిక ఫర్మ్‌ల నుంచి సేకరించవలసి వుంటుంది·

(ఇ) అవునండీ·

(ఈ) ఈ విషయం గురించి విచారణ జరిపి, ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించవలసిందిగా మెకానికల్ చీఫ్ ఇంజనీరును ఆదేశించడమయింది· మెకానికల్ చీఫ్ ఇంజనీరు నుంచి నివేదిక త్వరలోనే వొంది, అవకతవకలకు బాధ్యులయిన అధికార్లపై అవసరమయిన చర్య తీసుకోవడమవుతుంది· అదే మాదిరి అక్రమాలపై దాఖలు చేసిన నెం· 293/91 ఫిర్యాదు గురించి విచారణను చేపట్టిన లోకాయుక్తకు సంబంధిత రికార్డులను సమర్పించియున్నందున, చీఫ్ ఇంజనీరు తమ నివేదికను సమర్పించడంలో జాప్యం జరిగింది·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ వర్కుషాప్‌లో కొన్ని లక్షల రూపాయల కుంభకోణం జరిగింది· ఆ కుంభకోణం చేసిన అధికారులపైన యింతవరకు ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? ఒక ఉదాహరణ – మన రాష్ట్రములో అధికార పార్టీకి చెందిన మాజీ ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారి కారుకు కేవలం స్పేర్ పార్ట్స్ క్రింద పది లక్షల రూపాయలు ఖర్చు చేశారు· అంటే ఒక ముఖ్యమంత్రిగారి కారు స్పేర్ పార్ట్స్ కొరకు పది లక్షల రూపాయల ఖర్చు పెట్టే బదులు నా సలహా ఏమంటే రెండు కొత్త కారులు కొన వచ్చు – అట్లా దానిని రిపేర్ చేసే బదులు – ప్రభుత్వ అధికారములో వున్న వారు యీ రకంగా వర్కుషాప్‌లో జరిగే దుర్వినియోగాన్ని పెంచడానికి ప్రయత్నం చేశారు గాని అరికట్టడానికి ప్రయత్నం చేయలేదు· ఛీఫ్ యింజనీరు యిచ్చిన రిపోర్టు నుండి మరో వైపు తప్పించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు· ఛీఫ్ యింజనీరు (మెకానికల్) నుండి త్వరలోనే నివేదికను పొంది చర్య తీసుకుంటామన్నారు· ఆ నివేదికను యింతవరకు ఎందుకు పొంద లేదు? ఎవరిపైన చర్య తీసుకోవాలనుకుంటున్నారు, వారి పేరు ఏమిటి?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కొన్ని పర్చేజస్ జరిగిన మాట వాస్తవము· గత మూడు సంవత్సరాల నుండి 27 లక్షల విలువ అయినటువంటి స్పేర్ పార్ట్స్‌ను పర్చేజ్ చేయడం జరిగింది· కాని బాల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా కేవలం ఒక ముఖ్యమంత్రిగారి కారే గాకుండా – మన వద్ద నాలుగు యింపోర్టెడ్ కార్లు వున్నవి· బెంజ్ నెం· 300 – ఎ 'బి ఎక్స్ – 9, యిదివరలో గత ఛీఫ్ మినిస్టరుగారు వుపయోగించారు· బెంజ్ కార్ 2000 ఎసిటి – 6900 రాజభవన్‌లో వుంటుంది· బెంజ్ కార్ – పెట్రోల్‌ది – నెం· 9469 This vehicle was kept at Andhra Pradesh Bhavan, New Delhi.

మిస్టర్ స్పీకర్:– వెహికల్స్ ఏముంటే వాటి గురించి వారికి వ్రాసి పంపండి· సరి పోతుంది· ఇవి అన్ని చెప్పడం ఎందుకు?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఛీఫ్ ఇంజనీరు నివేదిక ఏమిటి? దుర్వినియోగం ఎంత జరిగింది? లోకాయుక్త రిపోర్టు వచ్చే వరకు శిక్షించడానికి ఆగాలా? వర్కుషాప్‌లో కొన్ని లక్షల రూపాయల కుంభకోణం జరిగింది· దానికి కారకులైన వారి మీద ఏమి చర్య తీసుకున్నారో చెప్పమనండి·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, వారికి మళ్లీ డౌటు వచ్చి అడుగుతారని నాలుగు కార్లు వున్నవని చెబుతున్నాను· రాజ్‌భవన్‌లో ఒకటి వుంది· ఢిల్లీ గెస్ట్ హౌస్‌లో ఒకటి వుంది, ప్రెసిడెంటు అండ్ ప్రైమినిస్టరు కొరకు అని కాడిలా కారు వుంది· ఇన్ని కారులకు 27 లక్షల విలువైన పార్ట్స్ కొనడం జరిగింది· ఈనాడు 4 లక్షల 70 వేల రూపాయల స్పేర్ పార్ట్స్ టు ది ట్యూన్ ఆఫ్ 200 ఐటమ్స్ యూజ్ చేయడం జరిగింది· ఈనాడు యిన్వెంటరీ ప్రకారం 22 లక్షల 30 వేలు వర్త్ ఆఫ్ స్పేర్ పార్ట్స్‌లో వున్నవి· ఈ వర్కుషాప్‌లో వుండే కొంత మంది ఎంప్లాయిస్ లోకాయుక్తలో కేసు పెట్టడం వల్ల యీ రికార్డు లోకాయుక్త దగ్గర వుంది· గతమే, 92లో ఎస్·ఇ· సోర్స్‌ను ఎగ్జామిన్

చేసినప్పుడు యీ అవకతవకలు బయటపడినవి· దాని మీద యాక్షను తీసుకోవాలని ప్రయత్నం చేసినప్పుడు లోకాయుక్తకు రికార్డు వెళ్ళింది· ఆ రికార్డు వచ్చిన వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది· కనసరన్డ్ జనరల్ సూపరింటెండెంట్ అల్రెడీ రిట్నైర్ అయి పోయినాడు·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సి·ఇ· యిచ్చిన నివేదిక మీద తీసుకున్న చర్య ఏమిటీ?

మిస్టర్ స్పీకర్:– మనకు చాలా క్వశ్చన్స్ వున్నవి·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– లోకాయుక్త నుండి రికార్డు వచ్చిన తరువాత యాక్షను తీసుకోవడం జరుగుతుంది·

డాక్టర్ టి· రాజేశ్వరరావు:– అధ్యక్షా, 25 వేలకు పైబడి ఆర్డరు యివ్వవలసి వుంటే పేపరు ద్వారా ప్రకటన చేసి కొనాలనే నిబంధనలు వున్న విషయం వాస్తవమా? లైసెన్సు డీలర్స్ నుండే కొనాలని వుంది· కాని లైసన్స్ లేని డీలర్సు నుండి కొన్నట్టు వార్తలు వున్నవి· అది నిజమా? పోతే న్యూ పయనీర్ అనే ఏజన్సీ వుంది· దాని నుండి బయట అయిదారు వందలకు దొరికే వస్తువును 2,900 రూపాయలకు కొన్నారు – యాక్సిలేటర్ కేబుల్· అదే విధంగా స్వీప్ అనే ఏజన్సీ నుండి బయట 800, 900 రూపాయలకు దొరికే డోర్ రబ్బర్‌ను 3,400 రూపాయలకు కొన్నారు· జనార్ధనరెడ్డిగారి పుణ్యమా అని మనందరికి కార్లు వచ్చినవి· మనకు తెలుసు· స్వీడో మీటరు బయట వున్నరేటు కంటే అయిదారు రెట్లు ఎక్కువ పెట్టి కొన్నారు· టెండరు పిలువ కుండా, పేపరులో పబ్లిష్ చేయకుండా అక్కడ వున్న అధికారులు, కాంట్రాక్టర్లతో, ఏజన్సీస్‌తో హ్యాండ్ యిన్ గ్లోవ్ వుంది యీ విధంగా డబ్బు దుర్వినియోగం చేయడం జరిగింది· సి·ఇ· ఎంక్వయిరీ లాభం లేదు· అందుకని ఉన్నతాధికారులతో విచారణ జరిపిస్తే బాగుంటుంది· అట్లా చేస్తారా?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, బెండి కంపెనీకి సంబంధించి టెల్కో 8·50 ఆథరైజ్డ్ డీలర్· మార్చి 90 వరకు టెల్కో నుంచి కొన్నారు· తరువాత కంపెనీ డీలర్ ఉ· దగ్గర లేకపోతే లోకల్ మార్కెట్‌లో ఆథరైజ్డ్ డీలర్సు దగ్గరనుంచి కొనవచ్చు అని ఉంది· మార్చి 90 నుంచి లోకల్ బ్రోకర్సు నుంచి కొంటున్నారు· ఇప్పుడు వీరు అడిగినట్టు టెండర్లు కాల్‌ఫర్ చేసినట్టు లేదు· తప్పు జరిగింది· ఈ వాస్తవాన్ని ఎస్·ఇ· 1992 మేలో ఇన్‌స్పెక్షను చేసినప్పుడు పట్టుకొనడం జరిగింది· దానిమీద చర్య తీసుకునే సమయంలోపల లోకాయుక్తలో కేసు పెట్టడం వల్ల మొత్తం రికార్డు was kept in the Lokayukta. We will makeout a case and take necessary action. In the meanwhile, the S.E. was retired. ఈనాటికీ లోకాయుక్త నుంచి మనకు రికార్డు హ్యాండోవర్ కాలేదు· కనుక లోకాయుక్త నుంచి రాగానే We will makeout a case. ఈ లోపల ఎస్·ఇ· రిట్నైర్ అయినారు·

డాక్టర్ టి· రాజేశ్వరరావు:– అధ్యక్షా, దీనిమీద హౌసు కమిటీవేయాలి· వారపాటు జరిగిందని మంత్రిగారు ఒప్పుకున్నారు· ఎస్·ఇ·గారు దీనిలో ఇన్వాల్వ్ అయినారని మనవి

చేస్తున్నాను· The Officer who had verified the records, was involved in the case.

Sri Kudipudi Prabhakara Rao:- The question of doubt should not arise. As soon as the records are received from the Lokayukta, we will makeout a case and action will be taken against him.

కె·సి· కాలువ క్రింద ఆయకట్టు రోడ్లు

53–

*6703–సర్వశ్రీ కర్రా సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల), ఎం· మదన్‌గోపాల్ (కోడుమూరు), డి· రాజగోపాల్ (ఆదోని), జి· యాదగిరిరెడ్డి (రామన్నపేట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కె·సి· కాలువ క్రిందగల ప్రాంతంలో కర్నూలు జిల్లాలోగాని, కడప జిల్లాలోగాని ఇంత వరకు ఆయకట్టు రోడ్లను వేసినారా;

(ఆ) లేనిచో, కె·సి· కాలువ క్రింద ఆయకట్టు రోడ్లను వేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ముఖ్యమంత్రి తరఫున (శ్రీ కుడిపూడి ప్రభాకరరావు):– (అ) అవునండీ· ఆ రెండు జిల్లాలోను 15 పనులు మంజూరయ్యాయి· వాటిలో రెండు పనులు పూర్తి అయ్యాయి· 8 పనులు జరుగుతున్నాయి· 5 పనులను ఇంకా అప్పగించవలసివుంది· సదరు పనులను దశలవారీగా పూర్తిచేయడమవుతుంది· మామూలు కేటాయింపుకు అదనంగా రూ· 143·43 లక్షల మొత్తాన్ని కేటాయించడమవుతుంది·

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ కె· సుబ్బారెడ్డి:– అధ్యక్షా, ఈ సమాధానం తృప్తికరంగా లేదు· ఈ కె·సి కెనాల్ కడప జిల్లా, కర్నూలు జిల్లాల ప్రాంతాలలో పారుతుంది· ఆ రెండు జిల్లాలు పెనుకబడిన ప్రాంతాలు· తరచు కరువుకు గురి అయ్యే ప్రాంతం· ఈ కెనాల్ 1870వ సంవత్సరంలో పూర్తిచేసి పారుదల మొదలు అయింది· ఇప్పుడు మంత్రిగారు చెప్పిన ప్రకారం ఇంతవరకు ఆ రెండు జిల్లాలలో 15 పనులు మంజూరు అయినాయి· ఈ 15 పనుల పొడవు మొత్తం కిలోమీటర్లు ఎంత? ఆ రెండు జిల్లాలలో ఆయకట్టు రోడ్లు వేయవలసిన కిలోమీటర్లు మొత్తం ఎంత? వాటిలో 2 పనులు పూర్తి అయినాయని అన్నారు· అవి ఎక్కడ పూర్తి అయినాయి? ఎన్ని కిలోమీటర్లు పూర్తి అయినాయి? 8 పనులు అమలు జరుగుతున్నాయని అన్నారు· ఆ కిలో మీటర్ల పొడవు ఎంత? ఏ ప్రాంతంలో, ఏ

మండలాలలో జరుగుతున్నాయి? 5 పనులు ఇంకా అప్పగించవలసి ఉందని అన్నారు· ఈ 5 పనులు ఎప్పుడు శాంక్షను అయినాయి ఇంకా ఎందుకు అప్పగించలేదు? ఈ 15 పనులు ఎప్పుడు శాంక్షను అయినాయి ఇది 1870 సంవత్సరంలోని ప్రాజక్టు· ఈ ప్రభుత్వానికి కాని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఏలుతున్నటువంటి ప్రభుత్వాలకు కాని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సదుద్దేశం ఉన్నట్లు కనిపించడం లేదు· దీనికి మంత్రిగారు సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, కాడా రోడ్ల ప్రోగ్రాం క్రింద 15 రోడ్ల వర్క్స్ కె·సి· కెనాల్ ఏరియాలో 71·455 కిలో మీటర్ల వొడవు కలిగినవి 288·83 లక్షల రూపాయల ఎస్టిమేట్స్‌తో శాంక్షను అయినాయి· కర్నూలు జిల్లాలో 4 రోడ్ల కవరింగు ఎ లెంగ్త్ ఆఫ్ 28·84 కిలో మీటర్లు, కడప జిల్లాలో 11 వర్క్స్ కవరింగు ఎ లెంగ్త్ ఆఫ్ 42·61 కిలో మీటర్లు తీసుకోవడం జరిగింది· కర్నూలు జిల్లాలో 28·84 కిలో మీటర్లకు ఎస్టిమేటెడ్ కాస్ట్ 99 లక్షల 63 వేల రూపాయలు, కడప జిల్లాలో 42·61 కిలో మీటర్లకు ఎస్టిమేటెడ్ కాస్ట్ 189 లక్షల రూపాయలు ఉంది· మొత్తం 15 వర్క్సుకు 2 వర్క్స్ ఇన్ ఆల్ రెస్పెక్ట్స్ పూర్తి అయినాయి· 8 వర్క్స్ ప్రోగ్రెస్‌లో ఉన్నాయి· 5 వర్క్స్ ఇంకా అప్పగించవలసి ఉంది· ఈ ప్రోగ్రాం పూర్తి కావడానికి ఇంకొక 2 సంవత్సరాల టైం కావలసి ఉంది· 143 లక్షల రూపాయల నార్మల్ బడ్జెట్ కాకుండా అడిషనల్‌గా డబ్బు కావలసి ఉంది· ఇంకా వివరాలు కావాలని అంటే చెప్పగలను కాని టైం పడుతుంది·

మిస్టర్ స్పీకర్:– ఆ వివరాలు పంపండి·

శ్రీ డి· రాజగోపాల్:– మంత్రిగారి సమాధానంలో రెండు జిల్లాలలోను 15 పనులు మంజూరయ్యాయని చెప్పారు· కర్నూలు జిల్లాలో ఎన్ని రోడ్లు మంజూరు అయినాయి, కడప జిల్లాలో ఎన్ని రోడ్లు మంజూరు అయినాయి? ఈ 15 పనులకు మొత్తం ఎంత గ్రాంటు మంజూరు చేసారు? వీటిని దశలవారీగా పూర్తి చేస్తామని అన్నారు· ఎప్పటిలోగా ఆ పనులు పూర్తి అవుతాయి? 15 పనులు టెండర్లు పిలిచి ఎంతమంది కాంట్రాక్టర్లకు ఇచ్చారు?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, 1986–87 నుంచి 1992–93 వరకు గ్రాంటు 427 లక్షల 20 వేల రూపాయలు· అలాగే ఎక్స్‌పెండిచరు 346 లక్షల పిల్లర అక్టోబరు 1992 వరకు జరిగింది· కాంట్రాక్టర్లు ఎంతమంది అనే వివరాలు ఇప్పుడు నా దగ్గర లేవు·

శ్రీ డి· రాజగోపాల్:– కర్నూలులో ఎన్ని రోడ్లు, కడపలో ఎన్ని రోడ్లు?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– కర్నూలులో వర్క్స్ ప్రోగ్రెస్‌లో ఉన్నవి టోటల్ లెంగ్త్ 5 కిలో మీటర్ల పిల్లర· అప్పగించవలసిన పనులు 3· వాటి మొత్తం లెంగ్త్

23 కిలో మీటర్లు, ఎస్టిమేటెడ్ కాస్ట్ 80 లక్షలు· విలేజెస్ కవర్ అయినవి – ఆలూరు, నందికొట్కూరు, రామచంద్రాపురం, రాజానగరం, దొర్నిపాడు, ఎల్లూరు, కొత్తపల్లి, త్యాగలమర్రి· అక్కడ పూర్తి చేయడానికి ఇంకా కావలసిన డబ్బు 61 లక్షల రూపాయల పిల్లర కావాలి· కడప డిల్లాలో పూర్తి అయిన వర్క్స్ – 2· టోటల్ లెంగ్త్ 6 కిలో మీటర్లు, ఎస్టిమేటెడ్ కాస్ట్ 28 లక్షలు· వర్క్స్ బేకన్ అప్ అండ్ ఇన్ ప్రోగ్రెస్ 7· టోటల్ లెంగ్త్ సుమారుగా 19 కిలో మీటర్లు, ఎస్టిమేటెడ్ కాస్ట్ 72 లక్షలు· ఇంకా వర్క్స్ ఎన్టర్సు చేయవలసినవి 2 ఉన్నాయి, వాటి లెంగ్త్ 17 కిలో మీటర్లు, ఎస్టిమేటెడ్ కాస్ట్ 88 లక్షల పిల్లర·

9·00 ఉ· శ్రీ కె·వి· సుబ్బారెడ్డి:– ఆయకట్టు మీద గ్రామాల రోడ్లు అన్నింటిని పూర్తి చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? తతిమ్మా ప్రాంతాలలో పనులు చేయించడానికి ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు తెప్పించినట్లుగానే వీటికి కూడా ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు తెప్పించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– దానికి సంబంధించిన సమాచారం నా దగ్గర లేదండి· ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే సమాధానం తెప్పిస్తాను·

మంచిర్యాల – కాగజ్‌నగర్ మధ్యగల విద్యుత్ టవర్ల నుండి ఇనుము దొంగతనము

54–

*7736–శ్రీ పురుషోత్తమరావు:– ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆదిలాబాద్ జిల్లా, మంచిర్యాల – కాగజ్‌నగర్ మధ్యగల 132/11 కె·వి· సబ్‌స్టేషన్ల కొరకు వేసిన విద్యుత్‌టవర్లను కొంత మంది వ్యక్తులు కోసివేసి ఇనుమును దొంగిలిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అటంకమున్నదను విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, దానిని నివారించుటకై తీసుకొన్న చర్యలెవ్వి?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు (శ్రీ కె· రోశయ్య):– (అ) అవునండి·

(ఆ) అవునండి·

(ఇ) (i) టవర్ మెంబర్లు షీజనర్లకు హాఫ్ రౌండు వెల్డింగు చేయడం జరిగింది·

(ii) ఇట్టి దొంగతనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను ప్రత్యేకంగా కోరడమయింది·

(iii) ముమ్మర గస్తీ కాపలాను ఏర్పాటు చేయడం జరుగుచున్నది·

ALLOCATION OF SEATS IN STATE-WIDE INSTITUTIONS

55-

*7459-(E)-Q.- Sarvasri G. Mukunda Reddy, K. Ramachandra Rao (Kolhapur), D. Narasaiah (Asifabad), M. Narasimhulu (Alair), J. Rathnakar Rao, C. Narsi Reddy, C. Vittal Reddy, G. Chinna Reddy (Wanaparthy), B. Venkateswara Rao (Madhira), P. Nageswar Rao (Khammam) and N. Raghava Reddy:- Will the Minister for Higher Education be pleased to state:

(a) what is the Ratio of allocation of seats for Telangana candidates in professional and State-wide educational Institutions since 1973 onwards;

(b) whether the Government has taken note of the increase in the population of Telangana since 1981; if so, the action taken to enhance the quota of Telangana candidates?

Hon'ble Minister for Higher Education (Sri P. Rajam):- (a) Under paragraph 6 of Andhra Pradesh Educational Institutions (Regulation of Admission) Order, 1974, the Ratio of allocation of seats for the three regions of the State i.e. Andhra, Telengana and Rayalaseema is 42:36:22 for admission to Professional and State wide educational institutions.

(b) Yes, the State Government is aware of the increase in population. The Government is waiting for the official publication of the census data of 1991 before taking up the matter with the Government of India for any possible modification of the ratio through amendment to the Presidential Order.

శ్రీ జి· ముకుందరెడ్డి:- ప్రభుత్వము నిర్ణయించిన నిష్పత్తిలో సీట్లు పంపిణీ జరుగుచున్నట్లుగా మంత్రిగారు సమాధానంలో చెప్పారు· దాని ప్రకారం మూడు ప్రాంతాల మధ్యన సీట్లు పంపిణీ జరుగుచున్నది· ఈ విషయంలో ప్రతిసంవత్సరము సమీక్షించాలి· అందులో ఏమైనా అవకతవకలు జరిగితే ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావాలి· అటువంటి దాని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి· తారతమ్యాలు ఉన్నట్లయితే వాటిని

సరిచేయడానికి ఉన్నటువంటి బాక్‌లాగ్ పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? 1981 సెన్సస్ ప్రకారం 10 సంవత్సరములు అయినప్పటికి యిప్పటి వరకు 1991 వరకు కూడా సీట్ల నిష్పత్తి పెంపుదల జరుగలేదు· 1991 సంవత్సరము సెన్సస్ ప్రచురించినప్పటికి యిప్పటివరకు దాని ప్రకారం అమలు జరుగలేదు· చర్యలు తీసుకోకపోతే ఎంత కాలం లోపల చర్యలు తీసుకుంటారు? వచ్చే సంవత్సరము ఎకడమిక్ ఇయరు నాటికి సీట్ల నిష్పత్తి దామాషాను నిర్ణయించడానికి చర్యలు తీసుకుంటారా?

Sri P. Rajam:- The admission of students for the various courses of studies in professional and state-wide institutions is being regulated as per the Andhra Pradesh Educational Regulations Act of 1974, in G.O.Ms.No. 646, dated 10-7-79.

శ్రీ డి· ముకుందరెడ్డి:– మంత్రిగారిని చాలా స్పష్టముగా అడగడం జరిగింది· అవకతవకలు ఏవైనా జరిగినట్లయితే ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లయితే చర్యలు తీసుకుంటారా అని అడగడం జరిగింది· బాక్‌లాగ్ సీట్లు పూరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? 1981 సెన్సస్ ప్రకారం ఉన్నటువంటి నిష్పత్తినే యిప్పటివరకు ఫాలో అవుతూ వచ్చారు· 1991 సంవత్సరం సెన్సస్ పబ్లిష్ అవ్వడం జరిగింది· కాని 1991 సెన్సస్ ప్రకారం నిష్పత్తి నిర్ణయించి దాని ప్రకారం ఫాలో కావడం లేదు· ప్రతి సంవత్సరము సమీక్ష జరుగుతున్నదా అని నేను ప్రశ్నించాను·····

శ్రీ పి· రాజం:– యింతవరకు అవకతవకలు జరిగినట్లుగా ప్రభుత్వ దృష్టికి రాలేదు· నిష్పత్తి పెరుగుతున్నదని 1989 సంవత్సరము మార్చిలో గౌరవసభ్యులు అసెంబ్లీ సమావేశములో చర్చించడం జరిగింది· The matter was examined with reference to the population of Andhra Pradesh census. According to the 81 census it was proposed to revise the existing ratio. After consultation with the agriculture department, education department, Medical, Health & Family Welfare, the then Ministers of Food & Agriculture, Education, Health and Medical agreed with the proposal. The file was circulated to the then Chief Minister. It was returned without approval.

మిస్టర్ స్పీకర్:– 1991 సెన్సస్ ప్రకారం 2 పర్సంటు పెరిగింది కాబట్టి ఆ విధముగా మెడికల్, ఇంజనీరింగు, టెక్నికల్ సీట్లు పెంచడం జరిగిందా?

శ్రీ పి· రాజం:– 1991 సెన్సస్ పబ్లికేషను యింకా రాలేదు· వచ్చిన తరువాత దానికి గవర్నమెంటు – పెసిడెన్సియల్ ఆర్డరు వేయాలి· 1991 సంవత్సరము సెన్సస్ పబ్లికేషను అయిన తరువాత తగిన చర్యలు తీసుకుంటాము·

Mr. Speaker:- The Government is going to increase.

శ్రీ జి· ముకుందరెడ్డి:– బాక్‌లాగ్ ఉన్నట్లయితే వాటిని సరిదిద్దడానికి మంత్రిగారు స్పష్టముగా హామీ యిస్తారా?

(సమాధానం లేదు)

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, 1974 సంవత్సరములో ఈ నిష్పత్తి చేసినట్లుగా వ్రాసినారు· ఈ ఆర్డరులో ఉన్న దాని ప్రకారం నిష్పత్తి 42:36:22 ప్రకారం చేశారు· 1981 సంవత్సరములో సెన్సస్ జరిగింది· తిరిగి మరల 10 సంవత్సరాల తరువాత సెన్సస్ రెండవసారి జరిగింది· 1981 సంవత్సరములో సెన్సస్ జరిగి, రెండవసారి 1991వ సంవత్సరములో సెన్సస్ జరిగినా కూడా ప్రభుత్వము దాని విషయంలో ఏ విధంగానూ స్పందించలేదు· సెన్సస్ పబ్లికేషను జరిగింది· రిప్రజేంటేషను వస్తే పరిశీలిస్తామంటున్నారు· కాని యిప్పటివరకు నిష్పత్తిని సవరించలేదు· సవరించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది· సెన్సస్ ప్రకారం జనాభా పెరిగిన ప్రభుత్వము నిష్పత్తి విషయములో ఏమి చర్యలు తీసుకోలేదు· 91 సంవత్సరము గురించి చెబుతున్నారు· 1991 సంవత్సరము పబ్లికేషను వచ్చిన తరువాత చూస్తామని చెబుతున్నారు· ఈ లోగా 2001 సంవత్సరము సెన్సస్ కూడా వస్తాయి· గత 10 సంవత్సరాల నుంచి చాలా అన్యాయం జరిగిపోయింది· 2 పర్సంటు పెరిగింది· 2 పర్సంటు పెరిగితే గత 10 సంవత్సరముల నుంచి మీరు నిష్పత్తి ఏమీ మార్చ లేదు· యిప్పుడు సరి చేసి వాటిని వచ్చే సంవత్సరాలలో సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా? నీట్ము రావలసిన వారికి రావడం లేదు· భవిష్యత్తులోన్నైనా సర్దుబాటు చేస్తారా? దీని విషయం కన్సిడరు చేస్తారా? జీ·ఓ· ఎప్పుడు అమలు చేస్తారు? అందుగురించి చేస్తున్నటువంటి ప్రయత్నాలు ఏమిటి అనే విషయాలు మంత్రిగారు సమాధానం చెప్పాలి·

మిస్టర్ స్పీకర్:– 1981 సెన్సస్ బాపతు 1984లోను, 1985 లోను వారి వద్దకు రికార్డు వచ్చినవని మంత్రిగారు చెబుతున్నారు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– 1981 సెన్సస్ ప్రకారం చేశారా?

శ్రీ పి· రాజం:– 1981 సెన్సస్ రికార్డు 1984లో 1985 లోనూ వచ్చాయి· ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది అని అడిగారు· 1989 సంవత్సరములో అసెంబ్లీ సమావేశంలో గౌరవసభ్యులు ప్రస్తావన చేయడం జరిగింది· ముఖ్యమంత్రిగారు ప్రసిడెన్సియల్ ఆర్డరు చేయాలని చెప్పడం జరిగింది అది చేయలేదు· 1991 సంవత్సరము సెన్సస్ యింకా పబ్లికేషను కాలేదు· 1991 జనాభా లెక్కల అఫిషియల్ ఫిగర్ వచ్చిన 9·10 తరువాత చేస్తామని చెప్పడం జరిగింది· అందువల్ల చర్యలు తీసుకోలేదు· ఉ·

శ్రీ సి· నర్సిరెడ్డి:– 1989 లో ముఖ్యమంత్రిగారు చెప్పింది చేయలేదు· 1989 లెక్క 90, 91, 92 మూడు సంవత్సరాలు దాటి పోయింది· మీరు వచ్చి ఈ మూడు సంవత్సరాలలో ఏమి చేశారు? ఇప్పుడే అపోజిషన్ లీడర్‌ను పిలిచి కూర్చోబెట్టి, దీనికి న్యాయము చేకూర్చుతారా? బ్యాక్‌లాగ్ గతములో వుంది· ఇప్పుడు కూడా కంటిన్యూ అవుతున్నది· ఇప్పుడు దీన్ని వదలిపెడితే, ఈ 1991 సెన్సస్ కూడా దాటి పోతుంది· ఈ అన్యాయం జరుగకుండా వెంటనే·····

మిస్టర్ స్పీకర్:– ఇది అట్లా కాదు· మీరూ, వారూ నా చాంబరులో కూర్చోండి· 1981 సెన్సస్ ప్రకారం 1985–86 లో అప్పుడు సీట్స్ మనం 36 శాతం అడిగాము· అది రాలేదు· ఆఫీసర్లను పిలిచి, నా చాంబరులో కూర్చోండి· దాన్ని డిస్కస్ చేసి, ఒక రూపానికి తెస్తే సరిపోతుంది· ఈ విధంగా ఎన్ని క్వశ్చన్ అడిగినా వచ్చేది ఏమీ లేదు· ఇప్పుడు పర్సెంట్ పెరిగింది· 1991 సెన్సస్ ఇంకా రాలేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– జరుగుమన్న అన్యాయాన్ని ఎంతనే అరికట్టడానికి మీరు ఏమి చర్యలు తీసుకొనడానికి సిద్ధంగా వున్నారు? వుంటే ఏ విధంగా తీసుకొంటారు?

శ్రీ పి· రాజం:– తప్పకుండా ప్రతిపక్ష సభ్యులతో మాట్లాడి, ప్రొసిడెన్షియల్ ఆర్డర్ అమెండ్‌మెంట్ కావలసి వుంటుంది· అందువల్ల చర్యలు తీసుకొనడానికి వీలులేదు· గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు అసెంబ్లీ రికమండ్ చేయవలసివుంటుంది· తప్పకుండా చర్యలు తీసుకొంటాము·

శ్రీ సి· నర్సిరెడ్డి:– తప్పకుండా అని అంటే సరిపోదు· వారం రోజులలోనా, నాలుగు రోజులలోనా, ఎప్పుడయినా కానీ, మమ్ములను అందరిని, ముఖ్యమంత్రిగారిని ఇక్కడ కూర్చోబెట్టి, ఇంకా ఈ అన్యాయం కొనసాగకుండా ఈ విషయాన్ని డిస్కస్ చేయడానికి మీటింగును కాల్‌ఫర్ చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– ఆలోచించడానికి ఒక మీటింగు పెట్టి, మీ సలహాలను తీసుకొని, మీ సలహాల ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి రెకమెండ్ చేస్తారు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– చెప్పలేదు ఎప్పుడయింది· మేము వారం రోజులలో అని చెప్పాము· మిమ్ములను కూర్చోబెడతాము అని చెప్పమనండి·

శ్రీ పి రాజం:– వీళ్ళెనంత త్వరలో ప్రతిపక్ష నాయకులతో మాట్లాడి·····

శ్రీ సి· నర్సిరెడ్డి:– అట్లా అయితే నేను వినడానికి సిద్ధంగాలేను·· ఐయామ్ సారీ· వీలయినంత త్వరలో అనే మాట గత 10 ఏండ్ల నుండి చెబుతూనే వున్నారు· ఆ మాట చెల్లదు· ఇప్పుడు దాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేను· జరుగుమన్న అన్యాయాన్ని ఆపాలి· వారం లోపల సమావేశపరచి జరుగుమన్న అన్యాయాన్ని ఆపాలి, భవిష్యత్తులో అన్యాయం జరగకుండా దానికి వారం లోపల మీటింగునకు పిలిస్తే సరే, లేకపోతే నేను కూర్చోను·

మిస్టర్ స్పీకర్:– జనవరి ఎండింగులోపల మిమ్ములను కూర్చోబెట్టి, మీ మీ రెకమెండేషన్స్‌ను అన్ని తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపవలసిన అవసరముంటుంది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఆఫీసర్లను పిలిచి, మా సలహాలను తీసుకొనడంలో అభ్యంతరం ఏమీ వుండదు· అది చెప్పడం లేదు వారు· వీలయినంత త్వరలో అని అంటున్నారు· వారం లోపల అందరిని పిలిచి, కూర్చోబెట్టి సమస్యను పరిష్కారము చేస్తామని చెప్పమనండి·

శ్రీ పి· రాజం:– నర్సిరెడ్డిగారు చెప్పిన వెంటనే ముహూర్తము పెట్టడం మంచిది కాదు· జనవరి ఎండింగులో మిమ్ములను కూర్చోబెట్టి మీతో మీటింగు పెట్టి·····

మిస్టర్ స్పీకర్:– జనవరి ఎండింగులో మీతో మీటింగు పెట్టి, మీ సలహాలను తీసుకొని, కేంద్ర ప్రభుత్వానికి రెకమెండ్ చేస్తామని అంటున్నారు····

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం· నరశింహులు:– వారంలోపలనా ఎప్పుడు చేస్తారు?

మిస్టర్ స్పీకర్:– చెప్పారు జనవరిలోపలని

శ్రీ సి· నర్సిరెడ్డి:– ప్రమోషన్ గురించి చెప్పలేదు· 1973 నుండి ఇంతవరకు తెలంగాణా గురించి చెప్పలేదు·

మిస్టర్ స్పీకర్:– ప్రమోషన్ గాని, అవి కానీ, జనవరిలో మీటింగు పెట్టి, మీ సలహాలను తీసుకుంటానని అన్నారు·

సి·డబ్ల్యు·పి·సి· వద్ద అపరిష్కృతముగానున్న నీటిపారుదల ప్రాజెక్టులు

56–

*7457–(సి)– సర్వశ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు), కె·ఆర్·సురేష్ రెడ్డి (బాలకొండ):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కేంద్ర జలసంఘం వద్ద అనుమతి నిమిత్తం అపరిష్కృతంగా నున్న ఆంధ్రప్రదేశ్‌లోని భారీ నీటిపారుదల ప్రాజెక్టుల వేర్వేరు వివరములు;

(ఆ) సదరు ప్రాజెక్టుల అనుమతికై కేంద్ర జలసంఘం చేసిన వ్యాఖ్యలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యుత్తరాలను పంపినదా;

(ఇ) అయినచో, కేంద్ర జలసంఘం నుండి సదరు ప్రాజెక్టులకు అనుమతిని పొందుటలో అసాధారణ జాప్యానికి గల కారణములెవి?

ముఖ్యమంత్రి తరపున (శ్రీ కుడిపూడి ప్రభాకరరావు):– (అ, ఆ, ఇ) వివరణను సభ సమక్షంలో ఉంచడమైంది

ప్రశ్న నెం· 7457–సి కి వివరణ

వరుస సంఖ్య	అమోదం నిమిత్తం కేంద్రజల సంఘం వద్ద పెండింగులో వున్న భారీసాగునీటి ప్రాజెక్టుల పేర్లు	కేంద్ర జలసంఘపు వ్యాఖ్యలకు ఆంధ్రప్రదేశ్ సమాధానాలను పంపిందా?	కేంద్రజల సంఘం నుండి అమోదాన్ని పొందడంలో అసాధారణ జాప్యానికి గల కారణాలు.
(1)	(2)	(3)	(4)
1·	జూరాల ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ జిల్లా·	అవునండీ·	12–4–88 తేదీన జరిగిన టి·ఎ·సి· సమావేశంలో సాంకేతిక స్వయంశక్తిని నిరూపించడమైంది· అయితే, పరిసరాల శాఖ అమోదంకోసం పరిసర విషయాల వివరాలను 1990, ఏప్రిల్‌లోను, 1991, ఆగస్టులోను ఇవ్వడమైంది· 1992, ఏప్రిల్‌లో పరిసరాల మంత్రిత్వశాఖ, సవివరమైన ఆరగాణి ప్రాంత నిర్వహణ ప్రణాళికను రూపొందించడానికై తనిఖీ బృందాన్ని పంపించింది· అది ప్రాసెస్‌లో వుంది· ఆరగాణిప్రాంత వ్యవహరణ ప్రణాళికను కూడా సమర్పించడమైంది·
2·	శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పథకం, నల్గొండజిల్లా· జిల్లా·	అవునండీ;	దీర్ఘకాలిక ప్రాతిపదికపై నీటి లభ్యతను నిరూపించాలని కేంద్రజల సంఘం కోరింది· ఇందుకు సంబంధించి 1991, డిసెంబరులో సమాధానాన్ని పంపించడమైంది· 18·3·1991 తేదీగల ఆర్·జి·నెం· 211 జి·ఓ· ప్రకారం ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంఘం, పరిసరాల ప్రభావ నిర్ధారణ నివేదికను ఖరారు చేసింది· ఈ నివేదికను రాష్ట్ర స్థాయి టి·ఎ·సి· సమీక్షించవలసి ఉంది· అమోదం అందవలసివుంది·

(1)	(2)	(3)	(4)
3.	తెలుగుగంగ ప్రాజెక్టు. కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు.		అంతర్రాష్ట్ర, జల వివాదాల ఒప్పందం లేనందున ఆమోదం ఆగిపోయింది. తెలుగుగంగ ప్రాజెక్టుకు సంబంధించి అంతర్రాష్ట్ర విషయాలు ఏమైనా వుంటే అది ఇప్పటికే కృష్ణా జల వివాదాల ట్రిబ్యునలు కిందకి వచ్చాయన్న ఆంధ్రప్రదేశ్ తెలుగుగంగ ప్రాజెక్టు జల సంబంధ ఆమోదంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలంటూ 1991, డిసెంబరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ వైఖరిని కేంద్ర ప్రభుత్వానికి తెలియ జేసింది. 1991, డిసెంబరులోను, 1992, ఏప్రిల్‌లోను జల వనరుల శాఖమంత్రికి, ప్రధాన మంత్రికి లేఖలను వ్రాయడం కూడా జరిగింది.
4.	శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవదశ, వరంగల్లు, అదిలాబాదు, ఖమ్మం, నల్గొండ జిల్లాలు.	ఆరుసెట్ల వ్యాఖ్యలకు గాను, అయిదు సెట్ల వ్యాఖ్యలకు సమాధానాలను కేంద్రజల సంఘానికి పంపించడం పంపించడం జరిగింది	ప్రాజెక్టు జల సంబంధ విషయాలను 1992, ఆగష్టులో కేంద్రజల సంఘం ఆమోదించింది. 4వ సెట్టుకు అంటే ప్రస్తుత ఎస్.ఎస్.ఆర్.తో అంచనాను తాజా పర్చేందుకు సమాధానాలు తయారుచేయడం జరుగుతున్నది.
5.	భీమా ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లా.	కేంద్రజల సంఘపు మొదటి పెట్టు వ్యాఖ్యలు 1991, సెప్టెంబరులో అందాయి.	దీర్ఘకాలిక ప్రాతిపదికపై నీటి లభ్యతను నిరూపించాలన్న వ్యాఖ్యలకు సమాధానాలను తయారు చేయడమవుతున్నది. ఇందులో అటవీ సమస్య ఏదీ లేదు.
6.	వంశధార ప్రాజెక్టు, రెండవదశ, శ్రీకాకుళం జిల్లా.	42 సెట్ల వ్యాఖ్యలకు గాను 41 సెట్లకు సమాధానాలను	ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ముఖ్యమంత్రుల మధ్య 10-6-92 తేదీన భువనేశ్వర్‌లో జరిగిన అంతర్ రాష్ట్ర

(1)	(2)	(3)	(4)
		కేంద్ర జల సంఘానికి సమర్పించడమ్మెంది· పరిసర విషయాలశాఖ నుండి 9 సెట్ల వ్యాఖ్యలు అందాయి· ఆ 8 సెట్లకు సమాధానాలు పంపించడం జరిగింది	సమాశేశంలో, ఒరిస్సా ప్రభుత్వం పనిని పేప్పట్టడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది· అయితే 19981, అవలి జలవిషయాల వివరాలను, ఒరిస్సా భూభాగంలో వరద రక్షణ పనులకు సంబంధించి గణాంక నమూనా అధ్యయనాలను, ఫలితాలను కోరింది సదరు నమూనా అధ్యయనాలను కేంద్ర జలసంఘానికి పంపడం జరిగింది ఈ విషయంలో కేంద్ర జల సంఘం నిపుణులను కలిగివుంది· జల విషయాల వివరాలను ఇప్పటికే ఒరిస్సా ప్రభుత్వానికి పంపించడం జరిగింది· ఆరగాణి ప్రాంత వ్యవహారణ, పునరావాసం, రీ సెటిల్‌మెంట్, ఆయకట్టు అభివృద్ధి ప్రణాళిక కలిగివున్నట్టి పరిసర విషయాల నివేదికను 1-4-92న పరిసరాలు వ్యవహారాల మంత్రిత్వశాఖకు పంపించడమ్మెంది· పరిహారపు అడవుల పెంపకం పథకాన్ని 2=6=1992 తేదీన పరిసరాలు, అడవుల మంత్రిత్వశాఖకు పంపడమ్మెంది· ఆమోదం పొంద వలసివుంది·
7·	ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు, తూర్పు గోదావరి జిల్లా·	కేంద్రజల సంఘం నుంచి అందిన 24 సెట్ల వ్యాఖ్యలు అన్నింటికీ సమాధానాలు పంపడమయింది·	పర్యావరణ, అటవీ సంబంధమ్మైన అనుమతి, విశాఖపట్టణం స్థలు ప్రాంతు 1000 గ్యాలన్లకు రూ· 8·30 ల చొప్పున నీటి ధార్జని చెల్లించేందుకు ఉక్కు మంత్రాంగ శాఖ నుంచి ఆమోదం అందవలసి వుంది· ఈ విధంగా ఈ పథకం ఆర్థిక పరమ్మైన స్వయం భరణ శక్తిని నిర్ధారించవలసివుంది· అందుచేత, ఈ

(1)	(2)	(3)	(4)
			మెంటు ప్రణాళికను 1992, ఆగస్టులో పర్యావరణ శాఖకు పంపడమయింది· వీటికి పరిహార అడవులను పెంచేందుకు పథకాన్ని రూపొందించడమవుతున్నది· ప్రమాణాల ప్రకారం ఎటువంటి ఆరగాజీ ప్రాంత వ్యవహారణ ప్రణాళిక అవసరంలేదని కేంద్రజల సంఘానికి తెలియ పరచడమయింది కాని, పర్యావరణ, అటవీ శాఖ మాత్రం ఇందుకోసం పట్టు పడుతోంది· అందువల్ల, దీనిని వేపట్టడం జరుగుతున్నది·
	పోలవరం ప్రాజెక్టు పశ్చిమ గోదవరి జిల్లా·	కేంద్రజల సంఘం నుండి అందిన 67 సెట్ల వ్యాఖ్య లన్నిటికీ సమాధానాలు పంపడమయింది·	కడపటి అంచనాలో చేసిన రక్షిత గట్ల నిమిత్తం కేటాయింపుల కోసం మధ్యప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల ఆమోదం అందవలసివుంది· ఈ ప్రాజెక్టువల్ల నష్టపడే రిజర్వు అడవి కోసం రిజర్వేషనును, ఉపసంహరించుకునే ప్రతిపాదనలను రూపొందించడమవుతున్నది· పరిహార అడవుల పెంపకం, ఆరగాజీ ప్రాంత వ్యవహారణ పర్యావరణ ప్రభావ నిర్ధారణ నివేదిక కోసం కార్యావరణ ప్రణాళిక తయారు అవుతున్నది· ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయం గురించి 1992, ఆగస్టులో జలవనరుల శాఖ మంత్రికి సవివరమైన లేఖ వ్రాశారు·
9·	పులిచింతల ప్రాజెక్టు గుంటూరు జిల్లా·	కేంద్ర జల సంఘం నుంచి రెండు సెట్ల వ్యాఖ్యలు అందాయి· మొదటి వ్యాఖ్య	కేంద్ర జల సంఘం వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిపుణుల సంఘం సూచనలను

(1)	(2)	(3)	(4)
		కు సమాధాన మివ్వడ మయింది. ఈలోగా, సవివ రమ్మైన దర్యాప్తు పూర్తి చేసిన తర్వాత సవరించిన ప్రాజెక్టు నివేదికను సమ ర్పించవలసిందిగా కోరుతూ ఈ ప్రాజెక్టు నివేదికను కేంద్ర జల సంఘం తిప్పి పంపింది.	దృష్టిలో ఉంచుకొని, సవరించిన ప్రాజెక్టు వివేదికను ఖరారు చేయడమయింది. సవివరమ్మైన ప్రాజెక్టు నివేదికను పరిశీలించి, దానిని ఆమోదించే నిమిత్తం కేంద్ర జల సంఘానికి సమర్పించేందుకు గాను 1992, ఆగస్టులో రాష్ట్ర స్థాయి ప్రాజెక్టు నిర్ధారణ, పర్యావరణ నిర్ధారణ సంఘం సమక్షంలో ఉంచడమయింది. సాంకేతిక పరమ్మైన స్వయం భరణ శక్తిని ఆమోదించేందుకు దానిని కేంద్ర జల సంఘానికి సమర్పించవలసిందిగ ఈ సంఘం సిఫారసు చేసింది. కేంద్ర పర్యావరణ, అటవీ యంత్రాంగ శాఖ నుంచి పర్యా వరణ, అటవీ సంబంధమ్మైన అమోదాన్ని పొందేందుకు చర్య తీసుకోవడమయింది.
10.	గుండ్లకమ్మ రిజ ర్వాయరు పథకం, ప్రకాశం జిల్లా.	కేంద్ర జల సంఘం నుంచి రెండు సెట్ల వ్యాఖ్యలు అందాయి. ఈ పథకాన్ని ఠవ ప్రజాశీకలో వేర్పలేదనీ నీటుల కేటాయింపు అను మానాస్పదంగా ఉందనీ పేర్కొంటూ కేంద్ర జల సంఘం దానిని తిప్పి పంపింది.	
	గాలేరు – నగరి, సుజల, స్రవంతి, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు.	కేంద్ర జల సంఘం నుంచి ఒక సెట్ వ్యాఖ్యలు 1992, ఫిబ్రవరిలో అందాయి.	కేంద్ర జల సంఘం వ్యాఖ్యలకు సమాధానాలు రూపొందించడమవు తున్నది. పర్యావరణ, అటవీ సంబంధమ్మైన అమోదం పొందేందుకు

(1)	(2)	(3)	(4)
			పర్యావరణ ప్రభావ మదింపు నివేదికను వలంతరికి అప్పగించడం ద్వారా దానిని తయారుచేయడానికి చర్యతీసుకోవడం జరుగుతున్నది·
12·	గోదవరి డెల్టా ఆధునీకరణ·	కేంద్ర జల సంఘం, నుంచి ఒక సెట్ వ్యాఖ్యలు 1991 జూన్‌లో అందాయి·	1991 జూన్‌లో కేంద్ర జల సంఘం పేర్కొన్న లోపాలను సరిదిద్దడానికి చర్య తీసుకోవడమవుతున్నది·
13·	కృష్ణా డెల్టా ఆధునీకరణ·	రెండు సెట్ల వ్యాఖ్యలకు గాను ఒక సెట్ వ్యాఖ్యలకు సమాధానాలను 1990, మేలో కేంద్ర జల సంఘానికి పంపడమయింది·	కేంద్ర జల సంఘం వ్యాఖ్యలకు సమాధానాలతో సవరించిన ప్రాజెక్టు నివేదికను కేంద్ర జల సంఘానికి సమర్పించే నిమిత్తం ఖరారు చేయడమవుతున్నది·
14·	పెన్నారు సాగునీటి పథకాన్ని తిరిగి రూపొందించడం·	ఈ ప్రాజెక్టు నివేదిక తమ మార్గదర్శక సూత్రాల ప్రకారం లేదని తెలియ పరుస్తూ కేంద్ర జల సంఘం ఆ నివేదికను తిప్పి పంపింది·	శ్రీకాళహస్తిలోని తెలుగుగంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు సవరించిన ప్రాజెక్టు నివేదికను తయారు చేస్తున్నారు·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ఆశ్చర్యంగా వుంది· జూరాల ప్రాజెక్టు, ఏలేరు ప్రాజెక్టులు పూర్తి అయితే, ఇంతవరకు ఫ్రెండ్లాజికల్ డిపార్టుమెంటుకు క్లియరెన్స్ వ్యాయలేదంటే ఆశ్చర్యంగా, విచిత్రంగా వుంది· శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్, తెలుగు గంగ 1983లో స్టార్ట్ చేశారు· ఇప్పుడు ఈ ప్రభుత్వము యొక్క స్టాండ్ ఏమిటి? సర్వీస్ వాటర్ బేస్‌చేసి, మనము తయారుచేసి, కట్టుకున్న ఈ ప్రాజెక్టు విషయంలో ఫ్రెండ్లాజికల్ క్లియరెన్స్ తెప్పించుకొనడానికి మనము ఏమి స్టాండ్ చెప్పాం? కేంద్ర జల సంఘం, కేంద్ర ప్రభుత్వము ఏమి చెబుతుంది? శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజి–2 కి ఫ్రెండ్లాజికల్ క్లియరెన్స్ వచ్చింది· కానీ ఏవో కొన్ని వాళ్లు అడిగితే మీరు ఇవ్వలేదు· వంశధార స్టేజి–2 ఒక దానికి వచ్చింది· ఇవ్వలేదు· పోలవరం ప్రాజెక్టు విషయంలో మూడు ఏండ్లు ఫారెస్టు మరియు ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ఇవ్వడానికి ప్రశ్నలు వేసి వేసి, మీరు జవాబు చెప్పక, అది కూడా నిలిచిపోయింది· ఇకపోతే, పెన్నా డెల్టా రీమాడలింగ్ గోదావరి డెల్టా మాడర్నైజేషన్ ఆఫ్ కృష్ణా డెల్టా, మాడర్నైజేషన్ కొంచెము రివైజ్‌చేసి పంపమన్ని సెంట్రల్ వాటర్ కమిషన్ అడిగితే మనవాళ్లు పంపలేదు అందులో మన

ప్రధాన మంత్రి వున్నప్పుడు అవన్ని క్లియర్ చేసుకోవాలి. మీరు పోయి, వారి దగ్గర కూర్చుని ఎక్స్‌పెయిన్ చేసి, మన దగ్గర బాకీ లేకుండా యివ్వవలసిన కాగితాలన్నీ ఇచ్చి, మాకు సహాయం చేయండని అంటే తప్పక సహాయం చేస్తారు. ఇప్పుడు మన దగ్గర తప్పున్నట్లు ఒప్పుకుంటున్నారు. దీనికి సంజాయిషీ ఏమిటి?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– జూరాల ప్రాజెక్టు ఇది ఆన్‌గోయింగ్ ప్రాజెక్టు. కాస్ట్ ఫ్ ది ప్రాజెక్టు .....

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– జూరాల ప్రాజెక్టుకు ఫ్రాడ్రాలాజికల్ క్లియరెన్స్ కావలెను. ఏలేరు పూర్తి అయింది. ఫ్రాడ్రాలాజికల్ క్లియరెన్స్ లేదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– ఇంతవరకు మనము 130 కోట్లు ఖర్చు చేశాము. 92–93 బడ్జెట్‌లో 30 కోట్లు మనము ఇవ్వడం జరిగింది. 39 కోట్లు పారియల్ బెనిఫిట్.

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ఇదేమిటండీ. నేను సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ అడుగుతున్నాను. ప్రభాకరరావుగారు జమ, ఖర్చులు గురించి చెబుతున్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ ఎందుకు క్లియరెన్స్ ఇవ్వలేదు? మిమ్మలను వాళ్లు అడిగితే, మీరు జవాబు ఎందుకు పంపలేదు? 130 కోట్లు అంటే, జమ ఖర్చులు నాకెందుకు సార్? The answer is placed on the Table of the House.

Sri Kudipudi Prabhakara Rao:– The project envisages irrigation facilities for so and so. To complet with the comments of different departments of Central Water Commission which are communicated from time to time. There is a continuous interaction and discussion with C.W.C. There are so many problems involved. For the time being I can give that much information.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అది మాకు అవసరం లేదు. మాకు ఇచ్చిందే వారు చదువుతున్నారు. మేము సప్లిమెంటరీ అడుగుతున్నాము. నేను అడిగేది సంట్రల్ వాటర్ కమిషన్. ఫ్రాడ్రాలాజికల్ క్లియరెన్స్ ఒక్కటి కూడా లేదు. ఒకటో, రెండో ఇచ్చి వుంటే, వాళ్లు అడిగిన కామెంట్స్‌కు మన రిప్లయిస్ వెళ్లలేదు. ఈ లిస్టులో వున్నవన్నీ సెంట్రల్ వాటర్ కమిషన్ దగ్గర పెండింగులో వున్నాయి. మనం జవాబు పంపనందున కొన్ని పెండింగులో వున్నాయి.

Sri N.T. Ramarao (Hindupur):- Water is going into the sea wastely. It is the right of Andhra Pradesh to use the excess water which is going as waste into the sea. అధ్యక్షా, ఇది చాల ముఖ్యమైనటువంటి సమస్య. కేవలం మన అసెంబ్లీ ద్వారా ప్రజలకు మనం చెప్పవలసినటువంటి చాల అత్యవసరమైనటువంటి వివరము. ఎందుకంటే ఎప్పటినుంచో ఇది ఉంది. ఈనాటిది కాదు. మరి తెలుగుదేశం హయాములో చేశాము. పెండింగు ప్రోజెక్టులు ఎన్ని ఉన్నాయో కూడ మరి ఇప్పుడు ఎడిషనల్ చార్జి వారు బజాబు చెబుతున్నారు. గౌరవ నీయులు ముఖ్యమంత్రిగారు ఉండవలసింది. ఎందుకంటే వారి స్థాయిలో ప్రజలకు ఎస్యూరెన్సు ఇవ్వాలి. కృష్ణా డిస్ప్యూటెడ్ వాటర్సు బచావత్ ఎవార్డు ప్రకారంగా 2000 సంవత్సరం తరువాత మనం ఒక చుక్క నీరు కూడ ముట్టుకోడానికి వీలులేదు అధ్యక్షా. అది అందరికి తెలిసినటువంటి విషయం. మరి మా హయాములో 323 టి.ఎం.సి.ల వాటరు వృధాగా సముద్రములోనికి పోతోంది అనేటటువంటి యదార్థము మీద అప్పుడు ఆ ప్రోజెక్టులు అన్ని కూడ ప్లాన్ చేయడం జరిగింది. ఎందుకంటే అది ఆంధ్రప్రదేశ్ యొక్క హక్కు; సముద్రములోనికి వృధాగా పోతున్న అదనపు నీటిని వాడుకోవడానికి. ఆ సాకుతో, తెలుగుగంగ ఇచ్చినా, లేకపోతే శ్రీశైలము లెఫ్ట్ బ్యాంచి ఇచ్చినా, లేకపోతే జూరాల ప్రారంభించినా, లేకపోతే భీమా మొదలుపెట్టినా ఇవి అన్ని కూడ అందుకే అధ్యక్షా. అదే కాకుండా గాలేరు–నగరి, హంద్రీ–నీవా, ఇవి అన్ని కూడ మొదలు పెట్టడం జరిగింది. ఎందుకంటే మనం ఈనాడు అధికారంలో ఉన్నాము. పేద ప్రజానీకం ఈనాడు గుక్కెడు నీరు కూడ త్రాగడానికి వారికి అస్కారం లేకుండా ఉంది. వ్యవసాయం సంగతి అలా అట్టే పెట్టండి. మరి ఇవి అన్ని ఆలోచించినట్లయితే "అన్ని ఉన్నాయి అల్లుడి నోట్లో శని" ఉంది అన్నట్టుగా మనకు నీళ్లు ఉన్నాయి, కాని ఉపయోగించుకోడానికి అధికారం కూడ ఇచ్చారు. మనం ఎందుకు ఉపయోగించుకోవడం లేదు? మనం ప్రజలకు ఏమీ వాగ్దానం ఇవ్వగలం? ప్రజలకు మనం ఏమి చెప్పగలము? పేద రైతులను గాని, పేద వాళ్లను గాని నీళ్లు లేకుండా మాడ్చి చంపుదామా? లేకపోతే ఇదుగో మీరు మాకు అధికారం ఇచ్చారు, మమ్మల్ని ప్రజానాయకులుగా ఎన్నుకున్నారు, మేము 2000 సంవత్సరం లోపల మేము ఈ ప్రోజెక్టుల నుంచి నీరు ఇస్తాము అని చెప్పి ప్రజలకు అస్యూరెన్సు ఇవ్వండి. ఇది పార్టీ పాలసీ కాదు. దీన్ని కేవలం తెలుగుదేశం పార్టీ పరముగా నేను అడగడంలేదు; అధ్యక్షా. ప్రజల తరఫున నేను అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున అక్లియరెన్సు తేవలసిన బాధ్యత ప్రభుత్వానిది. ముఖ్యంగా మేము ఉన్నప్పుడే చేశాము. మాకు రైటు ఉంది మేము తీస్తున్నాము, ఉయ్ ఆర్ గోయింగు ఎహెడ్ అని కూడ మేము చెప్పాము. అప్పుడే అన్నారు, ఎందుకు మీకు సమావేశాలు, సమావేశాలతో తేలేది కాదండి, మీ హక్కును ఉపయోగించండి, భారత ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయండి అన్నారు. ప్రభాకరరావుగారూ దయచేసి మీరు అర్థము చేసుకోండి. మిమ్మలను మేము ఏమీ ఈవేళ డిమాండు చేయడం లేదు. ఇది ముఖ్యమైన సమస్య అని మాత్రము నేను చెబుతున్నాను; కాబట్టి ఇది ప్రజలకు మనం అస్యూరెన్సు ఇవ్వవలసిన అవసరం ఉంది. లేకపోతే మన రాష్ట్రాన్ని మనమే నాశనము చేసుకున్నట్టు ఉంటుంది. ఇటీజ్ ద్ మ్యూ. ప్రక్కన కర్నాటక, అప్పర్ కృష్ణా, వారు అడ్డు కట్టలు వేసి కట్టుకుంటున్నారు. ఇది మా ప్రభుత్వ హయాములో మేము తీసుకువచ్చాము. అది రికార్డులో ఉంది. అదే విధంగా

ఉ. 9.20

మేము హామీ ఇచ్చాము· తెలుగుగంగకి ఎప్పుడో లాస్టియరే నీళ్లు ఇస్తాము అన్నాము· శ్రీశైలము లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌కి మేము నీళ్లు ఇస్తాము అని హామీ ఇచ్చాము·

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు అమలు చేయడంలేదు· ప్రజలకు హామీ ఇవ్వాలని కోరుతున్నాము· ఈ ప్రాజెక్టుల విషయము మీరు అడ్డు తీర్చి దానిని ప్రజలకు అంకితం చేయండి· అదే మేము డిమాండు చేస్తున్నాము·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పేటటు వంటి అన్ని విషయాలు కూడ పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది· సత్వరమే తగు వర్య తీసుకోవడం జరుగుతుంది·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, గత రెండు మాసాల క్రితము అప్పటి ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు వంశధార రెండవ దశ గురించి ఒరిస్సా ప్రభుత్వంతో వర్సలు చేసి టెంటెటివ్‌గా ఈ 106 ఎకరాల తాలూక ముంపునకు గురి అయింది, క్లియర్ అయింది అని చెప్పారు· ఆ పరిస్థితి సి·డబ్ల్యు·సి గాని ఫారెస్టు క్లియరెన్సు గాని జరిగిందా? వంశధార రెండవ దశ ఏ స్టేజీలో ఉంది· ఎందుకంటే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పుకున్నాయి కాబట్టి ఇప్పుడు సెంట్రల్ క్లియరెన్సు ఇవ్వడానికి ఏమీ ఇబ్బంది లేదు· అది ఇప్పుడు ఏ స్థితిలో ఉంది అని చెప్పి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, వంశధార ఫస్టు స్టేజీ అల్మోస్టు కంప్లీట్ అయిందండి· సెకండు స్టేజి లింకు కెనాల్ టేకప్ చేయడం జరిగింది·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– నేనన్నది సెకండ్ స్టేజి గురించి సి·డబ్ల్యు·సి· క్లియరెన్సు వచ్చిందా అని –

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు మనం ఇది చోస్టుపోన్ చేసినా మళ్లీ ఇది బడ్జెట్ సెషనుకే పోతుంది· పరిస్థితి అది కాదు· వారు చెబుతున్నారు, లీడర్ ఆఫ్ ది అపోజిషన్· అక్కడ సొల్యూషన్సు ఉన్నాయి·

శ్రీ ఎస్·టి· రామారావు:– అధ్యక్షా, నేను చెబుతాను· ఎర్రన్నాయుడుగారూ, ఇది మన హయాములో జరిగింది; మీరు తెలుగుదేశంలో ఉన్నప్పుడు· అది మీకు తెలుసు· మేము ఏమి చేశామో తెలుసు· ప్రభాకరరావుగారు దయచేసి వినండి· జరిగింది నేను

చెబుతున్నాను. కరెక్టుగా. అప్పుడు ఆ రోజున ఒరిస్సా ముఖ్యమంత్రి పట్నాయక్‌గారితో మాట్లాడాను.

(ఇంటరప్షన్స్)

ఇది ఎన్నిసార్లు నేను హౌసులో చెప్పాను అధ్యక్షా. పట్నాయక్‌గారితో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాట్లాడాను. 106 ఎకరాల ముంపుకి ఆయన ఒప్పుకున్నారు. మీరు ఇద్దరు ఒప్పుకుంటే మేము పర్మిషన్ ఇస్తాము అని అనాడు రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు చెప్పడం జరిగింది. అప్పుడు మేము ఇద్దరము కూడ పట్నాయక్‌గారు నేను కలిసి అనాడు రాజీవ్‌గాంధీగారి దగ్గరికి వెళ్లాము. మేము ఒప్పుకున్నాము అని చెప్పాము. డన్ అని చెప్పాడు ఆయన. ఆయనంతట ఆయన చెప్పాడు. మరి ఈ డన్ అన్నది ఇంతవరకు ఎందుకు రాలేదు నాకు తెలియడం లేదు. దీంట్లో ప్రాబ్లెమ్ లేదు. ప్రభుత్వం మాత్రం అది వెంటనే ఇవ్వమని భారత ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలి. మేము ఒప్పుకున్నాము. ప్రభాకరరావుగారికి మీ ద్వారా చెబుతున్నాను. దీంట్లో అసలు సమస్యే లేదు.

మిస్టర్ స్పీకర్:– దీనిని షార్ట్ డిస్కషనులో పెట్టాము. షార్ట్ డిస్కషన్ ఉంది. కృష్ణా వాటరుపైన ఇప్పుడు ఈ క్వశ్చనునే తీసుకుంటే మనం ఇబ్బందిలో పడతాము.

శ్రీ ఎన్. టి. రామారావు:– అవునండి. అప్పుడు మా ప్రభుత్వము వర్కు చేసి మీకు పెట్టింది. మీరు తెచ్చి గొరవం తెచ్చుకోండి అంతే. ఉయీ హావ్ డన్ ఇట్. అది రికార్డులో ఉంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– షార్ట్ డిస్కషన్ ఉంది. ఇప్పుడు మీరు ఇట్లా తీసుకుంటే అవుతుంది అంటారా?

శ్రీ కె. విద్యాధరరావు:– అది రాదండి.

మిస్టర్ స్పీకర్:– రాకపోతే ఏమి చేస్తాము. రాదనుకోండి. లేకపోతే ఎక్కడైనా కూర్చుని మాట్లాడండి.

శ్రీ ఎన్. టి. రామారావు:– ఇప్పుడు వారికి సూచనలు ఇవ్వమన్నారు. నేను సొల్యూషన్ ఇస్తున్నాను. మేము రోడ్డు వేసి పెట్టామయ్యా రోడ్డు మీద నడవండి అంటున్నాము. 106 ఎకరాలు ముంపుకి ఒప్పుకున్నాము. అది రికార్డులో ఉంది. లేట్ ప్రయిమినిష్టరు రాజీవ్‌గాంధీగారు కూడ అది డన్ అని చెప్పారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- అధ్యక్షా, ఇప్పుడు ఎర్రన్నాయుడుగారు అడిగింది, The Technical Committee in the Ministry of Water Resources in the Government of India has to give the environmental clearance. All the particulars required by the Ministry of Environment and Forest have already been furnished. ఆ స్టేజీలో ఉంది అది. వారు డిటేల్సు కొన్ని అడిగారు. వారు అడిగిన డిటేల్సు పంపడం జరిగింది. అది చాల లాంగు ప్రాసీజరు. చాల డిపార్టుమెంట్సు ఇంటర్ ఏక్షన్ చేయవలసి ఉంటుంది.

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, తరతరాల నుంచి సుమారు 50 సంవత్సరాల నుంచి రెండవ దశ గురించి ఎంతో మంది పెద్దలు పోరాటం చేసి ఎన్నో ప్రభుత్వాలలో దీనిని పరిష్కార చేయడం వల్ల వచ్చింది కాబట్టి ఆ ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు గురించి కూడ సత్వరమే చర్యలు తీసుకోవాలి, కేంద్ర ప్రభుత్వంతో ఫారెస్టు డిపార్టుమెంటుతో సంప్రదించాలి అని మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- సర్ తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సర్, ఈ ప్రశ్నకి చాల డిటేల్డుగా రిప్లయి ఇచ్చారు ఏదీ ఏ స్టేజిలో ఉన్నదో రిప్లయి ఇచ్చారు. అది నిజంగా వారు ఇచ్చిన రిప్లయి అంతా అక్కడ ఉండి ఉంటే ఈవేళ పేపర్‌లో మాకాము సర్. ప్రధానమంత్రిగారు ఎం.పి.లను అడిగారండి. నిన్న అడిగారు. నిన్న అక్కడ ఎం.పి.లను కలసి లేటెస్టు సిట్యుయేషన్ ప్రతి ప్రాజెక్టు మీద ఏ స్టేజిలో ఉన్నాయి, దయచేసి నాతో సహకరించండి అని ప్రయిమ్ మినిష్టరుగారు అడిగారు. వారు మేము అన్ని పంపించాము, డిఫరెంటు స్టేజస్‌లో ఉన్నాయి అని చెబుతున్నారు. అది ఎట్లా సాల్వు అవుతుంది సర్? నిజంగా మనం సిన్సియర్ అనుకుంటే, పి.ఎం.గారు అడుగుతున్నారు; ఇక్కడ మేము అడుగుతున్నాము. మాకు సమాధానం ఇట్లా వస్తూ ఉంది. సర్ మీరు అంటున్నారు. కృష్ణావాటర్ డిస్కస్ చేస్తే సరిపోతుంది అని. డిస్కస్ చేద్దాము; మీరు ఎన్ని గంటలు టైము ఇస్తారో? కాని కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్‌తో ఎట్లా లింకు అవుతుంది, ఇచ్చంపల్లితో ఎట్లా లింక్ అవుతుంది, ఇచ్చంపల్లి అసలు రాయలేదు, అందుకని ఇది తెలంగాణాలో, రాయలసీమలో, కోస్తాల్ ఆంధ్రాలో వంశధార సర్, 106 ఎకరాలు, రామారావుగారు చెప్పారండి, వారూ, వీరి గవర్నమెంటు కూడ జూన్‌లో జనార్ధనరెడ్డిగారు వెళ్ళి వచ్చారు అని చెప్పారు. ఎందుకని పెండింగు ఉంటున్నాయి అని ఫుల్ పిక్చర్ డిస్కషన్ ఎలా చేయండి. ఎల్లండి పెట్టండి. లేకపోతే రాత్రివరకు కూర్చుందాము, మాకు ఏమీ అభ్యంతరము లేదు. నేను చెప్పేది ఏమిటంటే కొన్ని ప్రాజెక్టులు ఇందులో మెన్షన్ కాలేదు, ఇచ్చంపల్లి మెన్షన్ కాలేదు. Is it not a pending project? Does it not solve the problems of Telangana people? సర్ పోలవరమ్ స్టేజి ఏమిటండి? పోలవరం నుంచి 80 టి.ఎం.సి. డ్రైవర్టు కాకపోతే కృష్ణా జలాలన్ ఏమిటండి? ఇదంతా ఇంటర్ లింకుఅండి. పెండింగు ప్రాజెక్టులు అనేది డిస్కస్ చేద్దాము. ఒక గంట టైము ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– నాది ఒక సజెషన్. పెండింగు ప్రాజెక్టులు మీద డిస్కషన్ చేసేందుకు మీకు కావాలి అంటే ఒక డేటు పెట్టుకోవచ్చు కదా. ఈవేళ అని కాదు. మీరు ఫలానా డేటు అంటే అందర్ని కూర్చోపెట్టి డిస్కషన్ చేయవచ్చు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– పెట్టండి సర్. స్పెషల్ సెషన్ ఆఫ్ ది అసెంబ్లీ పిలవండి. పెండింగు ప్రాజెక్టుల మీద డిస్కస్ చేయడానికి. ఈ నెలాఖరికి పిలవండి, లేకపోతే కొత్త సంవత్సరం మంచిది అనుకుంటే కొత్త సంవత్సరం బిగినింగులో పిలవండి ఒక రోజు కూర్చుంటాము.

శ్రీ కె. రోశయ్య:– పెండింగు ప్రాజెక్టులకు క్లియరెన్స్ తెచ్చుకోవాలనే ఆత్రత 9.30
సభలో ఉన్న అన్ని పక్షాలకు ఉన్నది, ప్రతి ఒక్కరికీ ఉంది. దీనిలో తరతమ భేదాలు లేవు. ఉ.
ఒకరికి తక్కువ ఆసక్తి మరొకరికి పెచ్చు అనే ప్రశ్న లేదు, అందరం ఆసక్తితో ఉన్నాము. ప్రధానమంత్రిగారిని నిన్న ఎమ్.పీ.లు కలిసిన సందర్భములో కూడా వచ్చింది. వివరాలు కొంత తీసుకువచ్చి ఇవ్వండనే మాట అన్నారు. ఎన్నోసార్లు గౌరవనీయులైన రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారికి కూడా తెలుసు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు కొన్ని కొర్రీస్ వేయడం మనం పితౌట్ డిలే రిప్లయిస్ పంపుతూ ఉన్నాము. పంపించిన తరువాత – వేయదలచుకున్నటువంటి కొర్రీస్ అన్నీ ఒకేసారి వేస్తే మనము అన్నిటికి జవాబు చెప్పవచ్చు. ఒకటి ఒకసారి అడుగుతున్నారు, దానికి జవాబు పంపిస్తాము. ఇది ఒక కంటిన్యుయస్‌గా జరుగుతోంది. ఏమైనప్పటికి కూడా నిన్న ప్రధానమంత్రిగారు చెప్పిన మాట దృష్టిలో ఉంచుకొని, ఈనాడు సభలో గౌరవనీయులైనటువంటి సభ్యులు అందరు వ్యక్తం చేసిన దృష్ట్యా మేము ఎఫెక్టివ్‌గా ఏవేవి పెండింగుగా ఏ స్టేజ్‌లో ఉన్నాయో చూచి అవసరం అయితే ఒక సీనియర్ ఆఫీసర్‌ని ఢిల్లీకి పంపించి, వీటిని అన్నిటిని కంపయిల్ చేసి పంపిస్తా మీ దగ్గరకు చేరిందా లేదా అనేది చూచి సత్వరమైన చర్య తీసుకుంటామనే మాట మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– నేను నోటీసు ఇచ్చాను. ఇప్పుడు దురదృష్టం ఏమిటంటే తమరు ఆలోచించండి. ఇలాంటి కీలకమైన ప్రశ్న ప్రతి సందర్భములో వచ్చినప్పుడు చర్య తీసుకుంటాము, చర్య తీసుకుంటాము అనడం తప్ప ఏమి చర్యలు తీసుకున్నారు? ఈ ప్రశ్నను ప్రశ్నగా వేయడం దురదృష్టం. ప్రత్యేకమైన చర్చలో తీసుకోవలసి ఉండె, తమకు తెలుసు, ఇక్కడ ఉన్న సభానాయకుడికి తెలుసు. ఈ సమస్య చాలా సీరియస్ సమస్య. నేను తమ ద్వారా మనవిచేసేది ఒకటి. దీనికి ఏదో – నిన్న నాగార్జునసాగర్ కాలవల సమావేశం ఏర్పాటు చేశారు, అది వేడుక సమావేశం అయింది. ఏమీ ఆలోచించ లేదు. ముఖ్యమంత్రిగారు ఉండాలి, సభానాయకుడు ఉండాలి, మొత్తం అధికారులు ఉండాలి. ఆ రకమైనటువంటి ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ సమావేశములో చర్చించకుండా పదే పదే వీటి అన్నిటి మీద అడిగారు అని రోశయ్యగారు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. ముఖ్యమైనటువంటి ఈ అన్నిటి మీద వివరణలు అడిగారు. వివరాలు ఇచ్చినా అడిగిన దానినే అడుగుతున్నారు. మీరు సమావేశంలో చర్చించి – జనవరిలో పెట్టండి, మాకు అభ్యంతరం లేదు, మీరు ముఖ్యులు పాల్గొని, సభానాయకుడు, ముఖ్యమంత్రిగారు, దానితోపాటు బాధ్యత

కలిగిన అధికారులు కూర్చుని వీటిమీద ఒక స్పష్టమైన అవగాహన కలిగి మీరు ప్రతి పక్షాలతో కలిసి ఒక రాయబారం పంపించండి· ఇది పదే పదే కూడా చర్రితపరంగా వచ్చినప్పుడల్లా మేము చూస్తున్నాము· అట్లా జరగకుండా చూడండి· దయచేసి కేంకమ్మైన సమస్య కాబట్టి అందరూ చర్చించాలి· అందుకని ఏ రకమ్మైనటువంటి చర్చకు అవకాశం ఉండాలి అంటే దీనికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· తమరు ఆ రకంగా రూలింగ్ ఇవ్వాలని నా అభిప్రాయం·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అర్ధ పార్టీ డెలిగేషన్ లీడ్ చేయమంటున్నాము రోశయ్యగారిని లీడర్ ఆఫ్ ది హౌస్‌ని ఢిల్లీకి వెళ్ళమనండి· నథింగ్ రాంగ్ ఇన్ ఇట్· మీరు ఏమి చేస్తున్నారు? అందరిని తీసుకువెళ్ళండి· అక్కడ ఏమీ మాట్లాడుతున్నారో మేము కూడా చెపుతాము·

(అంతరాయం)

శ్రీమతి డి· నాగవళి (టెక్కలి):– ఇప్పుడు వంశధార మొదటి దశ పూర్తి అయి పోయిందని చెప్పారు మంత్రిగారు· అది కాదు – దానికి ఇంకా రు· 6 కోట్ల ఎస్టిమేట్స్ పూర్తికాలేదు· 61 కిలోమీటర్ వరకే వచ్చి ఉన్నాయి· ఇంకా 40 కిలోమీటర్స్ వరకు కాలవల పని ఉండి పోయింది· అది చాలా తప్పుడు సమాచారం సభలో చెప్పారు; రెండవ దశకు వచ్చినట్లు· దీనికి ఏమో లింక్ కెనాల్ – రెండవ దశకు – పూర్తి కాకపోతే అసలు ఫస్ట్ ఫేజ్ లాస్ట్ వరకు వెళ్ళదని చెప్పే సిపుబులు కూడా చెపుతున్నారు· దేనికి ఇంతవరకు జాప్యం చేస్తున్నారు అన్నది మాకు అర్థం కావడం లేదు· ప్రధానమంత్రిగారు కూడా మన స్టేట్‌కి సంబంధించిన వారే అయినప్పటికి కూడా మనము ఏ మాత్రం న్యాయం జరగడం లేదు· మా వంశధారకు చాలా అన్యాయం జరుగుతోంది· దీని విషయంలో ఖచ్చితమ్మైన నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:– మంత్రిగారిని సమాధానం చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:– నేను వారికి స్వయంగా సమాధానం ఇప్పిస్తాను· నేను సాయి రెడ్డిగారికి ఇచ్చాక చెప్పిస్తాను· I have given to Saireddy also to call demand.....

Sri Kudipudi Prabhakara Rao:- Almost completed. A little bit left over.....

శ్రీ కె· సాయిరెడ్డి (హన్మకొండ):– అధ్యక్ష, ప్రతి సంవత్సరం గోదావరికి వరదలు వచ్చి ఏటూరునాగారం, భద్రాచలం అటు ధవళేశ్వరం వరకు తీవ్రమ్మైన నష్టం

జరుగుతూ ఉంది· ఎన్నో సంవత్సరాల క్రితం ఈ ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి సర్వే సర్కిల్ పెట్టి – తమకు తెలియనిది కాదు మీ నియోజకవర్గం మహాదేవపూర్ ప్రాంతములో బేస్ కూడా పెట్టారు· ఈ ప్రాజెక్టు వస్తుందని చెప్పి 10 సంవత్సరాల నుంచి కనీసం ఒక్క స్కూల్ బిల్డింగు కూడా కట్టడానికి వీలులేదని బేన్ పెట్టిన పరిస్థితి ఉంది· అసలు ప్రాజెక్టు తీసుకువస్తారా? లేకపోతే బేన్ తీసేసి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకునే అవకాశం కల్పిస్తారా? ఇది తమరి నియోజకవర్గంలోని ప్రధాన సమస్య· అసలు ఈ వరదలు అరికట్టడానికి విఠురునాగారం, భద్రాచలం, ధవిళేశ్వరం వరకు అలాగే ధర్మపురి ప్రాంతములో గోదావరికి వరదలు రాకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి దీనికి సంబంధించిన అన్ని రాష్ట్రాలతో మాట్లాడుతూ దీనిని తీసుకోడానికి చర్యలు తీసుకోవాలి· ఈ పెండింగు ప్రాజెక్టులలో కనీసం దీని పేరు కూడా లేదు· కొత్త కొత్త ప్రాజెక్టుల పేర్లు వస్తున్నాయి, ఇచ్చంపల్లి పేరు కూడా లేదు· మరి లేనప్పుడు మీరు కేంద్ర ప్రభుత్వముతో మాట్లాడి దీనిని చేర్పించకపోతే తెలంగాణాకు అన్యాయం జరుగుతుంది· దీనిని కనీసం మీరు చేర్పించండి·

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– ఇప్పుడు వంశధార ఫస్ట్ స్టేజ్ ఆల్మోస్ట్ కంప్లీట్ అయింది· A little bit left over ..... ఇప్పుడు 1·50 లక్షల ఎకరాలకు అది స్కీమ్ చేశారు· 1·20 లక్షల ఎకరాలకు బ్రె జూన్ 1992 వాటర్ ఇవ్వడం జరిగింది· ఇంకా కొద్దిగా జరగవలసి ఉంది· ఎయిత్ ప్లాన్ ఆఖరు నాటికి అది కంప్లీట్ అవుతుంది· ఆల్మోస్ట్ కంప్లీటెడ్ తప్ప – ఈ పవర్ ప్రాజెక్ట్లలో ఉండే ఇబ్బంది సెంట్రల్ వాటర్ కమిషన్కి, మనము అనేకమ్మెనటువంటి డిపార్ట్మెంట్స్కి వారు అడిగేటటువంటి వాటికి సమాధానం చెప్పవలసి ఉంటుంది· So many Departments are raising so many queries. అందులో ఎన్విరాన్మెంటు అడుగుతున్నారు, వారికి సమాధానం చెప్పాలి· సబ్మెర్షన్ గురించి అడుగుతున్నారు, మెడికేషన్ గురించి అడుగుతున్నారు ప్రాజెక్టులో ఎఫెక్టెడ్ పెరసన్స్ గురించి అడుగుతున్నారు, ఫీజిబిలిటీ అడుగుతున్నారు· కేచ్మెంట్ ట్రీట్మెంట్ అడుగుతున్నారు· సిల్టింగ్ అడుగుతున్నారు, కాంటూర్ గురించి అడుగుతున్నారు, కాంటూర్ బండింగ్ గురించి అడుగుతున్నారు· చెక్ డామ్స్ గురించి అడుగుతున్నారు, వెజిటేషన్ కవరేజ్ గురించి అడుగుతున్నారు· ఇన్ని డిపార్ట్మెంట్స్కి మనము సమాధానం చెప్పవలసి వస్తోంది· అందుచేత It is taking so much time and it is consuming so much time. మన ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు మొన్న సెప్టెంబరులో ప్రధాన మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం వాటి గురించి సహకారం చేయమని ప్రధానమంత్రిగారిని కోరడం జరిగిందనే మాట మనవి చేస్తున్నాను· తమరు చెప్పినట్లుగా ఇది వెరీ డీప్ సబ్జక్ట్.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు సమాధానం చెప్పనివ్వకుండా ఉంటే ఎవరికీ నష్టం లేదు·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– సెప్టెంబరులో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా లేరు·

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– ఐ యామ్ సారీ, జనార్ధనరెడ్డిగారు, జనార్ధన రెడ్డిగారు, విజయభాస్కరరెడ్డిగారు, ఇద్దరు రిక్వెస్ట్ చేయడం జరిగింది· ప్రధానమంత్రిగారి దృష్టికి జనార్ధనరెడ్డిగారు, విజయభాస్కరరెడ్డిగారు కూడా తీసుకువెళ్లారు· ప్రధాన మంత్రిగారు కూడా డైరక్ట్‌గా అడుగుతున్నారు· This is a very deep subject. ఇది ఒక క్వశ్చన్ టైమ్‌లో అన్సర్ చేసేటంత సబ్జక్ట్ కాదు·

మిస్టర్ స్పీకర్:– ఇది డీప్ సబ్జక్ట్ అని మీరు కూడా అంటున్నారు·

శ్రీ ఎమ్· నరసింహులు:– అధ్యక్షా,····

Mr. Speaker (To Sri M. Narsimhulu):– He is on his legs, answering. You are putting a question. How can it be? I am not allowing .....

శ్రీ ఎమ్· నరసింహులు:– ***

Mr. Speaker:– It does not go on record. ప్రభాకరరావుగారు మీరు It is a deep subject, స్ట్రార్డ్ క్వశ్చన్‌తో అన్సర్ చేయలేను అన్నారు· What is the alternative for it? Let me say .... Just a minute.....

3·40 శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఈ సమస్య చాలా ప్రాధాన్యమైందని మరొకసారి
ఉ· మనవిచేస్తున్నాను· క్వశ్చన్ అవర్‌లో అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో తేలేది కాదు· నేను ఇంతకుముందే కాదు, ఇప్పుడుకూడా చెపుతున్నాను, ప్రభుత్వం కూడా తగు శ్రద్ధతో పెండింగ్ ప్రాజెక్టుల క్లియరెన్స్ కోసం ప్రయత్నం చేయడం జరుగుతున్నది· 6-9-92న అనాటి ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డిగారు ప్రత్యేకంగా ముందే చెప్పి, నోట్‌ను కూడా పంపించి, అధికారులను తీసుకొనివెళ్లి ప్రధానమంత్రిగారితో క్లియరెన్స్ గురించి డిస్కస్‌చేసిన విషయం కూడా ఈ సందర్భంలో గుర్తుచేస్తున్నాను· తరువాత విజయభాస్కర్ రెడ్డిగారు కూడా ఢిల్లీ వెళ్లినప్పుడు అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలోనూ ప్రధాన మంత్రిగారిని కోరుతూ వచ్చారు· మేము తగు శ్రద్ధ తీసుకొని అవసరమైతే ఒక అధికారిని మొత్తం సమాచారంతో పంపించి సార్ట్‌అవుట్ చేసి అందుకు ప్రయత్నంచేస్తాం· ఆ ప్రయత్నానికి ముందు మీకు కూడా ఏమైనా సమాచారం కావాలంటే, మీరు కూడా ఏమైనా సూచనలు చేస్తామంటే జనవరిలో వీలైనంత త్వరలో ప్రతిపక్ష నాయకులను పిలుస్తాము· అక్కాస్ ది టేబుల్ కూర్చుని మాట్లాడుకొందాం, మీరు సలహాలు ఇవ్వండి· కొన్ని విషయాలలో అభిప్రాయబేధాలు వుండవచ్చునేమో కాని ఈ విషయంలో మాత్రం అభిప్రాయ బేధాలు లేవు· అంధ్రప్రజల అందరి కోరికా సత్వరమే ఈ ప్రాజెక్టులకు క్లియరెన్స్ తెచ్చుకోవాలన్నది కాబట్టి అట్లా చేయాలని మనవిచేస్తున్నాను· అందువల్ల దీనిని ఇంతటితో ముగించి మరొక ప్రశ్నను వేపట్టాలని కోరుతున్నాను·

***Expunged as ordered by the Chair.

శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి:– అధ్యక్షా, పెండింగు ప్రాజెక్టుల విషయంలో బేక్ బెంచెస్‌కు చాలా అన్యాయం జరుగుతున్నది· ప్రశ్న నేను వేశాను, అయితే నాకు వివరికి అవకాశం ఇచ్చారు· అందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను· ఒక కొర్రీకి రిప్లయి ఇస్తే ఇంకో కొర్రీ వేస్తున్నారు అని గౌరవ లీడర్ ఆఫ్ అపోజిషన్ చెప్పారు· కాబట్టి As pointed by the Leader of the House projects which are pending with the Centre, lot of querries are there. To overcome these difficulties, will the Government set up a separate cell in the Irrigation Department to deal with all these difficulties. I want an answer for this.

శ్రీ యం· రఘుమారెడ్డి:– అధ్యక్షా, నేను మా జిల్లాకు సంబంధించిన ఎడమ కాలువ విషయం మాత్రం చెపుతాను· ఇది ఎందుకు చెపుతున్నానంటే మాజీ ముఖ్యమంత్రిగారు నల్లగొండ వారందరితో ఒక మీటింగ్ పెట్టి వరల్డ్ బెండర్స్ పిలిచి తొందరగా చేయిస్తామని చెప్పారు· అప్పుడు అలా చెప్పారు కాబట్టి త్వరలో అవుతుందని అశించాము· కాని ఇప్పుడు ఇచ్చిన రిప్లయిలో As per G.O. Rt. 211 dated 18-3-91 a Sub Committee has to be constituted. It is to hear and review the project. అంటే స్టేట్ లెవల్ టి·ఏ·సి·ని ఏర్పాటుచేశాం, అది రెవ్యూ చేస్తుందని అన్నారు· ఈ జి·ఓ· ఇచ్చింది మూడవ నెలలో అంటే మార్చ్‌లో· కాని గత సమావేశాల సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రిగారు మాతో ఒక మీటింగ్‌పెట్టి గ్లోబల్ టెండర్స్ పిలుస్తాము, ఫీజిబిలిటీ రిపోర్టు తెప్పిస్తామన్నారు· కాని ఇప్పుడేమో కమిటీని ఏర్పాటుచేశాము, అది రెవ్యూ చేస్తుంది అని చెప్పడం హాస్యాస్పదం· సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రి మారడంవల్ల ఏ ముఖ్యమంత్రి ఏమి ప్రామిస్‌చేస్తున్నారో, ఏ ముఖ్యమంత్రి ఏమి చెపుతున్నారో అర్థం కాని పరిస్థితి· స్థానిక ప్రజలకు ఏమీ చెప్పాలో అక్కడినుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మాకు అర్థం కాని పరిస్థితి ఉంది· ఇది గోల్‌మాల్‌గా ఉంది·

మిస్టర్ స్పీకర్:– మనం లెక్చర్ తప్ప ఏమీ చెప్పలేం· We have to hear. That is all. మళ్లీ అది చేయలేదు, ఇది చేయలేదు అంటే ఏం లాభం?

శ్రీ యం· రఘుమారెడ్డి:– ఇప్పుడు చెప్పిన సమాధానం కరెక్టా లేక అనాటి ముఖ్య మంత్రిగారు చెప్పింది కరెక్టా? ఏది కరెక్టో చెప్పాలని కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఈ విషయాల గురించి మాట్లాడేందుకే మీటింగ్ పెడతామన్నారు, అక్కడ చెప్పండి· మళ్లీ ఇక్కడ చెప్పే అవసరం ఏమిటి?

శ్రీ యం· రఘుమారెడ్డి:– గతంలో జనార్థన్‌రెడ్డిగారు ఒక మీటింగ్ పెట్టారు, ఆ మీటింగ్‌కు శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు హాజరయ్యారు· నేను అడిగినదానికి సమాధానం లేదు·

మిస్టర్ స్పీకర్:– మీకు సమాధానం ఎందుకురాదో చెపుతాను· సమాధానం రావాలంటే అందరూ కూర్చోండి· వీటి గురించి చర్చించడానికి ఎప్పుడు మీటింగ్ పెట్టారో సజెషన్ ఇవ్వండని అడిగితే సమాధానం రాలేదు అంటే ఎట్లా?

శ్రీ యం· రఘుమారెడ్డి:– ఇది స్పెసిఫిక్ క్వశ్చన్, దీనికి సమాధానం చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:– ప్రతిదీ స్పెసిఫిక్ అని చెపితే మీరు చేయవలసిన డిస్కషన్స్ పోతాయి· 304 వద్దంటే ఊరుకొండి ·····

శ్రీ యం· రఘుమారెడ్డి:– ఇది స్పెసిఫిక్ క్వశ్చన్, మాజీ ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు· వారిని చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:– వారిని ఎట్లా అడుగుతాను?

Sri Kudipudi Prabhakara Rao:– It is a very big subject. ఫోర్‌లీడర్స్‌తో, అఫిషియల్స్‌తో ఒక సమావేశం ఏర్పాటుచేసి కూలంకషంగా చర్చించడం జరుగుతుంది· There is no question of politics here. మీటింగ్ పెట్టి డిస్కస్ చేయడం మంచిది తప్ప ఇలా క్వశ్చన్ అవర్‌లో అన్ని ప్రాబ్లమ్స్‌కు ఒకేసారి అన్సర్ చెప్పమంటే ఎట్లా?

శ్రీ యం· రఘుమారెడ్డి:– ఆ రోజు ముఖ్యమంత్రిగారు మీటింగ్ పెట్టి, ఆ మీటింగ్‌లో తీసుకొన్న నిర్ణయం గురించి నాకు తెలియదు అంటే ఇక ఎవరిని అడగాలి?

Sri Kudipudi Prabhakara Rao:– I don't have the answer as required by Raghuma Reddy. If you want a specific answer let him put a specific question and I will get it.

5.50 శ్రీ సి· నర్సిరెడ్డి:– ఇది చాలా తీవ్రమైన సమస్య· దీనిని పరిష్కారం చేసుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉంది· ఎంత వరకూ ఇది పరిష్కారం కాదో, అంతవరకూ ఈ రాష్ట్రం బాగుపడే సమస్య ఉత్పన్నం కాదు· కనుక ఇక్కడ హైదరాబాదులో జనవరిలో మీటింగ్ పెడితే సమస్య పరిష్కారం కాదు· సెంట్రల్ గవర్నమెంట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, వారి కోర్టులో పడేసి, క్లియరెన్స్ ఎందుకు ఇవ్వరు అని అడిగే వరకూ ఈ సమస్య పరిష్కారం అయ్యే సమస్య ఉత్పన్నం కాదు· అందుకని ఒక ప్రిన్సిపల్ సెక్రెటరీని ప్రత్యేకంగా ఈ పనికి కేటాయించండి· అది తప్ప మరొకటని అతను చెయ్యరాదు· కేవలం సెంట్రల్ గవర్నమెంట్ వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు సేకరించి, సెంట్రల్ గవర్నమెంట్ ముందు పెట్టే బాధ్యత తీసుకోవాలి· ఏదయినా అవసరమైతే ప్రతిపక్ష నాయకులతో సంప్రదించవచ్చు· ఇంకా అవసరమైతే ముఖ్యమంత్రిగారు ఒక మంత్రిగారికి

పోర్ట్‌ఫోలియో ఇస్తే కూడా తప్పు లేదు. ముఖ్యమంత్రి మారినా ఆ మంత్రి మారకపోతే సమస్య పరిష్కారం అవుతుంది. పట్టుదలతో పరిశీలన చేస్తే తప్ప ఈ సమస్య పరిష్కారానికి అవకాశం లేదు. ఆ ప్రయత్నానికి పూనుకోవాలి.

Sri Kudipudi Prabhakara Rao:- There is already a Committee constituted in the Irrigation Department for project appraisal and environmental appraisal for finalising the project reports for clearance by the Government of India and a Committee under the Chairmanship of Principal Secretary, Irrigation is already functioning. Further at the instance of the Government of India and Planning Commission, State level Technical Advisory Committee are examining unapproved on going projects. The recommendations to the State level Committee are already functioning.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అయితే ఆ ప్రిన్సిపల్ సెక్రెటరీ కమిటీ పని చేయ్యడం లేదని అనుకోవలసి ఉంటుంది. సమస్య ఉన్నది ఉన్నట్లుగానే ఉందంటే కమిటీ పని చెయ్యడం లేదు. ఎందుకు పని చెయ్యడం లేదని మంత్రులు అడగడం లేదు. ఎందుకు సెంట్రల్ గవర్నమెంట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు పంపడం లేదని, రెవ్యూ చేయడం లేదన్న మాట. The efficiency of the Government can be questioned. Committee is there which is not functioning. What are the reasons?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- సెంట్రల్ వాటర్ కమిషన్ వారు అనేక ప్రశ్నలు అడుగుతున్నారు. కాంక్రీట్ పడిందంటారు. ఎన్విరాన్‌మెంట్ గురించి, సబ్‌మర్షన్ గురించి, లిటిగేషన్స్ గురించే అడుగుతున్నారు. చాలా విషయాలున్నాయి. అన్నిటినీ కోఆర్డినేట్ చేసేందుకునే కమిటీ వేయబడింది. ప్రిన్సిపల్ సెక్రెటరీ ఛైర్మన్‌షిప్‌లో ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు ఒకటి అడిగితే ఇంకోటి చెబుతున్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- ఒక్క మాట వినండి. రోశయ్యగారు ఒక మాట చెప్పారు. ఫ్లోర్ లీడర్స్‌తో సీనియర్‌మోస్ట్ టాప్ అడ్మినిస్ట్రేటర్స్‌తో కూర్చుని, మాట్లాడి, ఇరిగేషన్‌కి పవర్ ఆఫ్ పార్టీస్ మాట్లాడుకుని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ముందు పెడతాము అన్నారు. అన్నా కూడా ఇంకా ఎందుకు? వారు అడిగిన అన్ని ప్రశ్నలకూ సమాధానాలు లేవు. ఇది 5 నిమిషాల ప్రశ్న.

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– డేట్ ఇవ్వమనండి· ఎప్పుడు మీటింగ్ పెడతారో ప్రకటించ మనండి·

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, అందరికీ కూడా ప్రాజెక్టులు కావాలనే ఉంది· అక్కరలేదని లేదు కదా? ఇందుకు ఒక సూచన· ఈ ప్రభుత్వం చేతులు కలవాలంటే ఈ సభలో ఒక తీర్మానం పెట్టమనండి· మేము బలపరుస్తాము· ప్రధానమంత్రిగారికి పంపుదాము· అయ్యా, ఇంతవరకూ క్లియరెన్స్ రాలేదు· ప్రాజెక్టులు కావాలి· 2000 ఎ·డి దగ్గరకు వస్తోంది· తరువాత దేశమంతా నాశనం అవుతుందని ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశపెడతాము· క్లియరెన్స్ ఇవ్వమని అడుగుదాము· దీనిపై ఆలోచించమనండి· ప్రభుత్వాన్నీ ఒక తీర్మానం పెట్టమనండి, ఇది తీవ్రమైన సమస్య· కనుక అట్లా చెయ్యడానికి వీలుంటుంది· పెండింగ్ ప్రాజెక్టులన్నిటికి వెంటనే క్లియరెన్స్ ఇవ్వమని అడుగుదాము·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, రామారావుగారు చెప్పారు· రోశయ్యగారు కూడా చెప్పారు· సెంట్రల్ వాటర్ కమీషన్ వారు చాలా ప్రశ్నలు వేస్తున్నారు· చాలా డిపార్ట్‌మెంట్స్ ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి·····

శ్రీ ఎన్·టి· రామారావు:– ఇన్ని సంవత్సరాల పెండింగ్ ఉందని అన్ రికార్డ్ తెలుపుదాము· తప్పేముంది? రెజల్యూషన్ పాస్ చేస్తే తప్పు లేదు కదా? మీ చేతులు బలపరుస్తాము అంటున్నాము· తప్పేమిటి?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– రామారావుగారు వాస్తవ విషయాలు గమనించాలి· 1500 ఎకరాలు మునిగితే దానికి ప్రత్యామ్నాయంగా ఫారెస్ట్ ల్యాండ్ కావాలంటున్నారు· 10 వేల ఎకరాల వ్యవసాయ భూమి మునిగితే అంతా కావాలి అంటారు· పుట్టలు పోయిన వారికి మట్టి కల్పించాలి అంటారు· చాలా ఉన్నాయి· టైం పడుతుంది· ప్రతిపక్ష నాయకులు, మేము, సభానాయకులు కూర్చుని మాట్లాడుకున్న తరువాత రిపోర్టు తయారు చేసి కేంద్ర ప్రభుత్వం ముందు పెడదాము·

శ్రీ ఎన్·టి· రామారావు:– ఆనాడు ముఖ్యమంత్రిగా ఉండగా నేను నోట్ ఇచ్చాను కూడా·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు కూడా ప్రయత్నం చేస్తున్నారు· జరుగుతూనే ఉంది ప్రయత్నం·

శ్రీ ఎన్·టి· రామారావు:– ప్రధాన మంత్రిగారికి అప్పీల్ చేయండి· తప్పా? 2000 ఎ·డి· దగ్గరకు వస్తోంది· తీర్మానం పెట్టమనండి· గౌరవం దక్కుతుంది·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– సభానాయకులు వాగ్దానం చేశారు కదా? అంతకంటే ఏం కావాలి?

శ్రీ ఎన్·టి· రామారావు:– తెలుగు జాతి గౌరవం కోసం చేద్దాము· తీర్మానం పెట్ట మనండి· ఆనాడు తెలుగు ప్రజల యొక్క అభివృద్ధికి గాను మేము పోటీకి పెట్టలేదు· కనీసం తీర్మానం ఇప్పుడు పెట్టలేరా?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– రోశయ్యగారు త్వరలోనే మీటింగ్ కన్వీన్ చేస్తా మన్నారు· దానిలో పాల్గొని సలహాలు ఇవ్వండి·

శ్రీ కె· విద్యాధరరావు (చింతలపూడి):– సంతోషమేనండీ· ఒక రిజల్యూషన్ పెట్ట డానికేమిటి అభ్యంతరం?

మిస్టర్ స్పీకర్:– అందరినీ కూర్చోబెట్టుకుని మాట్లాడుతామన్న తరువాత రెజల్యూషన్‌కు ఎందుకు డిమాండ్ చెయ్యడం? రామారావుగారు సూచన చేశారు· వారు మీటింగ్ అన్నారు· అన్న తరువాత ఇంకా ఎందుకు? రోశయ్యగారు జనవరిలో మీటింగ్ ఎప్పుడు పెడతారో డేట్ చెప్పండి·

డా·టి· రాజేశ్వరరావు:– మా అభిప్రాయం కూడా ఒక్కసారి వినండి అధ్యక్షా· ఇందిరాగాంధీగారు ప్రధానిగా ఉండగా ఇందిరాగాంధీ కెనాల్‌కు రు· 400 కోట్లు కేంద్రం ఇచ్చింది· ఈ ప్రభుత్వం ప్రధానిని అడగలేదా? రు· 11 వేల కోట్లు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కావాలి· అల్ పార్టీ మీటింగ్ పెట్టి, ఒక డెలిగేషన్‌ను ప్రధానమంత్రిగారి వద్దకు తీసుకువెడితే, ఇంప్రెస్ చేస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు· ప్రతిపక్షాల వారిని కూడా అధికార పార్టీ వారితో పాటు తీసుకువెళ్లాలి· ఢిల్లీకి డెలిగేషన్ వెళ్లాలి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– విషయం అది కాదు· మీటింగ్ పిలుస్తాము అన్నారు· 10·00
ఫిలవమనండి· ఫిలిచిన తరువాత డెలిగేషన్ తీసుకోవడం సరే· ఈలోగా శ్రీశైలం ఎడమ ఉ·
కాలువకు టన్నెల్ పడుతుందా లేదా అన్న పరిశీలన కొరకు గ్లోబల్ టెండర్ పిలుస్తాము అన్నారు· పిలిచాము అన్నారు· అసలు పడుతుందో లేదో తెలియకుండా నొరంగం కావాలనేది ఉంటుంది కనుక ఎందుకు గ్లోబల్ టెండర్ ఆగింది? పడుతుందా, లేదా అనేది టెండర్ పిలిచారు· చాలా కాలం గడిచింది· ఎవరు వచ్చారు? ఏమి జరిగింది అన్న దానికి మీ సమాచారం లేకుండా అన్ని మీటింగులో తేలుతాయంటే అసలు పిలిచారా లేదా అన్నది కూడా ఆ మీటింగులో తేలుతుందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– 1983లో తెలుగుగంగ ప్రాజెక్టు ఖరీదు రు· 650 కోట్లు· ఇప్పుడు రు· 1500 కోట్లు· ఎక్స్‌టర్నల్ అసిస్టెన్సు రావాలంటే

సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్సు ఇవ్వాలి· తెలుగుగంగ ప్రాజెక్టు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ఒక దానికి 29 టి·ఎం·సి· మరొక దానికి 30 టి·ఎం·సి· క్లియరెన్సు తేవడానికి మనం బ్రతికి ఉన్నంత కాలం ఈ రెండూ కూడా కావు· ఇదిరు· 2000 కోట్లకు పోతుంది· ఇప్పుడు రు· 1500 కోట్లకు వచ్చింది· అందుకని ఏ రూపంలో ప్లాడ్రో లాజికల్ క్లియరెన్సు తెస్తారు? వాటీజ్ ది స్టాండ్ ఆఫ్ అవర్ గవర్నమెంట్ నౌ? అప్పర్ కృష్ణా పేరుతో కర్నాటకలో 250 టి·ఎం·సి·లు అధికంగా కృష్ణా వాటర్ వాడుకుంటూ ప్రాజెక్టు నిర్మిస్తూ పోతున్నారు· దీనిని మన రాష్ట్ర ప్రభుత్వం అబ్జెక్టు చేయాలి కదా? వారు సబ్‌మర్షన్, కాంటూర్ బండింగ్ వగైరాలన్ని చెబుతున్నారు· ఒరిజనల్ ప్రాజెక్టు రిపోర్టులోనే ఎందుకు పంపలేదు? వాళ్లు మళ్లీ మళ్లీ కొర్రి వేయవలసిన అవసరం ఏముంది? ఒరిజినల్ ప్రాజెక్టు రిపోర్టు పంపక ముందే ఇంజనీర్లకు తెలియదా?

శ్రీ ఎం· నర్సింహులు:– మేము కూడా మాట్లాడాలి కదా సర్?

మిస్టర్ స్పీకర్:– నేను ఎందుకు వద్దు అంటాను? ఇండిపెండెంట్ నుంచీ మాట్లాడిన వాళ్లు మాట్లాడినట్లు కాదు కదా? 11 మంది మాట్లాడితే మాట్లాడినట్లు· మీరు మొత్తం మాట్లాడాలి· మీరు తప్ప ఎవరు మాట్లాడేది? మాట్లాడండి· నాకేమీ అభ్యంతరం లేదు· కానీ టైం లూజ్ చేసుకుంటున్నారు· అది ఆలోచించుకోండి·

శ్రీ ఎం· నర్సింహులు:– ఇవ్వాళ ప్రజలకు సమస్య పరిష్కారం కావాలి· చర్చ ముఖ్యం కాదు· కానీ ఒక్క విషయం సెంట్రల్ గవర్నమెంటులో కాంగ్రెసు ప్రభుత్వమే ఉంది· స్టేట్‌లో ఉన్నదీ కాంగ్రెసు ప్రభుత్వమే· రీజినల్ పార్టీగా ఉన్నటువంటి ఒక ప్రాంతీయ పార్టీగా ఉండి రెండు ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అనుమతి కోసం స్టార్ట్ చేసిన ప్రాజెక్టులను ఈనాడు మీరు రెండు ప్రభుత్వాలు దగ్గర పెట్టుకుని మీరు కంప్లయింట్ చేయడం అంటే పిగ్గుచేటు కాదా? సిగ్గుచేటు కాదా అని అడుగుతున్నాను· నల్గొండ జిల్లా ప్రజలు ఇక్కడి వరకూ నడిచి వచ్చి ముఖ్యమంత్రిగారికి చెప్పుకున్నారు· అంతేకాకుండా రాఘవరెడ్డిగారు చెప్పినట్లు గ్లోబల్ టెండర్స్ పిలుస్తామన్నారు· గ్లోబల్ ఎక్కడికి పోయింది? స్టేట్ ఎక్కడికి పోయింది అర్థం కావడం లేదు· ఈ ప్రాజెక్టులన్ని కూడా అసలు ఈ ప్రభుత్వానికి కంప్లీట్ చేయాలనే ఉద్దేశం లేదు· మీకున్న ఇంటర్నల్ సమస్యలే పరిష్కారం కావడం లేదు· ఈ ప్రాజెక్టులు ఎక్కడ సాల్వ్ అవుతాయి?

మిస్టర్ స్పీకర్:– దానివి గురించి మిమ్మలను అడగమనలేదు· డేట్ కొరకు మీరు అడగండి·

శ్రీ ఎం· నర్సింహులు:– అందుకని ఈ సభలో రిజల్యూషన్ పాస్ చేస్తే తప్పు ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– దటీజ్ నాట్ నెససరీ· దట్ హేజ్ బీన్ డిస్కస్డ్·

శ్రీ ఎం· నర్సింహులు:– ప్రధానమంత్రిగారు మన వారే ఉన్నారు· ఇది సాధించుకోవలసిన అవసరం ఉన్నదా, లేదా?

మిస్టర్ స్పీకర్:– అది మీరు అడిగారు· ఇక కూర్చోండి· క్వొం వేస్ట్ చేయకండి·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అన్ని విషయాలకు ఈ క్వశ్చన్‌లోనే సమాధానం చెప్పమంటే సాధ్యం కాదు·

మిస్టర్ స్పీకర్:– దానిని గురించి కాదు· డెట్ ఎవరు చెబుతారు? రాఘవరెడ్డిగారు అడిగిన శ్రీశైలం కాలువ గురించి అడిగారు· దానిని గురించి చెప్పండి·

(అంతరాయం)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఎడమకాలువ మీద నీరంగం పడుతుందా, లేదా అని గ్లోబల్ టెండర్ పిలిచామన్నారు· పిలిచారా, లేదా?

శ్రీ ఎం· వేంకటేశ్వరరావు:– అన్యాయం సర్· మాకు కూడా అవకాశం ఇవ్వాలి·

మిస్టర్ స్పీకర్:– అన్యాయం, న్యాయం మీకు తెల్సే అడగకపోదురు· కూర్చోండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– విషయం ఏమంటే సర్· శ్రీశైలం ఎడమకాలువ విషయంలో నీరంగం పడుతుందా, లేదా అన్న పరిశీలన కోరకు గ్లోబల్ టెండర్ పిలిచామని ఇదివరకు చెప్పారు· గ్లోబల్ టెండర్‌కు క్వొం ఇచ్చింది అయిపోయింది· పిలిచారా? ఎవరికయినా ఇచ్చారా? ఎవరికి ఇచ్చారు? అసలు పడుతుందో లేదో తెలియకుండా ఈ ప్యాకెక్టు వోయే విషయం ఎట్లా వస్తుందని అడుగుతున్నాను·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– రాఘవరెడ్డిగారు అడిగిన దానికి ఒక నిముషంలో చెబుతాను· ఈ లోపు నర్సింలుగారు అడిగిన దానికి చెబుతాను· గత ప్రభుత్వం రెండు ప్యాకెక్టులకు ప్యాంతీయ పార్టీ అయినప్పటికీ క్లియరెన్సు తీసుకువచ్చింది అన్నారు·

(అంతరాయం)

ప్లీజ్ హియర్ మి·

మిస్టర్ స్పీకర్:– వారు సజెషన్ ఇచ్చే విధంగా అన్నారు· సమాధానం అడగలేదు· డేట్ ఎప్పుడు పెడతారు? ఆ డేట్‌లో అందరూ కలసి మాట్లాడతాము అన్నారు· వారు సజెషన్ ఇచ్చారు తీర్మానం చేయడానికి·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– కేంద్ర ప్రభుత్వంలోనూ, ఇక్కడ కాంగ్రెసు ప్రభుత్వం ఉంది· అయినా ఏమీ చేయలేకపోయామన్నారు· ఈ ప్రభుత్వం కాంగ్రెసు ప్రభుత్వమే అయినా – Action was taken by the Government. Three Medium Projects were accepted by Government of India.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు ఈ సమాధానానికి అడగలేదు· మిమ్ములను· డేట్ కొరకు అడుగుతున్నారు· లీడరాఫ్ ది హౌస్ చెబుతారు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అపహాస్యం చేస్తున్నారు· ఐ యామ్ టెల్లింగ్ యు· ఇప్పటికి మూడు సంవత్సరాలయింది వచ్చి· ఏం చేశారు?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అది కాదు సర్· రాఘవరెడ్డిగారు మాట్లాడారు· ఇతర సభ్యులకు కూడా నేను సమాధానం చెప్పవలసి ఉంది· మేము సమాధానం చెబితే మీకు ఇష్టం ఉండదు·

(అంతరాయం)

I am not yielding to you. I am sorry.

మిస్టర్ స్పీకర్:– ప్రభాకర్‌గారూ కూర్చోండి· నేను అప్పుడే చెప్పాను· డేట్ చెప్పమనీ· మీరు ఇంకొకటి చెబుతున్నారు·

(అంతరాయం)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ అల్‌రెడీ అప్రూవ్ అయింది· యాక్షన్ ఈజ్ బీయింగ్ టేకనప్·

మిస్టర్ స్పీకర్:– జనవరిలో ఎప్పుడయినా పెడతామని డేట్ చెప్పండి· అది చెబితే సరిపోతుంది·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– యాక్సెప్ట్ చేయడం జరిగింది· The issue of hydrological clearance of Telugu Ganga is with the C.W.C. It is at a sensitive stage. The State Government is .....

మిస్టర్ స్పీకర్:– Who wanted that answer now? మీరు ఇప్పుడు ఆన్సర్ దేనికొరకు చెబుతున్నారు? మీటింగు జనవరి మధ్యలో పెట్టడానికి చెప్పండి· అది ఎవరూ అడగలేదు·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– నర్సింహులుగారు అడిగారు· రాఘవరెడ్డిగారు సమాధానం చెప్పమన్నారు· నాయుడుగారు లేవి ఇంకోటి అన్నారు·

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ దీనిని పొడిగించి డిస్కషన్‌కు పోవద్దు·

శ్రీ కె. రోశయ్య:– క్వశ్చన్ అవర్‌లో ఇప్పటికిప్పుడు ప్రతి విషయాన్ని సాల్వ్ 10.10 చెయ్యడం సాధ్యం కాదు. ముఖ్యమంత్రిగారు లేరు. ఢిల్లీలో ఉన్నారు. వారితో మాట్లాడి ఉ. డేట్ ఫిక్స్ చెయ్యాలి.

(ఇంటరప్షన్స్)

ఇదే పద్ధతయితే నేను ఇప్పుడు డేట్ గురించి చెప్పలేను.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, ఒక్క విషయం.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, తమరు క్వశ్చన్ అవర్‌ను క్వశ్చన్ అవర్‌గానే నడపమని నా ప్రార్థన. అటువంటి వాతావరణం లేకపోతే మీరేం చెయ్యాలో అది చెయ్యండి. డేట్ చెప్పమన్నారు. చెబుదామని నా ఆలోచన. ముఖ్యమంత్రిగారు లేరు వారితో మాట్లాడి కన్వీనియెంట్ డేట్ మూని చెబుతాను అంటే, ముఖ్యమంత్రి ఎట్లా వెళ్లారు, ఏమిటి అంటూ వెనక రన్నింగ్ కామెంట్రీ చేయడమేమిటి? తరువాతి ప్రశ్న తీసుకోమని చెబుతున్నాను. క్వశ్చన్ అవర్‌ను మీరు క్వశ్చన్ అవర్‌గా చేపట్టాలి. రామారావుగారు సందర్భంగా, ఎంతో గౌరవంగా చెప్పారు. వారి నుంచి వివరాలను వినాలనే అనుకుంటాను. కానీ అది క్వశ్చన్ అవర్‌లోనే? వారు ప్రశ్న వేయాలి, మంత్రి సమాధానం చెప్పాలి, ఉప ప్రశ్న అడగాలి, మంత్రి చెప్పాలి. అసక్తికరమైన ఉపన్యాయం మరొక సమయంలో చెప్పమనండి. వారిని సమయం కల్పించుకుని హౌస్‌కు రమ్మనండి. సలహాలు చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

వెనుక ఉన్న చంద్రబాబునాయుడుగారు ఇందాక ఆయన మీద చేతులు ఉపుతుంటే, ఈయన ఆయన మీద చేతులూపడం, ఇది సబబు కాదు.....

మిస్టర్ స్పీకర్:– డేట్ చెప్పమంటే, సమాధానాలు చెప్పి ఇరుక్కున్నారు. స్పీకర్‌గా ఎట్లా కండక్ట్ చెయ్యాలో మీరు ప్రార్థించే అవసరం లేదు. నేను నా బాధ్యతను నిర్వర్తిస్తున్నాను.

Sri K. Rosaiah:- We are all concerned about it. We are serious and we want to hold the meeting at the earliest but the date and time I have to fix in consultation with the Chief Minister. ఆయన లేకుండా ప్రభాకరరావుగారిని మీటింగ్ పెట్టమంటే రేపు ఉదయం గం. 9.00 కే పెడతాము. అది చాలదు కదా? ముఖ్యమంత్రిగారు లేరు. వారితో మాట్లాడి చెబుతాను. దీనిని ఇంతటితో ముగించి తరువాత ప్రశ్న తీసుకోండి.

శ్రీ ఎన్.టి. రామారావు:– నేను ఏది మాట్లాడినా మీ అనుమతితోనే మాట్లాడుతున్నాను అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– చెప్పనివ్వండి· స్పీచ్ అయితే అపుతాను కదా? రామారావుగారు నో స్పీచ్·

Sri N.T. Rama Rao:- From the ruling benches the Hon'ble Minister is dictating terms. On this problem of water supply we are waling out. తెలుగు ప్రధాని ఉన్నారు· తెలుగు వారిని గౌరవించాలి· ఇది అందరికీ సంబంధించిన సమస్య· దీని మీద తీర్మానం పెట్టాలని అడిగాము· అందరూ భాగస్వులే· ప్రజా సమస్యల విషయంలో ఏ మాత్రం పట్టించుకోవడం లేదు· పార్టీ పద్ధతులు ఆచరిస్తున్నారు· ఇందుకు నిరసనగా మా పార్టీ వాకవుట్ చేస్తుంది·

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు వాకవుట్ చేశారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· రోశయ్య:– చెయ్యమనండి· పని ఉన్నంత వరకు పనులు మానుకోమనండి·

గోదావరి వరదకట్టలకు గండ్లు

57–

*6805–శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఉద్ధృతమైన నీటి ప్రవాహంవల్ల గోదావరి వరదకట్టలకు గండ్లు పడుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని నివారించుటకు తీసుకున్న చర్యలెవ్వి?

ముఖ్యమంత్రి తరపున పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ డి·కె· సమరసింహారెడ్డి):– (అ, ఆ) వాస్తవంగా 1991, 1992 సంవత్సరాల కాలంలో రూ· 4·04 కోట్ల అంచనా వ్యయంతో 100 కిలోమీటర్ల వొడవున గండ్లుపడే అవకాశంవున్న 100 రీచ్‌లను పటిష్ట పరిచే నిమిత్తం పనులను చేపట్టి, ప్రాధాన్యతా ప్రాతిపదికపై పూర్తిచేయడం జరిగింది· దీనికి అదనంగా వరదగట్లను కాపాడేందుకు కట్టుదిట్టమైన కాపలా ఏర్పాట్లు చేసి, వరదలు సంభవించిన సమయంలో గండ్లు పడగల అవకాశమున్నచోట్ల ఇసుక బస్తాలతో వరదగట్లను పటిష్టపరచడానికి కూడా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగింది· అక్కడక్కడ కొద్దిగా గట్టు విరిగిపడిన సందర్భాలలో వాటికి మరమ్మత్తులు చేయడం జరిగింది· అంతేగాని, వరదగట్లకు ఎటువంటి గండ్లు పడలేదు·

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న అడిగిన గౌరవ సభ్యుడు సభలో లేరు కనుక నో సప్లిమెంటరీస్· క్వశ్చన్ నెం· 7459–ఎల్·

(ఈ దశలో వాకవుట్ చేసిన తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభలోకి ప్రవేశించారు)

శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, 57 ప్రశ్నకు సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండి. అది ఇంపార్టెన్స్ ఉన్న క్వశ్చన్.

మిస్టర్ స్పీకర్:– సమయం అయిపోయిన తరువాత అడిగితే ఇవ్వాలని లేదు. రూల్స్ ప్రకారం పోతున్నాము.

శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు:– మేము వాకవుట్ చేసినప్పుడు ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:– నో, ఇంకలేదు. లేకపోతే నేను అడ్జర్న్ చేసి పోతాను. దయచేసి కూర్చోండి.

ఒంగోలు జిల్లాలో బీల్లు కలెక్టర్ల నియామకం

58–

*7459–(ఎల్)–సర్వశ్రీ గాదె వెంకటరెడ్డి (దుగ్గిరాల) యం. మహీధర్‌రెడ్డి (కందుకూరు), కె.పి. కొండారెడ్డి (మార్కాపురు), డి. ముకుందరెడ్డి:– పంచాయతీ రాజ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నూరుమంది బీల్లు కలెక్టర్లను 40 మంది యితర ఉద్యోగులను అక్రమంగా ఉద్యోగాలలో నియమించినందుకుగాను, అప్పటి డి.పి.ఓ.కు, మరొక 6 గురు ఉద్యోగులకు వ్యతిరేకంగా ప్రకాశంజిల్లా కలెక్టరు 1988వ సంవత్సరములో ఒక నివేదికను సమర్పించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– (అ) జిల్లా పంచాయతీ అధికారిగా పని చేస్తూ వుండి, ఇప్పుడు రిటైరయిన శ్రీ కె. అరుణ్ 18–10–1985 నుండి 8–8–1989 వరకు గల కాలంలో, గ్రామ పంచాయతీలలోని 55 మంది ఉద్యోగులకు వర్తించే విధంగా పార్ట్ టైం ఉద్యోగులను మార్పు చేయడం, క్లర్కు–కం–బీల్లు కలెక్టర్ల పదవులను అప్‌గ్రేడు చేయడం, స్వీపర్లు మొదలైన వారిని నియమించడంవంటి విషయాలలో కొన్ని తీవ్రమైన అవకతవకలకు పాల్పడినందుకుగాను, ఆయనకు, మరో ఆరుగురు విస్తరణ అధికారులకు (పంచాయతీలు) వ్యతిరేకంగా ప్రకాశం జిల్లా కలెక్టరు 6–3–91 తేదీన తమ విచారణ నివేదికను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనరుకు సమర్పించారు.

(ఆ) విచారణ నివేదిక ఆధారంగాను, రుజువయిన ఆరోపణల తీవ్రత దృష్ట్యాను, రిట్నైరయిన జిల్లా పంచాయతీ అధికారికి వచ్చే ఫించనులో 25 శాతాన్ని తగ్గించివేయాలని తాత్కాలికంగా నిర్ణయించడమయింది· తదుపరి చర్య కొనసాగుతున్నది· ఆ అధికారి విషయంలో పింఛను, గ్రాట్యూటీ చెల్లింపును కూడా నిలిపి వేయడమయింది· పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనరు, అయిదుగురు విస్తరణ అధికార్లను (పంచాయతీలు) ఇతర కేంద్రాలకు బదిలిచేసి, వారిపై క్రమశిక్షణా చర్య తీసుకున్నారు· అదవ విస్తరణ అధికారి తన సర్వీసు నుంచి రిట్నైరు అయ్యారు· అయన విషయంలో 1980, ఆంధ్రప్రదేశ్ సవరించిన పింఛను నియమావళిలోని 9(2) (ఎ) నియమం క్రింద శాశ్వత డిస్క్వాలిఫికేషన్లను విధించడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది· గ్రామ పంచాయతీలకు తదుపరి నష్టాలు కలుగకుండా చూడడానికి వీలుగా, నియమావళిని, ప్రభుత్వ స్థాయీ ఉత్తరువులను ఉల్లంఘించి, మాజీ జిల్లా పంచాయతీ అధికారి జారీచేసిన ఈ అవకతవక ఉత్తరువులన్నిటిని రద్దు పరచవలసిందిగాను, ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునలులో దాఖలయిన కేసులను పరిష్కారమయ్యేటట్లు చూడవలసిందిగాను, ప్రస్తుత జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేయడమయింది·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– గ్రామ పంచాయతీలలో రిక్రూట్‌మెంట్‌కు డిస్క్వాలిఫికేషన్ సెలెక్షన్ కమిటీ ఉంటుంది· అది కలెక్టర్ అమోదం పొందాలి· అమోదంతో సంబంధం లేకుండా, ఎస్·సి·, ఎస్·టి· ల రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తింపచేయకుండా చాలా ఉద్యోగాలు 1983 నుంచీ భర్తీ చేస్తున్నారు· ఒకే రోజున 1983 మరియు 85లో చేసినవి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో ఆర్డర్స్ ఇచ్చారు· చాలా ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి· కలెక్టరు అమోదం లేదు· పొందవలసి ఉన్నా పొందలేదు· అప్పుడున్న కలెక్టరు శాస్త్రిగారు ఒక నివేదిక ఇచ్చారు· అరుగురిని సస్పెండ్ చెయ్యాలంటే చర్య తీసుకోకుండా ఎంక్వయిరీ ఆఫీసరును వేశారు· పనిష్‌మంట్ ఏమంటే 25 శాతం పెన్షనరీ బెనిఫిట్స్ కట్ చేయమన్నారు· It is not a question of promotion. They have filled all these posts in one day. It is big racket running to several lakhs of rupees in all these appointments. We require a House Committee to be appointed. Number of irregularities are there. Enquiry was not properly conducted. We request the Government to appoint a House Committee to go into the irregularities of these affairs. What the Government will say in this regard?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– నేను ముందే సమాధానం చెప్పాను· ఇందులో చాలా ఇర్రెగ్యులారిటీస్ జరిగిన మాట వాస్తవం· దాదాపు 51 ఛార్జెస్‌తో అధికారిపై ఎంక్వయిరీ జరిపిన మాట వాస్తవమే· అధ్యక్షా, ఈ ఎంక్వయిరీ జరిగిన దరిమిలా ఇంకా ఫైనల్ కంక్లూజన్‌కు రాక ముందే 25 పర్సెంట్ పెన్షన్ క్రింద రిట్నైర్ అయిపోతున్నారు కాబట్టి నిలుపుదల చేయడం జరిగింది· పూర్తిగా విచారణ అయిన పిదప చట్ట ప్రకారంగా ఏమి చర్య తీసుకోవడానికి అవకాశం ఉంటుందో అది జరుగుతుంది· హౌస్ కమిటీ వేయవలసిన అవశ్యకత లేదు· సమస్య తీవ్రంగా ఉందని ఒప్పుకుంటాను· తీవ్రతను బట్టి ప్రభుత్వం

చర్య తీసుకుంటుంది. 1985–89 మధ్య ఒక క్రమ పద్ధతిలో జరిపిన వ్యవహారం కాబట్టి ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించిందని గౌరవ సభ్యులతో మనవిచేస్తున్నాను. దీనిలో ఎవరినీ క్షమించే ప్రస్తక్తి ఉత్పన్నం కాదు. తీవ్రాతి తీవ్రమయింది. ఎట్టి పరిస్థితిలోనూ ప్రభుత్వం వెనక్కు పోదని గౌరవ సభ్యులతో మనవిచేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా,....

మిస్టర్ స్పీకర్:– 9.30 తరువాత అవకాశం లేదు. మీకు తెలుసు. కూర్చోండి.

(అంతరాయం)

నేను ఇవ్వలేదు. భీఫ్ పిప్‌గారూ మీరు చెప్పండి. సభ్యులకు కూర్చోబెట్టండి.

(అంతరాయం)

ఐ కాంట్ హెల్ప్. ఇట్ ఇజ్ నాట్ లుక్ స్మాస్. మీకు తెలియకుంటే నేర్చుకోండి అ అలు దిద్దుకుని రండి.

సంస్కృత "విజ్ఞాన సర్వస్వం" ముద్రణ

59–

*1938–సర్వశ్రీ సి. వితల్‌రెడ్డి, ఎం. ఓంకార్ (నర్సంపేట), ఎస్. రాఘవ రెడ్డి:– ప్రాథమిక, సెంకటరీ విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) దాదాపు 170 సంపుటాలతో, వ్రాతలో లక్షల పేజీలలోనున్న సంస్కృత భాషలోని విజ్ఞాన సర్వస్వం, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము మరియు పరిశోధనా సంస్థవద్ద గత ఐదు సంవత్సరాలుగా ప్రచురణ కాకుండా మృధాగా పడి ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఉర్దూ, పారశీక, అరబిక్ భాషలలోను దాదాపు 3000 లిఖిత గంథాలను కూడా ప్రచురించుటలేదను విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకుగల కారణములెవ్వి, వాటి ప్రచురణకై తలపెట్టిన చర్య ఏమి?

ప్రాథమిక, సెంకటరీ విద్యాశాఖామంత్రి (డాక్టర్ పి.వి. రంగారావు):– (అ) అవునండీ. 159 కట్టలతో కూడిన "లఘు శబ్దార్థ సర్వస్వం" అనే సంస్కృత భాషలోవున్న విజ్ఞాన సర్వస్వం 1977 నుండి ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, పరిశోధన సంస్థ వద్ద వుంది. ఇది మృధాగా పడివున్నదనటం వాస్తవం కాదు. 33,320 శ్లోకాలతో కూడిన 12 కట్టలను సక్రమంగా తిరిగి వ్రాయటం పూర్తయింది. మిగిలిన పని కొనసాగుతున్నది.

(ఆ) ఉర్దూ, అరబిక్, పర్షియన్ భాషలలో 16,926 వ్రాతప్రతులు వున్నాయి· ఈ 16,926 వ్రాత ప్రతులలో 176 వ్రాతప్రతులను శాఖ, ఇతరులు ప్రచురించారు· అయితే వాటినన్నింటిని ప్రచురించవలసిన అవసరంలేదు· ఈ పరిశోధనా సామాగ్రినంతటిని భద్రపరిచే సాంకేతిక పద్ధతుల ద్వారా పరిరక్షించి స్కాలర్లకు అందుబాటులో వుంచుతారు·

(ఇ) ఇది అంతా శ్రమతో కూడివుండి నెమ్మదిగా జరిగే కార్యవిధానం· సాధ్యమైనంత తొందరగా పనిని పూర్తిచేయటానికి అదనపు పర్యలు తీసుకోవటం జరుగుతుంది·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, నాకు ఎక్కువ అవకాశం లేదు కనుక 4 ఉప ప్రశ్నలు వేస్తాను· ఈ సంస్థలో చాలా ప్రాముఖ్యమూ అవకతవకలూ, అన్యాయాలూ ఎన్నో కావాలో అన్నీ ఉన్నాయి· వాటిని తొలగించాలంటే దీనికి స్వతంత్రంగా వేరే ఒక డైరెక్టర్ అనేది ఉండాలి· అలా కాక ఇతరులకు అడిషనల్ ఇన్‌ఛార్జ్ ఇవ్వడం మూలంగా దీనిపై సరయిన చెక్ ఉండడం లేదు కనుక స్వతంత్ర డైరెక్టర్‌ను వెంటనే అపాయింట్ చేస్తారా? సంస్కృతం, హిందీ, ఉర్దూ, అరబిక్ పర్షియన్ భాషలలో వాళ్ల భాషాపండితులున్నారు· వీళ్లకు మామూలుగా కాలేజీలో కనుక లెక్చరర్, ప్రొఫెసర్ హోదా కలిగిన వాళ్లు అంత విజ్ఞానం ఉంది· సర్వీస్ ఉంది· కానీ వాళ్లకున్న స్కేల్స్ మామూలు భాషా పండితుల కింద వేర్పినందువల్ల వాళ్లకు. న్యాయం జరగడం లేదు· ఈ విషయంలో ప్రభుత్వం వారికి జరిగిన అన్యాయాన్ని తొలగించాలి· తొలగిస్తారా? వివిధ భాషా పండితులలో ఈ ప్రాచ్య లిఖిత గ్రంథాలు విషయాల్లో సరిగా అజమాయిషీ చేయడానికి, అభివృద్ధి చేయడానికి ఉర్దూ, అరబిక్ భాషలకు సంబంధించి కూడా ఇతర దేశాల నుంచీ అనేక పరిశోధకులు వస్తున్నారు· వాటిని ప్రింట్ చేయడానికి కావలసిన డబ్బు ఇస్తామంటున్నారు· వర్క్‌లోడుని బట్టి అసిస్టెంటు డైరెక్టర్స్ ఒకరో, ఇద్దరో వివిధ భాషలకు ఉండడం అవసరం· అది చేస్తారా? స్టాఫ్ అక్కడున్నప్పుడు సరయిన చెకప్ ఉంటుంది· ఇదివరకు దీనిలో జరుగుతున్న అవకతవకలుపై అనేక కంప్లయింట్స్ ఇచ్చాము· ఇంతవరకూ విచారణ జరగ లేదు· ఇప్పుడయినా జరుపుతారా?

డాక్టర్ పి·వి· రంగారావు:– అధ్యక్షా, మన ప్రాచీన సంస్కృతికి ప్రతిబింబ భూషితమయిన ప్రాచీన గ్రంథ పరిశోధన సంస్థను .....

శ్రీ ఎం· వెంకటేశ్వరరావు:– ఈ భాష అంతా ఎందుకు సర్?

మిస్టర్ స్పీకర్:– అనాటికి, ఈనాటికి భేదం చెప్పకుండా ఉంటే ప్రాచీనం సంగతి మీకు ఎట్లా తెలుస్తుంది? అందుకని చెబుతున్నారు·

డాక్టర్ పి·వి· రంగారావు:– మా భాష మీకు అర్థం కాదు· ప్రతిపక్ష నాయకులు రామారావుగారికి అర్థం అవుతుంది·

శ్రీ టి· సీతారాం:– మీ భాష మాకసలు అర్థం కాదు·

డాక్టర్ పి·వి· రంగారావు:– శుభం· మీకసలే అర్థం కాదు· మీకు అరవడం అర్థమవుతుంది కనుక భాష ఏమీ అర్థం అవుతుందీ? అధ్యక్షా, నేను జవాబు చెబుతున్నాను· మరొకరు మధ్యలో టోక్యం కలుగజేసుకోవడం న్యాయం కాదు· ఈ ప్రాచీన గ్రంథాలలో తాళపత్ర గ్రంథాలలో లిఖితమైన విజ్ఞానాన్ని ప్రపంచానికి అందించడానికి, పరిశోధకులను అందించడానికి·····

(అంతరాయం)

ప్రతిపక్ష నాయకులు చాలా చక్కని ప్రశ్న వేశారు· నిజానికి ఈ పరవస్తువెంకట రంగనాథాచార్య 4 లక్షల పేజీలతో బహుశా మొట్టమొదటిసారిగా ఈ సంస్కృత భాషలోని పదాలన్నిటిని క్రోడీకరించి చాలా అత్యుత్తమమయిన లఘు శబ్దార్థ సర్వస్వం అనే ఉద్గ్రంథాన్ని ····

మిస్టర్ స్పీకర్:– ఈ 4 ప్రశ్నలు అడిగి ఓంకార్‌గారు తప్పు చేసారు·

డాక్టర్ పి·వి· రంగారావు:– ఆగండి· మీరు వినక తప్పదు· వారు ప్రశ్న వేయకపోతే నిజానిజాలు మా దృష్టికి రాకపోయేవి· కొన్నిసార్లు ప్రతిపక్షనాయకుల ప్రశ్నలు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తాయి· అందువల్ల ప్రశ్న వేసిన ప్రతిపక్ష నాయకులను అభినందిస్తున్నాను· ఇది నా ధర్మం· బహుశా ఎవరూ అభినందించలేదు ఇప్పటి దాకా· నిజమే చాలా ఆశ్చర్యకరమయినది ఏమంటే 4 లక్షల పేజీలు ఉన్న ఈ గ్రంథాన్ని, తాళ పత్ర గ్రంథాలు అందులో ఉన్నాయి· వీటిని ప్రచురించడానికి అధునిక సాంకేతిక పరికరాలతో పూర్తి చేయమని ఆదేశించడం జరిగింది· ఒక ఫుల్‌టైం డైరెక్టర్ లేకపోవడం చాలా ఆశ్చర్యకరం· అవసరంగా భావిస్తున్నాను మొన్నటిదాకా ఉండే ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ రిటైరయ్యారు· అర్హతలున్న వ్యక్తి కోసం అన్వేషిస్తున్నాము· వీలయినంత త్వరగా ఫుల్‌టైం డైరెక్టర్‌ను వేసే ప్రపోజల్ ప్రభుత్వం దగ్గర ఉంది·

మిస్టర్ స్పీకర్:– నెక్స్ట్ క్వశ్చన్·

శ్రీ ఎం· ఓంకార్:– ఇంకా మూడు ఉప ప్రశ్నలకు సమాధానం రాలేదు·

మిస్టర్ స్పీకర్:– మనం దానిని వ్రాతపూర్వకంగా తెప్పించుకుందాం·

డాక్టర్ పి·వి· రంగారావు:– నేనయితే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను· తరువాత మీ ఇష్టం·

మిస్టర్ స్పీకర్:– మీకు మళ్లీ డిస్కషన్స్ పోతాయి· వ్రాతపూర్వకంగా తెప్పించుకుందాము· ఇప్పటికి ఒక ఉప ప్రశ్నే అయిందట· ఇంకా 3 ప్రశ్నలున్నాయి·

డాక్టర్ పి·వి· రంగారావు:– ప్రశ్న లేని వారు, అడగని వారు గంటన్నర తీసుకుంటున్నారు· అడిగిన వారికి సమాధానం చెప్పడం నా ధర్మంగా భావిస్తున్నాను·

అక్కడ పని చేస్తున్న పరిశోధనా రీసెర్చి స్కాలర్స్‌కు సరయిన న్యాయం జరగడం లేదని అంటున్నారు· వారు తగిన సూచనలు అందిస్తే తప్పకుండా వాటిని పరిశీలిస్తాను· రెండవ ఉప ప్రశ్నకు సమాధానం·

శ్రీ ఏ· మాధవరెడ్డి:– వారు పండితులని మేము ఒప్పుకుంటున్నాము· ఇక జవాబు వద్దండి·

10·30 డాక్టర్ పి·వి· రంగారావు:– మీ సర్టిఫికేట్ నాకు అక్కర లేదు మాధవరెడ్డిగారు· 3· మూడవ ఉపప్రశ్నకు సమాధానం అరబిక్‌లో 6337 మ్యాన్‌స్క్రిప్ట్స్ ఉన్నాయి· పరిశీలనలో 8915 మ్యాన్‌స్క్రిప్ట్‌లు ఉన్నాయి· ఉర్దూలో 1674 మ్యాన్‌స్క్రిప్ట్‌లు ఉన్నాయి· మొత్తం 16,926 మ్యాన్‌స్క్రిప్ట్‌లు రెడీగా ఉన్నాయి· వాటిని ప్రచురించాలంటే దాదాపు 200 నుండి 300 కోట్ల రూపాయలు అవసరమవుతుంది· మరి ప్రతిపక్షనాయకుల సహకారంతో అరబ్ దేశాల నుండి ఏదైనా డబ్బును ఏర్పాటు చేస్తే, వాటిని ప్రచురించడం కోసం ప్రయత్నం చేస్తాము·

నాలుగవ ఉపప్రశ్నకు గౌరవసభ్యులు ఓంకార్‌గారు మరొక్కసారి చెబితే సమాధానం చెప్పగలను·

శ్రీ ఎం· ఓంకార్:– నా నాలుగవ ఉపప్రశ్న ఏమిటంటే "ఇద్దరు సవతుల మధ్య బిడ్డ చచ్చినట్లుగా", ఈ డిపార్టుమెంటులో ఇండిపెండెంట్‌గా పనిచేసే ప్రత్యేకమైన డైరెక్టర్ లేనందువల్ల ఈ డిపార్టుమెంట్‌లో డిసిప్లిన్ లేకుండా పోయింది· కొన్నాళ్ళు కొంతమందికి అడిషనల్ ఛార్జ్, మరి కొన్నాళ్ళు మరి కొంతమందికి అడిషనల్ ఛార్జ్ ఇవ్వడం వలన డిపార్టుమెంట్‌లో డిసిప్లిన్ లేకుండా పోయింది· దానితోబాటు అనేక రకాల అవకతవకలు ఇందులో జరుగుతున్నాయి· వాటి మీద కంప్లెయింట్ ఇచ్చాను· ఇంతవరకు దాని మీద విచారణ జరిపే నాథుడే లేకపోయాడు· ఆ పని మీరు చేస్తారా?

డాక్టర్ పి·వి· రంగారావు:– ఇన్‌ఛార్జ్ డైరక్టరును వేసిన విషయము వాస్తవమే· ఆ ఇన్‌ఛార్జ్ డైరక్టరు కూడ ఈ మధ్యనే రిటైర్ అయిపోయారు· క్వాలిఫైడ్ పర్సన్‌ను ఫుల్ టైమ్ డైరక్టరును వేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది· రెండవది, అవకతవకలకు సంబంధించిన విషయం ఓంకార్‌గారు సభలో ప్రస్తావించారే తప్ప నా దగ్గర ఆయన ఏమీ ఇవ్వలేదు· ఆ ప్రతిని నాకు పంపిస్తే దాని మీద తగిన చర్య తీసుకొంటాను·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, నేను వ్రాతపూర్వకంగా ఇచ్చాను·

మిస్టర్ స్పీకర్:– సవతుల మధ్య బిడ్డ చచ్చిపోయిన సంగతి చెప్పలేదు·

డాక్టర్ పి·వి· రంగారావు:– అధ్యక్షా, ఓంకార్‌గారు చెప్పినట్లు, ఇద్దరు సవతుల మధ్య బిడ్డ చనిపోలేదు, ఇద్దరు తల్లుల పాలు తాగి బలిష్ఠంగా తయారయింది·

నాగార్జునసాగర్ డ్యాం క్రింద ఆయకట్టు

60–

*7457–(వ్రె)– సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు, పి. రామయ్య (నిడుమోలు), ఎన్. రాఘవరెడ్డి, కుంజబోజ్జు (భద్రాచలం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వర్తమాన సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఎంత విస్తీర్ణం గల ఆయకట్టుకు నీటిపారుదల జరుగుచున్నది;

(ఆ) ఈ సంవత్సరం స్థానికీకృత ప్రాంతానికి నిరాఘాటంగా నీటిసరఫరా జరుగునట్లు కట్టుదిట్టమొనర్చుటకై చేసిన మరమ్మతులు, నిర్వహణ పనులు ఎవ్వి?

(ఇ) 21–ఎ బ్రాకులోను, ఆ ప్రైన నీటి పారుదల కట్టుదిట్టంగా జరుగుచున్నట్లు చూచుటకై నిర్వహించిన, నిర్వహింపదలచిన పనులెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున (శ్రీ కుడిపూడి ప్రభాకరరావు):– (అ) ఖరీఫ్ కాలంలో నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద 1వ, 2వ, 3వ జోనుల ప్రాంతాలలో 3.55 లక్షల హెక్టార్ల విస్తీర్ణాన్ని, నాగార్జునసాగర్ కుడికాలువ క్రింద 1వ 2వ జోనుల ప్రాంతాలలో 4.47 లక్షల హెక్టార్ల వీస్తీర్ణాన్ని సాగుచేయడానికిగాను నీటిని ఇవ్వడం జరుగుతున్నది. రెండవ పంట కోసం నాగార్జునసాగర్ కుడి గట్టు పారుదల క్రింద 0.25 లక్షల హెక్టార్ల మాగాణి పంటకు, 1.45 లక్షల హెక్టార్ల ఆరుతడి పంటకు సాగుకోసం నీటిని సరఫరా చేయడానికి అనుమతిని కూడా మంజూరు చేయడం జరిగింది. రెండవ పంటకోసం నాగార్జునసాగర్ ఎడమగట్టు పారుదల క్రింద 0.25 లక్షల హెక్టార్ల మాగాణి పంట, 1.74 లక్షల హెక్టార్ల ఆరుతడి పంటసాగు కోసం నీటిని సరఫరా చేయడానికి కూడా అనుమతిని మంజూరు చేయడం జరిగింది. ఆ రెండు కాలువలను 31–3–93 నాటికి మూసివేయాలని కూడా నిర్ణయించడం జరిగింది.

(ఆ) ఈ సంవత్సరం నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్‌కు అతి దగ్గరలో ఉన్న రాతిని తొలగించడం, చెరకు మేజర్లకు బాగుసేత పనులను చేపట్టడం, పాడైపోయిన నిర్మాణాలకు మరమ్మతు చేయడం, ఎడమ ప్రధాన కాలువ జారిన గట్లకు మరమ్మత్తు, ఒండ్రు తొలగించడం మున్నగు పనులను రూ. 295 లక్షల ఖర్చుతో మరమ్మత్తులు, నిర్వహణ పనులను చేపట్టడం జరిగింది.

ఆయకట్టుకు సులువుగా నీరు అందేందుకు వీలుగా 1992 కాలువలు మూసేసిన కాలంలో నాగార్జునసాగర్ కుడి ప్రధానకాలువ, బ్రాంచి కాలువలు, డిస్ట్రిబ్యూటరీ

సిస్టములకు (1991–92 సంవత్సరంలోని 16 లక్షల బాకాయిలతో సహా) రూ. 260 లక్షల ఖర్చుతో అవసరమైన మరమ్మత్తు పనులను నిర్వహించడం జరిగింది.

(ఇ) నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద 21/10ఎ, 21/10బి, 21/11 బ్లాకులలోని 53,319 హెక్టార్ల భూమికి సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడానికి పనులను ఇదివరకే పూర్తి చేయడం జరిగింది.

ఆ బ్లాకులలో మిగిలిన 36,174 హెక్టార్లకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పించే పనులకుగాను సుమారు రూ. 22 కోట్ల వ్యయంకాగల కార్యక్రమాలను భవిష్యత్తులో చేపట్టాలని ఉద్దేశించడమైనది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, కీలకమైన ప్రశ్న చివరలో రావడం విచారకరం. అందుకని చేయగల్గింది ఏమీ లేదు. కాబట్టి నేను ఒక్కడినే అడుగుతాను, నాకు అవకాశం ఇవ్వండి.

అధ్యక్షా, నాగార్జునసాగర్, కుడి, ఎడమ కాలువల సమస్యలను చర్చించడానికి గౌరవ మంత్రివర్యులు ప్రభాకరరావుగారు చొరవ తీసుకొన్నందువల్ల నిన్న ఒక సమావేశం జరిగి, ఏ నిర్ణయం తీసుకోకుండానే అసంతృప్తిగా లేచివోవడం జరిగింది. సాగర్ కుడి, ఎడమ ప్రధాన కాలువల డిజైన్స్ సరిగా లేక తరుచుగా తెగివోయే మాట వాస్తవమేనా? నీరు విడుదల చేస్తున్నప్పటి నుండీ ఎన్ని సంవత్సరాలలో ఎన్ని గండ్లు పడ్డాయి? ఎంత ఖర్చు పెట్టారు? అది ఒక ప్రశ్న. రెండవది, 1990–91, 1991–92 సంవత్సరాల్లో గండ్లు పడటం వలన ఎన్ని లక్షల ఎకరాల పంట నాశనం అయింది? వాటి వివరణ మీ దగ్గర ఉందా? మూడవది, మెయిన్‌టెనెన్స్ ఖర్చును సిబ్బంది జీతభత్యాలతో ముడిపెట్టకుండా, ప్రత్యేకమైన కేటాయింపులు జరగాలని అందోళన జరుగుతున్న మాట వాస్తవమా? ప్రభుత్వం దీని మీద ఏమైనా నిర్ణయం తీసుకొన్నదా? నాలుగవది, తరుచుగా గండ్లు పడే కాలువలను పూడ్చడానికి, ఇంకా పూర్తి కాని కాలువల నిర్మాణానికి ఇంకా ఎన్ని కోట్ల రూపాయలు అవసరమవుతాయి? మీ దగ్గర అంచనాలు ఉన్నాయా? మొత్తం కుడి, ఎడమ కాలువల క్రింద ఇప్పుడు మెయిన్‌టెనెన్స్ బాకీలు ఎన్ని? దానితోబాటు ఈ రెండు కాలువలు తరుచుగా గండ్లు పడకుండా శాశ్వతముగా బాగుచేయడానికి లేదా పూర్తి చేయడం కోసం ఎన్ని కోట్ల రూపాయిలు అవసరమవుతాయి, ఆ డబ్బును ప్రభుత్వం ఎన్ని సంవత్సరాలలో ఖర్చుపెట్టి, కాలువలు తెగిపోకుండా మరమ్మతులు చేయగల్గుతుంది? నేను చాల రెలవెంట్ ప్రశ్నలు అడిగాను. ఈ విషయమై నేను నోటీసు కూడ ఇచ్చి ఉన్నాను. అయినా తమరు నా మీద కనికరం లేకుండా చివరలో ప్రశ్న వేయించారు. నిన్నటి సమావేశం అసంపూర్తిగా జరిగింది. ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖమంత్రిగారు, ఈ శాఖ మంత్రిగారు కలిసి కూర్చుంటే తప్ప, ఈ సమస్య పరిష్కారం కాదు. అలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉందా?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– రండు రోజుల క్రితం సభలో చర్చించిన అంశంపై, నా అంతట నేనే పూర్తి తీసుకొని, ఫ్లోర్ లీడర్సును, నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువలను అనుకొని ఉన్న జిల్లాల శాసనసభ సభ్యులను, అధికారులను ముఖాముఖిగా కూర్చోబెట్టి అసల సమస్యలేవో వాటిని గుర్తించి, వాటిని ప్రభుత్వం ముందు పెట్టి, ఒక ఫేజ్డ్ మ్యానర్‌లో పరిష్కారం చేయడానికి గల అవకాశాలను చర్చించాలనే ఉద్దేశ్యంతోనే నేను ఆ సభను ఏర్పాటు చేయడం జరిగింది. తీరా సమావేశంలో కూర్చొన్న తరువాత "రైట్ కాలువ క్రింద ఉండే సమస్యలు రైట్‌కు ఉంటాయి, లెఫ్ట్ కాలువ క్రింద ఉండే సమస్యలు లఫ్ట్‌కు ఉంటాయి కాబట్టి ఉభయులను ఒకేసారి పిలిచి చర్చించడం వీలుపడదు, కాబట్టి ఎవరికి వారినే పిలిచి చర్చించాలని" వారు చెప్పడం జరిగింది. సరే తరువాత మళ్ళీ సమావేశమవుదామనుకొని వెళ్ళిపోవడం జరిగింది. మొన్న ఇన్‌టెన్షన్ ఈజ్ క్వైట్ క్లియర్ సార్. పిక్ అనెస్ట్ ఇన్‌టెన్షన్ ఒక సదభిప్రాయానికి రావడానికి, సమస్యలను గుర్తించడానికి రావడం జరిగింది. ఇప్పుడు పెద్దలు వెంకటేశ్వర్రావుగారు అడిగిన ప్రశ్నకు నా దగ్గర భోగట్టా యిప్పుడు లేదు. ఫ్లోర్ లీడర్సు తమరు వచ్చారు, అన్ని విషయాలూ అక్కడ చెప్పారు. యాడ్ ఆన్ టుడే ప్రశ్నకు సమాధానం నా దగ్గర లేదు. మీరడిగింది, ప్రస్తుత సంవత్సరం నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద సాగుచేసే ఆయకట్టు విస్తీర్ణం ఎంత అని. రెండవది, స్థిరీకరించి నిరంతరం నీటిసరఫరా అయ్యే విధంగా చూసేందుకు ఎంతవంటి మరమ్మత్తు చేశారు అని. మరమ్మత్తు చేసిన భోగట్టా ముందరే చెప్పాను. తర్వాత, 21–ఎ, అప్పెసాగు చేయడానికి వీలుగా నిర్వహించే ప్రతిపాదనలు ఏవి అని అడిగారు. ఆ వర్కు వివరాలు తమకు తెలియజేశాను. ఇంతకుమించి నా దగ్గర భోగట్టా లేదు. వివరాలు కావాలంటే వేరే ప్రశ్న వేయండి. తెప్పించి యిస్తాను.

భూగరిష్ఠపరిమితి చట్టము క్రింద పంపిణీచేసిన మిగులు భూమి

47–

*3794–సర్వశ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జి. యాదగిరిరెడ్డి, కె. వీక్షణం (బూర్గంపహాడ్), వి. నారాయణరావు (మునుగోడు), ఎం.బి. చౌహాన్ (దేవరకొండ), పి. నాగేశ్వరరావు, మహమ్మద్ రజబ్ అలి (సుజాతనగర్), సి. వీరారెడ్డి, డి. వీర మల్లయ్య (ఇందుర్తి), జి. అప్పల సూర్యనారాయణ, ఎన్. చంద్రబాబునాయుడు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రములో ఇంతవరకు భూగరిష్ఠ పరిమితి చట్టము క్రింద పంపిణీ చేసిన మిగులు భూమి విస్తీర్ణము ఎంత;

(ఆ) ట్రిబ్యునల్స్‌లో, న్యాయస్థానములలో అపరిష్కృతముగానున్న కేసులు ఎన్ని?

ముఖ్యమంత్రి తరఫున (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):– (అ) 5,29,387.74 ఎకరాలు.

(ఆ) 2 లక్షల, 2 వేల, అయిదు వందల అరవైమూడు ఎకరాల, 36 సంటి విస్తీర్ణానికి వర్తించే 3,544 కేసులు వ్యాజ్యం క్రింద పెండింగులో ఉన్నాయి·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– మంత్రిగారు సమాధానం యిస్తూ సర్‌ప్లస్ ల్యాండ్ అండర్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ 5,29,387·74 ఎకరాలన్నారు· 74 లిటిగేషనులో వున్నవి, 2,02,563·06 అన్నారు· ఈ రెండూ కలిపినా కూడా 7,31,000 మాత్రమే వస్తుంది· మరి లిటిగేషనులో లేనిది ఏమైనా వుందా? మరి సర్‌ప్లస్ ల్యాండ్ గవర్నమెంటు తీసుకుని పంచాల్సివున్నది ఏమైనా వున్నదా? స్వాధీనం చేసుకోవలసింది ఎంత వుంది? అప్పుడు భూసంస్కరణల కింద రాష్ట్రంలో టార్గెట్ 16 లక్షల ఎకరాలని అనుకున్నాం· పంపకం చేసింది పొసెషన్ యిచ్చారా? అస్సైనీస్‌కు పట్టాలు యిచ్చి పొసెషన్ యివ్వని కేసులు వున్నాయా? మరి పొసెషన్ యిచ్చినవి ల్యాండ్ డెవలప్‌మెంట్ స్కీమ్ను అమలు చేశారా? ఇరిగేషను బోర్సు ల్యాండ్ గ్రావిటీతో గాని ఇరిగేషను సదుపాయాలు కల్పించారా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– వారు చాలా వివరంగా సప్లిమెంటరీస్ వేశారు· జవాబు కూడ ఐటెమ్ యిస్తాను, గౌరవ సభ్యులు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను· Total number of declarations filed in the State under Act 1/73 are 4,42,750. Extent originally declared as surplus is 16,63,879 acres. Extent reduced after the litigation has been 8,62,911 acres. Net surplus is 8,00,968 acres. Extent taken possession... Because the Hon'ble is also very well aware that under Act 1/73 number of proceedings take place between the date of declaration, date of declaring surplus and date of giving 9(1) notification.... This is the straightway proceedings that I am submitting to the House. The extent taken possession is 5,71,632 acres. దీనిలో ఎస్·సి·లు, ఎస్·టి·లు, బి·సి·లు, ఇతర కులాల వారికి అస్సైన్ చేయబడిన మొత్తం కూడ ఫిగర్సు కావాలంటే యివ్వగలను· మొత్తం 5,29,387·74 ఎకరాలను ఎస్సైన్ చేయడం జరిగిందిని గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను· Between 1.4.1991 to 30.2.1992 we have assigned another 18,398.74 acres. Area under litigation is 2,02,563.06 acres. 3544 cases are in various forms of litigation. Some are pending in civil courts. Some are pending in Land Reforms Tribunals. Some are pending in Land Reforms Appellate Tribunals. Some are in High Court and some in Supreme Court. Total figure of cases that the distributed between all these places of litigation are 3544.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– కోర్టులో వుంది, హైకోర్టులో వుంది, ట్రిబ్యునల్‌లో వుంది· సుప్రీంకోర్టులో వుంది· నేను ఒకప్పుడు రెవెన్యూ మంత్రిగా

వుండేవాడిని. అడిషనల్ జడ్జీలు కావాలి, అడిషనల్ గవర్నమెంటు ప్లీడర్లు కావాలి. లేకపోతే మనం బ్రతికున్నంతవరకూ కావు. ఇట్లానే వుండిపోతాయి. ఇంకా పొసెషన్ ఇవ్వాల్సింది వుందని మీరే అడ్మిట్ చేస్తున్నారు. గవర్నమెంటు తీసుకున్న సర్ప్లస్ ల్యాండును ఎస్సెనీస్‌కు యివ్వాల్సివుంది. అస్సెనీస్‌కు పట్టాలిచ్చి కూడ మీరు పొసెషన్ యివ్వాల్సింది వుంది. మీరు కేవలం భూములు యిచ్చినంత మాత్రాన చాలదు. ల్యాండు డెవలప్‌మెంట్ స్కీమ్సు, సర్ప్లస్ ల్యాండ్ అండర్ ల్యాండ్ సీలింగ్ యాక్టు తీసుకోవాలి. ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఐదర్ లెఫ్ట్ ఆర్ రైట్ కెనాల్ వార్సు ద్వారా యివ్వకపోతే నిరుపయోగం అవుతుంది.

Sri D.K. Samarasimha Reddy:- Sir, the strength of the Benches of High Court has already been agreed to be enhanced. The pendency of the cases according to the figures we have is only 792 cases in the High Court. There is not much of the delay so far as High Court is concerned. As far as the lower Tribunal's functioning is concerned, the Government is already seized of the matter. ఇప్పటికి అప్పటికి అప్పిలేట్ ట్రిబ్యునల్సు ఫంక్షను అవుతున్నాయి రాష్ట్రంలో. అదనంగా to speed up the expeditious disposal of the appeals six full time Land Reforms Tribunals have been constituted to function in districts where much pendency has been there in Kakinada, Eluru, Nalgonda, Warangal, Karimnagar and Mahaboobnagar. We are taking all the steps and necessary instructions have already been issued to the District Collectors. Necessary instructions have been issued to speed up this process. భూమి ఎస్సెన్ చేశాక డెవలప్‌మెంట్ కోసం పేదవర్గాలకు సహాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం గుర్తించింది. ఈ మధ్యనే ఐ.ఆర్.డి.పి., డి.ఆర్.డి.ఏ., డి.పి.ఎ.పి. స్కీమ్సుతోబాటు ఎస్సెన్డ్ ల్యాండ్సు ప్రాతినిధ్యం వహించే కమ్యూనిటీ ఇరిగేషన్ ల్యాండ్సు పేరిట మిగతా డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా పేర్చి లబ్ధిదారులకు లాభం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:- గౌరవమంత్రిగారు ఇంతకుముందు వివరాలు చెప్పారు గాని, మన రాష్ట్రంలో అనేకమంది భూస్వాములు బినామిపేర్లతో నమోదు చేసుకుని, ఆ భూములను అమ్ముకుంటున్నారు. వాటిని అమ్ముకోకుండా ఉంచడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటోందా? రెండవది, సీలింగులో పంపకం అయ్యాక, భూస్వాములు చట్ట పరంగా లీగల్ అవకాశాలను తీసుకుని పేద రైతులకు పట్టా సర్టిఫికెట్ యిచ్చాక మళ్ళీ కోర్టు ద్వారా కేసులు పెట్టుకుని వాళ్ళే ఆక్రమిస్తున్నారు. అటువంటి భూములన్నీ ప్రభుత్వం చట్టం సవరణ తీసుకువచ్చి సీలింగు ద్వారా పేద ప్రజలకు దక్కేట్లు చేసి, పెండింగులో వున్న కేసులను డిస్పోజ్ చేసి పంపకానికి అవకాశాలు యిస్తారా?

·50 శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, పెండింగ్‌లో వున్న కేసెస్ డిస్పోజల్ విషయంలో ఇప్పటికే ఒక డ్రైవ్ తీసుకున్నాము· పార్ట్‌టైం అప్పిలేట్ ట్రిబ్యునల్స్ ఏవయితే ఉన్నాయో, వాటితో పాటు ఫుల్ టైం అప్పిలేట్ ట్రిబ్యునల్స్ ఫంక్షన్ చేయడానికి ఉత్తరువులు ఇవ్వడం జరిగిందని ఇదివరకే గౌరవసభ్యులతో మనవిచేశాను· బినామీ ట్రాన్సాక్షన్, మిగిలిన విషయాలు గురించి కూడా గౌరవసభ్యులతో ప్రస్తావించడం జరిగింది· ఉన్న యాక్ట్ ప్రకారం ఎలా ఉందంటే Section 53 of the Transfer of Property Act తీర్పు మేము మహమ్మద్ అష్రఫుద్దీన్ కేసులో ఇవ్వడం జరిగింది· సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుకనుగుణంగా మళ్లీ ఏ ఏ కేసులు బినామీ పేరుతో ఇన్‌వాల్వ్ అయినవో, వాటిని మూడడానికి అవకాశం ఉండే విధంగానే రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని గౌరవసభ్యులతో మనవిచేస్తున్నాను· Number of things are there like future acquisitions. వాటితోపాటు కన్వర్షన్ ఆఫ్ ల్యాండ్ విషయంలో కూడా ఒక టెక్నిషియన్ ఉండి· సింగిల్ క్రాప్ వెట్ ల్యాండ్, డబుల్ క్రాప్ వెట్ ల్యాండ్, ఈ ల్యాండ్‌ను ఒక పద్ధతిలోనే ట్యాక్ చేయడం జరిగిన తరువాత సింగిల్ క్రాప్ కింద ఇరిగబుల్ డ్రైక్రాప్‌ను డ్రైగా ట్యాక్ చేయాలని కోర్టు తీర్పు ఉంది· సుప్రీంకోర్టు వ్యూ తీసుకున్నారు· వీటన్నింటినీ పరిశీలన చేయాలని ఎగ్జిస్టింగ్ చట్టంలో Which has been included in the 9th Schedule, there is no provision for reopening of the case. Again some amendment to the main Act 1/73 has to be brought out and we are seriously examining that. గౌరవసభ్యులతో మనవిచేస్తున్నాను·

శ్రీ వీ· నారాయణరావు:– అధ్యక్షా, దాదాపు అనేకమంది భూస్వాములు తప్పుడు డిక్లరేషన్ యిచ్చినవాళ్లు ఎంతోమంది ఉన్నారు· దేవునిపేరుతో, తిరుపతి వేంకటేశ్వర స్వామి పేరుతో, కొంతమంది చిన్నపిల్లల పేర్లతో, స్వంత బంధువుల పేర్లతో తప్పుడు డిక్లరేషన్ యిచ్చినవాళ్లు ఉన్నారు· వాళ్లమీద తీసుకునే చర్య ఏమిటి? ఇటువంటి వాటిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తారా? ఇలాంటి ఫిర్యాదులు ఎన్ని అందాయి? అయితే మీరు తీసుకున్న చర్య ఏమిటి? మంత్రిగారు వివరాలు యివ్వాలని కోరుతున్నాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, భూసంస్కరణల చట్టం కింద ఇది క్వాజీ జుడీషియల్ నేచర్‌కు సంబంధించిన తీర్పులో ఉంటాయి· గౌరవసభ్యులకు తెలుసు· మొట్ట మొదట డిక్లరేషన్ అంటే వివరాలు ఫైల్ అవుతాయి· దీనిని వెరిఫై చేయడానికి వెరిఫికేషన్ ఆఫీసర్‌కు యివ్వడం జరుగుతుంది· దీనిని వెరిఫికేషన్ ఆఫీసర్ దగ్గర డిక్లరేషన్‌లో వున్న లోపాలు కానీ తప్పులు కానీ మిస్‌లీడ్ చేస్తే, మిస్ రిప్రజెంట్ చేస్తే చెప్పడానికి అవకాశం ఉంటుంది, యిచ్చిన పేపర్ వెరిఫికేషన్ రిపోర్టు వచ్చినా, ఇవన్నీ అయిన తరువాత ల్యాండ్ రిఫార్మ్స్ ట్రిబునల్‌లో ఏదన్నా అభ్యంతరం చెప్పేదానికి అవకాశం ఉంటుందని గౌరవసభ్యులకు తెలుసు· ఇవన్నీ అయినా, ల్యాండ్ రిఫార్మ్స్ దాని మొత్తం రికార్డు పరిశీలన చేసి It gives an order. సర్వీస్ ఉందనే విషయం గురించి చెప్పడం జరిగిందని గౌరవసభ్యులతో మనవిచేస్తున్నాను· Aggrived by the orders of the Land Reforms Tribunal, appeal will be preferred to the

Appellate Tribunal మళ్లీ అదేపద్ధతిగా పార్టీలు ఇంటరెస్ట్ ఉండి ఇంటర్‌ఫియర్ కావచ్చునని గౌరవసభ్యులతో మనవిచేస్తున్నాను· తీర్పు అయిన తరువాత హైకోర్టు క్రింద, రివిజన్ జూరిస్‌డిక్షన్, ఇవన్నీ అయిన తరువాత మేము చేయగలిగింది ఏమీ ఉండదు· ఎక్కడయితే మిస్ రిప్రజెంట్ చేసి, దానితో తిరిగి హైకోర్టు తీర్పువచ్చినా, అమలు జరగకుండా అమలుజరపకుండా మభ్యపరుస్తున్నారో, అటువంటి భూమి విషయంలో ప్రభుత్వం చర్య తీసుకుంటుందని, నిన్ననే మహబూబ్ నగర్‌కు సంబంధించిన ప్రశ్న వచ్చిన సందర్భంలో, ఆ ప్రశ్న విషయంలో వున్న వివరాలు సభముందుంచుతూ కమీషనర్ ల్యాండ్ రెవిన్యూ, క్షుణ్ణంగా విచారణ జరిపించడానికి ఆదేశాలు జారీ చేశాము; ఇల్లీగల్ ఎలియనేట్ జరిగితే వెంటనే స్టాప్ చేయమని ఆదేశాలు యివ్వడం జరిగింది· రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఇదే ఆదేశాలు ఇంప్లిమెంట్ చేస్తామని గౌరవసభ్యులతో మనవిచేస్తున్నాను

Thousands of candidates having B.Ed. and M.Ed. as well as scores of M.L.As have represented to the Government that they may also be considered eligible for appointment to the above posts. Government, after careful consideration, have decided that in addition to those having Intermediate and T.T.I. Certificate, candidates having B.Eds and M.Eds. etc. should also be considered eligible for recruitment to the S.G.B.T. Teachers posts. Necessary procedural instructions will be issued to all concerned accordingly.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్ష, ఆలస్యంగా అయినా ప్రభుత్వం ఓప్పుకొన్నందుకు అభినందిస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్ష, మొత్తము మీద 60 వేల మందికి ఉపయోగపడే నిర్ణయం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రిగారు విద్యాశాఖ మంత్రిగారు స్పందించినందుకు 60 వేల నిరుద్యోగ బి.ఇడి. ఉపాధ్యాయుల తరపున

అభినందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిగార్కి, విద్యాశాఖ మంత్రిగార్కి నా హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను·

సభా కార్యక్రమము

శ్రీ యన్·టి· రామారావు:– అధ్యక్షా, నేను మద్యపాన నిషేధం గూర్చి మాట్లాడు11·30 తానండీ, నాకు అవకాశం యివ్వండి· నేను సమావేశాల ప్రారంభ దినం నుండీ నాకు ఉ· అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను· యిది చాలా ముఖ్యమైన విషయమండీ, ప్రజలందరూ ఈ విషయం గురించీ చాలా ఆత్రుతతో ఎదురు చూస్తున్నారు·

మిస్టర్ స్పీకర్:– దీరో అవర్ తీసేశామండీ· సభ్యులందరి యిష్ట ప్రకారమే దాన్ని తీసివేయడం జరిగింది·· ప్రస్తుతం 304 జరుగుతున్నది· దీన్ని ఆపి మళ్లీ దీరో అవరు పెట్టడం అన్నిది జరుగదు· ఇందులో జ్యూట్, మిల్స్ గూర్చి, ఆర్·టి·సి· గురించీ వుంది· తరువాత నేను హ్యాపిటీషను గూర్చి యిస్తున్నానండీ· ప్రతిపక్ష సభ్యులు మళ్లీ యిల్లా పదే పదే అడగడం బాగుండదు· దీన్ని గురించీ యిక చర్చించడానికి యిప్పుడు వీలుకాదు· 304 అయిన తరువాత చూద్దాం·

శ్రీ యన్·టి· రామారావు:– అధ్యక్షా, యిది చాలా ముఖ్యమైన విషయం· దీరో అవర్ తీసుకోండి·

(ప్రతిపక్ష సభ్యులు లేచి మద్యపాన నిషేధం గురించి మాట్లాడనివ్వవలసిందిగా, తమకందరికి ఆ అవకాశాన్ని కల్పించవలసిందిగా కోరడంతో సభలో అంతరాయం ఏర్పడింది·)

(సభాపతి ఆనాటి ఎజెండాలోని అంశములను వివరించవలసిందిగా శ్రీ రోశయ్యను ఆదేశించారు·)

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, మనం ఈ రోజున ఆనవాయితీగా ఏ ఏ కార్యక్రమాలను తెలియపరచడం జరిగిందో దాని ప్రకారం ముందు ప్రతిపక్షపార్టీల వారు మామూలుగా బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో యిన్‌ఫార్మల్ మీటింగులో కూడా ఒకసారి డిస్కస్ చేయడం జరిగింది· ఈ రోజుతో సభను వాయిదా వేస్తున్నామన్న మాట 4 రోజుల నుంచీ అందరకూ తెలుసు· ఈ లోపు వున్నటువంటి వ్యవహారం అంతా నియమనిబంధనల ప్రకారం చెప్పాము· మీరు సాధ్యమైనతవరకూ అలా వేస్తున్నారు· ఉదాహరణకు ఈ క్వశ్చనవర్ 8·30 కి మొదలైంది· మనం ఎన్నో సమస్యలు చర్చించాము· ఎంతో సమయం దాని కోసం తీసుకున్నాము· కనుక మనకున్న సమయం ప్రకారం నియమనిబంధనలకు అనుగుణంగా ఏ సమస్యనైనయినా చర్చచేయడానికి మనకు (మాకు) అభ్యంతరం లేదు· కానీ 304 మ ప్రక్కకు పెట్టి అది తరువాత మాట్లాడుదాము, మాకు పని వుంది అని ఒకరూ, నాకు వేరే పనివుందని ఒకరూ అంటే సాగదు· సాగేది కాదు·

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– నేర్చుకోమనండి. నేర్చుకోండి.

శ్రీ కె. రోశయ్య:– ఈ చేతులూపడం, ఈ బెదిరించడాలు, ఈ సభను తమ యిష్టం వచ్చినట్లు నడిపిస్తామనే ప్రగల్భాలు ఆపకపోతే లాభం లేదు. అందరికీ సమానమైన హక్కు వుంది. అధ్యక్షా, ఆ చేతులు దించమనండి. సభా సాంప్రదాయాన్ని నేర్చుకోమనండి. ఏదో బజారులో మాట్లాడుకున్నట్లు కాదు. నియమనిబంధనల ప్రకారం సభను నడిపించమని కోరుతున్నాను. సాధ్యంకాకపోతే సభను వాయిదా వేయండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– మీ సి.యం. పారిపోయాడు.

మిస్టర్ స్పీకర్:– చంద్రబాబునాయుడుగారూ మీరన్నట్లుకాదు. మీరు డిస్కషను చేస్తారా లేదా? మీకు నన్నేమీ చేయలేరు. నన్నెవరూ డిక్టేట్ చేయలేరు. మీరు కూర్చోండి. ముఖ్యమంత్రిగారు పారిపోలేదు. నా పర్మిషనుతోనే బయటికు వెళ్ళారు.

11.40 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– 'స్నెనెడ్లె' అన్నారు .....

మిస్టర్ స్పీకర్:– 'స్నెనెడ్లె' అన్నది రికార్డులోకి పోదని చెబుతున్నాను. మీరు కూర్చోండి

ఎన్. చంద్రబాబునాయుడు:– సి.ఎం. ఎందుకుపోయారు? సి.ఎం.ను రమ్మనండి.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు నిలుచున్నారు)

Mr. Speaker:- With my permission only the Hon'ble Chief Minister has left for Delhi. మీరు 304 రూల్ క్రింద చర్చ కానివ్వం అనడం భావ్యం కాదు. ఇది జరగనివ్వండి.

(ఈ దశలో కాంగ్రెస్–ఐ కి చెందిన గౌరవసభ్యులు శ్రీ పి. నరసింహారెడ్డి, శ్రీ ఎ. రాంబాబు లేచి నిలుచున్నారు)

శ్రీ పి. నరసింహారెడ్డి:– అధ్యక్షా.....

Mr. Speaker:- I have allowed him. I will give you also. When you have raised point of order, why do not I give opportunity to you?

శ్రీ కె. విద్యాధరరావు:– టి.ఏ.సి.లో కూడా తమరు మొదటి రోజున చూశారు. మొదటి ప్రయారిటీ క్రింద వొకేషన్ మీద చర్చించాలని చెప్పి నోటీసు ఇవ్వడం జరిగింది. అన్నారీ కమీషన్ నివేదిక పెట్టాలని మేము అన్నప్పుడు శ్రీరాములు కమీషన్ ప్రస్తావన

రాలేదు· అయినప్పటికే శ్రీరాములు కమిషన్ రిపోర్టుపై చర్చ జరగాలని మధ్యలో వారు అంటే మేము అంగీకరించాము.

శ్రీ కె· రోశయ్య:– శ్రీరాములు కమిషన్, అన్సారీ కమిషన్ – వీటన్నింటినే చర్చ నీయాంశాలుగా తమరు అనుమతిస్తున్నారా?

మిస్టర్ స్పీకర్:– చర్చకాదు·

శ్రీ కె· రోశయ్య:– ఎజెండా ప్రకారం సభను నడిపించండి, ఎంజెడాలోని అంశాలన న్నింటినే సమయం సర్దుబాటుచేసుకొని చర్చిద్దామని తమరు చెప్పారు·

Sri P. Nageswara Rao:- We will sit till late in the night.

మిస్టర్ స్పీకర్:– రాత్రి 10–00 గం·ల వరకు కూడా ఇస్తానన్నాను·

శ్రీ కె· రోశయ్య:– మేము కూడా దానికి కట్టుబడి వున్నాం, ఎజెండా ప్రకారం చర్చించుకొంటూపోదాం· ఒకరోజు ఎజెండాను మార్చి మరొక రకమైన కార్యక్రమాలు తీసుకొనడానికి వీలులేదు·

శ్రీ కె· విద్యాధరరావు:– మీరు చూశారు, ఇక్కడ చర్చ కొనసాగుతుంటే మధ్యలో దానిని ఆపుచేసి బిల్స్ టేకప్ చేశాం· గవర్నమెంట్‌ను ఎకామడేట్ చేద్దామనే ఉద్దేశంతో మేము అందుకు అంగీకరించాం· అదే విధంగా ఇప్పుడు ఈ సమస్యపై చర్చిద్దామంటే ఇలా అడ్డంపడడం గౌరవంగా లేదు· అంతేకాదు, ఎజెండాలో శ్రీరాములు కమిషన్ రిపోర్టుకు సంబంధించిన అంశంలేకపోయినా పాలక పక్షాన్ని ఆకామడేట్‌చేయడానికి దానిపై చర్చకు అంగీకరించాం· అందువల్ల అవసరమైతే ఒకరోజు సమావేశాలను ఎక్స్‌టెండ్ చేయండి· అంతేకాని, మీకు ఏదో పని వుంది అని వారు అనడం బాగాలేదు· ఈనాడు శాసనసభను పిలిపించి ముఖ్యమంత్రి, అయనే శాసనసభను గౌరవించకుండా ఢిల్లీకి వెళ్లవలసిన పని ఏమిటి?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, శాసనసభను నిర్వహించేది తమరు, నలుగురిని సంప్రదించి చేస్తారు·

మిస్టర్ స్పీకర్:– ఎక్స్‌టెండ్‌చేసే విషయం ప్రభుత్వాన్ని అడగడం వేరు, కాని నేను అన్ని 304 మేటర్స్‌ను తీసుకొని సభను సాయంత్రంవరకు నడుపుతున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– సిన్నవారు బిల్స్‌ను తీసుకొందామంటే వేరే చర్చను మధ్యలో ఆపడం జరిగింది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– నా రిక్వెస్ట్ ఏమిటంటే మొదట రెండు 304 మేటర్స్‌ను తీసుకోండి, ప్రతిపక్షాలది ఒకటి, అధికార పక్షానిది ఒకటి తీసుకొని వెరే 15 నిమిషాలు ఇవ్వండి, ఆ తరువాత ఆరక్ విషయం తీసుకొండి·

(ఎన్.ఎస్.' అని అధికార పక్షం నుంచి అభ్యంతరం)

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీ నిర్ణయానికి వదలిపెడుతున్నాం. లీడర్ ఆఫ్ ది హౌస్ ఒ ప్రొపోజరును అడాప్ట్ చేశారు, దానిని ఫాలో కావాలని చెప్పారు. 'స్టెన్ డ్రె' అనకుండా దీనిపై వర్చ తీసుకొంటాం. ఇది మీ డిస్క్రిషన్‌కు వదిలిపెడుతున్నాము. స్టెన్ డ్రె అంటారేమోనని మా భయం.

మిస్టర్ స్పీకర్:– 304 మేటర్స్ అటు ఒకటి, ఇటు ఒకటి తీసుకొన్నాక తరువాత మీరు ఏదైనా మొదలుపెట్టండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అయన అన్నట్టు ప్రొపోజర్ ప్రకారం పోదాము. అయితే మీరు అపొజిషన్ లీడర్ చెప్పింది కన్సిడర్ చేయండి, మీ డిస్క్రిషన్‌కు వదిలిపెడుతున్నాము.

మిస్టర్ స్పీకర్:– 304–అటు ఒకటి, ఇటు ఒకటి తీసుకోవచ్చు.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– ఈ రోజు బిజినెస్ చూస్తే రెండు రోజుల సమయం ఇస్తే గాని సరిపోదు. ఇంపార్టెంట్ షార్ట్ డిస్కషన్ అంశాలు 5 ఉన్నాయి; అలాగే 304 మేటర్స్, కాల్‌ఎటెన్షన్ మేటర్స్ ఉన్నాయి. ఎజెండాలోని అంశాలన్నింటిపై డిస్కస్ చేయాలంటే దేనికీ న్యాయం చేకూర్చలేము. అందువల్ల ప్రొపొజిషన్, అడ్వర్స్ సీజనల్ కండిషన్స్ – వీటిపై మాట్లాడదాము.

మిస్టర్ స్పీకర్:– 304 మేటర్స్‌ను అరగంటలో క్లోజ్‌చేస్తాను.

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా,.....

(శ్రీమతి కె. ప్రతిభాభారతి, తదితర తెలుగుదేశం పార్టీ సభ్యులనుంచి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:– మీ వాళ్ళు 304 తీసుకొమ్మన్నారు. జె.కె. రెడ్డిగారు మాట్లాడుతున్నారు, మాట్లాడనివ్వండి. వారికి కూడా మాట్లాడే హక్కు ఉంది, మీ ఒక్కరికే కాదు. వారు నిలుచున్నప్పుడు మీరు మాట్లాడడం సమంజసం కాదు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– ప్రొపొజిషన్‌పై మాట్లాడండి.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):– 304 లో ఇంపార్టెంట్ సబ్జెక్ట్స్ ఉన్నాయి. రైతుల సమస్యలు ఉన్నాయి, చెఱకు మద్దతు ధర, అట్లాగే కడప, నెల్లూరు జిల్లాలకు సంబంధించిన సోమశిల ప్రాజెక్టు సమస్య ఉంది. ఈ రెండూ అర గంట, అర గంట వర్సింపి తరువాత అరక్‌మీద కూడా వర్చ జరుపుదాము.

(అంతరాయం)

వారికంటే ముందునుంచి నేను సారా ఉద్యమంలో ఉన్నాను.

శ్రీమతి కె· ప్రతిభాభారతి (ఎచ్చెర్ల):– అవేదనను వ్యక్తంచేయడం కాదు, మీరు చెప్పాలి· ఏమిటి సర్ ఇది?

మిస్టర్ స్పీకర్:– ఇంకెవరూ మాట్లాడవద్దనే అధికారం మీకు లేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు యిచ్చినటువంటి కార్యక్రమం ప్రకారము 11·5(మీరు నడిపిస్తే మాకు అభ్యంతరం లేదు· అయితే ఒక సూచన· మూడు నాలుగు 304 ఉ· వేశారు· వాటి మీద డిస్కషను లేకుండా మంత్రులు స్టేటుమెంట్లు యిస్తే సరిపోతుంది·

మిస్టర్ స్పీకర్:– వద్దు అని ఎవరు అన్నారు· It is a good suggestion.. I have no objection.

(ఇంటరప్షన్స్)

రోశయ్యగారూ, నర్సిరెడ్డిగారు చెప్పింది బాగానే వుంది·

శ్రీ కె· రోశయ్య:– తమరి అభిప్రాయం చెప్పారు· చర్చ లేకుండా రిప్లయి యివ్వమంటే మాకు అభ్యంతరం లేదు· తమరు ఎలా ఆదేశిస్తే మేము అలా చేస్తాం·

(ఇంటరప్షన్స్)

హ్యాపిటిషన్ గురించి డిస్కస్ చేయాలి అని·····

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఇప్పటికి ఒకటి, రెండు 304 అయిపోయి వుండేవి· కాని 304 లు లేకుండా లొస్టెడ్ టీటినెస్ ప్రయారిటీ తప్పించి మేము చెప్పినట్లుగానే సభ నడవాలి మేము చెప్పినట్లే జరగాలి అనే పద్ధతి వుంటే, మొండి పట్టుదల వుంటే యీ సభా కార్యక్రమం నడవడం కష్టము· సిన్నటి నుండి చర్చ చేస్తున్నాము· అందరి అభిప్రాయాలు తీసుకున్నాము· ఎజెండా సర్క్యులేట్ చేశాము· సర్క్యులేట్ చేసిన ఎజెండా ప్రకారం నడుపాలని కోరుతున్నాము·

మిస్టర్ స్పీకర్:– రిప్లయి యిప్పించి కంటిన్యూ చేద్దాము· ఫస్ట్ 304 రిప్లయి··· నో క్లారిఫికేషన్స్·····

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మీకు ఒక సలహా·····

మిస్టర్ స్పీకర్:– లీడర్ ఆఫ్ అపోజిషను, అందరు ఒప్పుకున్నారు····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మీరు గనుక 12-30 గంటలకు హ్యాపిటిషన్ మీద డిస్కషన్ తీసుకుంటామ మాకు అభ్యంతరం లేదు· అరగంటలో హార్డ్ చెయ్యండి·

మిస్టర్ స్పీకర్:- 12-30 గంటలకు అని మీరు కండిషను ఎట్లా పెడుతారు? 12-30 కాదు, నేను 1-00 గంటకు తీసుకుంటాను·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, వారి దగ్గర నుండి వారి ప్రిగ్రాం వ్రాయించి మాకు చదివి వినిపించండి· మేము వింటాం· సభను మీరు నడుపుతారా? వారా? సభాపతిగా సభను నడిపేది మీరు· మీ డైరక్షను కావాలి· ఎవరో టైము ఫిక్స్ చేస్తే మేము వినడానికి తయారుగా లేము·

Mr. Speaker:- Nobody can put a condition. I am not going to yield to anybody - neither to ruling party nor to opposition. I am going to conduct as the Leader of Opposition along with main opposition accepted. వారి స్టేటుమెంటు అయిన తరువాత At 1.00 P.M. it will be started and at 3.00 p.m. it will be closed.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- క్లారిఫికేషన్సు కూడ వుండకూడదు·

శ్రీ బి·కె· రెడ్డి:- క్లారిఫికేషన్సు కావాలి·

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్సు లేకపోతే నాదేమి పోతుంది, మీకే నయం· ఎన్ని క్లారిఫికేషన్సు అని చెప్పడం లేదు· మీరు అన్నట్లుగా 304 అయిన తరువాత ప్రొపొజిషన్ మీద అయినా మాట్లాడండి, ఏదైనా మాట్లాడండి, నాదేమి పోతుంది·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్షా, మీరు ప్రశాంతంగా వుండండి, కూల్‌డౌన్ కండి· ఆవేశపడకండి·

మిస్టర్ స్పీకర్:- ఏమి ఆవేశం? You are not advising... All the opposition also should advise.... What is the matter? ఇంపార్టెంటు విషయాలన్ని పెట్టుకొని హౌస్ రన్ గాకుండా చేస్తే ఎట్లా?

(INTERRUPTIONS)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు : (1) ఏలూరులోని కృష్ణా జూట్ మిల్లు లాకౌట్‌ను గూర్చి·

Mr. Speaker:- No conditions on me..... Nobody can dictate me ... Now Krishna Jute Mill subject.....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, సమయాన్ని దృష్టిలో పెట్టుకొని క్లుప్తంగా రెండు మూడు విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఏలూరులో వున్న కృష్ణా జ్యూట్ మిల్స్‌లో 5,500 మంది కార్మికులు పని చేస్తున్నారు. వారికి మూడు సంవత్సరాలకు ఒకసారి పశ్చిమ బెంగాల్ మీద ఆధారపడి వేజ్ రివిజన్ చేయవలసి వుంటుంది.

(ఇంటరప్షన్స్)

అట్లా వేజ్ రివిజన్ జరుగవలసి వుంటే యింతవరకు అది జరుగకుండా వున్నందున నెలకు ఒక్కొక్క కార్మికుడి మీద వంద రూపాయల చొప్పున యాజమాన్యం వారు సేవ్ చేసుకుంటూ నెలకు 5 లక్షల 50 వేల రూపాయల ఆదాయం చేసుకుంటున్నారు. ఒక సంవత్సరం 9 మాసాల నుండి యింతవరకు వేజ్ అగ్రిమెంటు జరుగలేదు. అది జరుగాలని అడిగితే ప్రభుత్వం యొక్క సిబ్బంది, మేనేజ్‌మెంటు కుమ్మక్కయి వర్కు స్లోడౌన్ చేశారు. వర్కు స్లోడౌన్ అయింది, అందుకని లాకౌట్ చేశారని మీరు యిచ్చిన సమాధాన పత్రములో వుంది. అగ్రిమెంటు ప్రకారం పని చేస్తామని వారు నినాదం ఇచ్చారు. మీరే వేజ్ అగ్రిమెంటు చేయకపోతే అగ్రిమెంటు ప్రకారం చేస్తామన్నారు. ఇది కేవలం యిటీవల స్ట్రాటిస్టిక్స్ వల్ల చేసింది – పురికోస అనేది తొందరగా ఉత్పన్నం అయ్యేది వీరవెల్లి అనే మరొక పారిశ్రామిక సెంటరుకు వారు తరలించారు. అట్లా తరలించిన కారణంగా యిక్కడ ప్రొడక్షను తగ్గింది. అది సాకుగా చూపించి యీనాడు లాకౌట్ పెట్టడం జరిగింది. అనధికారికంగా అని మనవిచేస్తున్నాను. పిటీషనులో ఈనాడు మీరు పని ప్రారంభించారు. 12.0. ఈనాడు మన రాష్ట్రంలో కేవలం 4-జూట్ మిల్లులు ఉన్నాయి. ఈ గోనెసంచులు తయారు మ. చేసేవి. అన్ని గోనెసంచులు తయారుచేసే ఫ్యాక్టరీలు యూనిఫారం వేజెస్‌తో, యూనిఫారం రూల్స్‌తో పశ్చిమ బెంగాలులో ఉన్నాయి. అక్కడ కన్నా ప్రొడక్షను ఎక్కువ చేస్తున్నారు మన రాష్ట్రంలో. అందువల్ల ఈ విధంగా నిర్ణయం తీసుకొనడానికి సిద్ధంగా ఉన్నారా?

(శ్రీ టి. పురుషోత్తమరావు అధ్యక్ష స్థానములో వున్నారు)

ఈనాడు స్లోడౌన్ చేసామని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పిటీషనులాగ వెంటనే అనధికార లాకౌట్ ఎత్తివేసి – పశ్చిమ బెంగాల్‌లో కన్నా, ఇతర రాష్ట్రాలలో కన్నా అతి తక్కువ మనుషులతో ఈనాడు ఛైర్మనుగారు చూపిస్తున్నారు. కనుక అవసరమైతే మమ్మల్ను కూడా పిలిచి సమావేశపరిచి ఈ లాకవుట్ ఎత్తివేయడానికి కృషి చేస్తారా? ఈ అధికారులు తీసుకున్న నిర్ణయాలు కరెక్టు కాదు. స్లోడౌన్ అన్నారు. స్లోడౌన్ కాదు. అగ్రిమెంటు ప్రకారమే చేస్తున్నారు. అందుచేత వేజ్ రివిజనుకు వెంటనే యాజమాన్యం ఒప్పుకునే విధంగా మీరు నిర్ణయం తీసుకుంటారా?

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు : (1) ఏలూరులోని కృష్ణా జూట్ మిల్లు లాకౌటును గూర్చి.

కార్మిక, ఉపాధికల్పన, గృహనిర్మాణ శాఖామంత్రి (శ్రీ పి. జానార్ధనరెడ్డి):- అధ్యక్షా, శ్రీ కృష్ణా జనుపనార మిల్లుల లిమిటెడు ఏలూరులో ఉంది. ఇందులో 5000 మంది కార్మికులు పని చేస్తున్నారు.

(ఇంటర్వప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు ఆ స్టేట్‌మెంటు చదువద్దు. టైం వేస్టు. ముఖ్యమైన విషయాలు చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- 5 వేల మంది కార్మికులకు సంబంధించిన ఇష్యూ గురించి చెబుతూ ఉంటే కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. నాగేశ్వరరావుగారు టైమ్ వేస్టు అంటే ఎలాగ?

- శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను టైం వేస్టు అనడం లేదు. ఇప్పుడు ఏదో ఒక అండర్‌స్టాండింగుకు వచ్చాము. ఒంటి గంట నుండి 3 గంటల వరకు ప్రొపొజిషను గురించి డిస్కషను చేయాలని అనుకున్నాము. దానిని దృష్టిలో ఉంచుకొని పాయింట్సు చెప్పమని అంటున్నాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మేము అండర్‌స్టాండింగుకు రాలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇప్పుడైనా సమస్య పరిష్కారం చేయండి. ఆ జ్యూట్ మిల్లు తెరిపించడానికి మార్గం చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఈ యూనిట్ జనుపనార సంచులను, పురిత్రాళ్లను ఉత్పత్తి చేస్తుంది. పరిశ్రమలో ఎనిమిది రిజిస్టరయిన ట్రేడు యూనియన్లు ఉన్నాయి. వాటిలో జూట్ మజ్దూర్ యూనియను గుర్తింపు పొందిన యూనియనుగా ఉంది. దీని రిజిస్ట్రేషను నెం. 116.

వేతనాలు, సర్వీసు పరిస్థితులకు సంబంధించి కుదిరిన గత ఒప్పందంపై 22-10-88 తేదీన మేనేజిమెంటు, ఉద్యోగుల యూనియను సంతకాలు చేసాయి. మూడు సంవత్సరాలపాటు అమలులో ఉండేటట్లు ఈ ఒప్పందం కుదిరింది.

21-4-92 తేదీన యూనియను తమ డిమాండ్ల చార్టరును మేనేజిమెంటుకు సమర్పించింది. 25-9-92 తేదీ నుండి మేనేజిమెంటుకు, యూనియన్లకు మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. వరుసగా సమావేశాలను నిర్వహించడం జరిగింది. అయినప్పటికీ, ద్వైపాక్షిక చర్చలలో పార్టీల మధ్య ఎట్టి అవగాహన కుదరనందున, యూనియను ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తూ 13-10-92 నుండి పనిని నెమ్మదిగా చేసే

పద్ధతులకు స్వస్తి చెప్పవలసిందిగా కోరుతూ మేనేజిమెంటు 20-10-92 తేదీగల తమ లేఖలో ఈ విషయాన్ని యూనియన్లకు వ్రాసింది. ఇందుకు సమాధానంగా కార్మికులు తాము ఒప్పందం ప్రకారం పని చేస్తున్నామని వాదించారు. పని భారాలపై ఒప్పందమేదీ లేదని మేనేజిమెంటు వాదించి, కార్మికులు మామూలు ఉత్పత్తిని నిర్వహించాలని సలహా ఇచ్చింది. పని నెమ్మదిగా చేసే పద్ధతులకు సంబంధించి 22-10-92న మేనేజిమెంటు నుండి సమాచారం అందిన మీదట కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు, 22-10-92న తమ కార్యాలయంలో మేనేజిమెంటు, యూనియన్ల మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేసారు. అయినప్పటికీ, గుర్తింపు పొందిన యూనియను కోరినరీతిగా ఇతర అన్ని యూనియన్లను కూడా 24-10-92 తేదీన చర్చలకు ఆహ్వానించడం జరిగింది. కార్మికుల డిమాండ్లపై చర్చించేందుకు వీలుగా మేనేజిమెంటు కొన్ని డిమాండ్లను సమర్పించగా యూనియన్లు ఆ డిమాండ్లను అంగీకరించ లేదు.

చర్చలు ఫలవంతం కాకపోవడంవల్ల, మిల్లుల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయి నందున కార్మికులు చేస్తున్న ఉత్పత్తి స్థాయిని పరిగణనలోనికి తీసుకుంటే ఫ్యాక్టరీని నడపడం లాభదాయకంగా లేనందున శ్రీ కృష్ణా జూట్ మిల్స్ యాజమాన్యం 26-10-92 నుండి లాకౌటును ప్రకటించింది. ఏలూరులోని కార్మిక డెప్యూటీ కమీషనరుముందు ఇరువర్గాల మధ్య ఒక ఒడంబడిక కుదరనందున, ఆయన యాజమాన్యం లాకౌటును ప్రకటించిన విషయమ్మై లేబర్ కమీషనరుకు 31-10-92 తేదీన ఒక నివేదికను సమర్పించారు.

ఈ వివాదాన్ని పరిష్కరించడానికి కార్మిక శాఖ అదనపు కమీషనరు 11-11-92 తేదీన ప్రయత్నాలు ప్రారంభించి ఏర్పాటు చేసిన సమావేశానికి ఇరువర్గాలు హాజరయినాయి. సుదీర్ఘ చర్చల అనంతరం యాజమాన్యం లాకౌటును ఎత్తివేయాలని, కార్మికులు మామూలు ఉత్పత్తిని అందివ్వాలని మామూలు పరిస్థితులు నెలకొన్న పిదప ఉభయ పక్షాలు సహృద్భావ వాతావరణంలో కోర్కెలపై చర్చించుకోవలసిందని కార్మిక శాఖ అదనపు కమీషనరు సూచించారు. అయితే, వారు ఇందుకు అంగీకరించలేదు. 25-11-92, 26-11-92 తేదీలలో మరోమారు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో చర్చల సందర్భంగా లాకౌటును ఎత్తివేయాలని యాజమాన్యం కొన్ని షరతులను విధించింది. కార్మిక సంఘం అందుకు అంగీకరించలేదు.

17-12-92 తేదీన మరో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. చర్చలు 18-12-92న కూడా కొనసాగాయి. గతంలో యాజమాన్యం విధించిన షరతులను అంగీకరించడానికి కార్మిక సంఘాల నాయకులు సుముఖంగా లేరు. అందుచేత, చర్చలలో ఎటువంటి ప్రగతి కనుపించలేదు. 28-12-92 తేదీన మరో సమావేశాన్ని ఏర్పాటు చేయడం

అధ్యక్షా, గౌరవనీయులైన విద్యాధరరావుగారు మాట్లాడుతూ ఇంతకు ముందు మూడు సంవత్సరాల క్రితం లాకవుట్ చేయడం జరిగిందని అన్నారు· ఆ లాకవుట్ జరిగినప్పుడు తెలుగుదేశం పార్టీవారే అధికారంలో ఉన్నారు· వారికి తెలియనిది కాదు - ఎందుకు లాకవుట్ అయిందో· లాకవుట్ కాకముందే నోడ్ చేస్తున్నారని తెలిసిన వెంటనే యాజమాన్యం లేబరు డిపార్టుమెంటుకు లెటరు వ్రాయడం జరిగింది· ఆ లెటరు అందిన వెంటనే లేబరు డిపార్టుమెంటువారు - డెప్యూటీ కమీషనరుగారు 22-12-92న మీటింగు ఏర్పాటుచేసి వారిని పిలిపించి వారితో మాట్లాడటం జరిగింది· మేనేజిమెంటు లాకవుట్ చేసినప్పుడు రికగ్నయిజ్డ్ యూనియన్ ఏడ్లేలే ఉందో వారే మిగిలిన 7 (యూనియన్లతో మాట్లాడాలి అంటే వారిని కూడా పిలిపించి మాట్లాడటం జరిగింది· పిబ్బవలస జూట్ మిల్లు విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని సెటిల్‌మెంటు చేయడం జరిగిందని గౌరవసభ్యులే చెబుతున్నారు· ఇక్కడ ఆ అధికారులు యాజమాన్యంతో కుమ్మక్కయి నోడ్ పేయించారని అంటున్నారు· అధికారులు ఎట్లాగ కుమ్మక్కయినారో నాకు అర్థం కావడం లేదు· మళ్లీ 28వ తేదీన మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది· చర్చలు జరిగిన తరువాత దాని విషయంలో ఏమి చేయాలో నిర్ణయం చేస్తాము·

10 శ్రీ డి· రాజగోపాల్:- మంత్రిగారు యిచ్చిన సమాధానంలో ఏలూరు జూట్ మిల్లు
ము· పరిష్కారం గురించి చెప్పలేదు· అందులో 6000 మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారు· తమరు కార్మిక మంత్రిగా ఇన్‌వాల్వ్ అయి ఏలూరు జూట్ మిల్లు లాకౌట్ ఎత్తి వేయించడానికి ప్రయత్నం చేస్తారా? మీరు బెంగాల్ ఎగ్రిమెంటు గురించి చెప్పలేదు· బెంగాల్ ఎగ్రిమెంటు అమలుపరుస్తారా? లాకౌట్ ఎత్తించవేయడానికి మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఎంత పెద్ద యాజమాన్యం పైనవర్యలు తీసుకోవడానికి వెనుకాడడం జరగదు· లాకౌట్ విషయంలో - అక్కడ నోడ్ డౌను పద్ధతిలో నడుస్తున్నందు వలన లాకౌట్ ప్రకటించడం జరిగింది· వారు యిచ్చిన లెక్కల ప్రకారం పని నోడ్ డౌను పద్ధతిలో నడుస్తున్నది· ఇండస్ట్రీస్ బాగా నడిచినప్పుడు - ఉత్పత్తి బాగా ఉన్నప్పుడు అటువంటి చోట్ల యూనియన్లను, యాజమాన్యాన్ని కూర్చోబెట్టి వారి వారి యొక్క డిమాండ్లను పరిష్కారము చేయడానికి వీలు ఉంటుంది· ఈ వివాదాన్ని పరిష్కరించడానికి ఎడిషనల్ కమీషనరు, యూనియనను, మేనేజిమెంటును కూర్చోబెట్టి మూడు సార్లు నవంబరులో, డిశంబరులోను సమావేశాలు జరిపారు· ఉత్పత్తి పెంచాలని, లాకౌట్ ఎత్తి వేయాలని కోరడం జరిగింది· కాని ఒప్పందము కుదరలేదు· మరల 28వ తేదీన మరొక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది·

(2) చెరకుకు మద్దతు ధరను గూర్చి

శ్రీ పి· నరశింహారెడ్డి (జహీరాబాద్):- అధ్యక్షా, సుగర్‌కేన్ రేటు ఫిక్స్ చేసే విషయంలో రూలు 304 క్రింద నోటీసు యిచ్చినాము· ఫ్యాక్టరీలలో సుగర్ కేన్ సీజను

ప్రారంభమయ్యే ముందు రాష్ట్రములో చెరకు రేటు ఫిక్స్ చేస్తే బాగుంటుంది. లేకపోతే రాష్ట్రములో చెరకు విస్తీర్ణము తగ్గుతుంది. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేటట్లు రేటు ఫిక్స్ చేయడం లేదు. యితర రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్‌లో 460 రూపాయలు పర్ టన్ను ఉంది. బీహార్‌లో 433 చెరకు రేటు పర్ టన్ను ఉంది. హర్యానాలో చెరకు రేటు 490 రూపాయలు పర్ టన్ను ఉంది. చిన్న చిన్న రాష్ట్రాలలో గత సంవత్సరంలోనే రేట్లు పెంచేశారు. ఈ సంవత్సరములో చూసినట్లయితే డీజలు అయిలు రేటు పెరిగింది. ఫెర్టిలైజర్సు రేట్లు పెరిగినవి, లేబరు రేట్లు పెరిగినవి. ఈ విధంగా అన్ని విధాలా రేట్లు పెరగడం వలన రైతు భారముతో కుంగిపోతున్నాడు. చెరకుకు సరైన ధర నిర్ణయించక పోవడం వలన కూడా రైతు నష్టపడుతున్నాడు. చెరకు గానుగ ఆడడం మొదలు అయినది. గత సంవత్సరము చెరకు వేసిన విస్తీరణము చూస్తే 1990-91 సంవత్సరములో 1,90,000 యకరాలు చెరకు వేస్తే యీ సంవత్సరము 1,10,000 వేలకు విస్తీర్ణము పడిపోయింది. రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు. చెరకు పంట వేయక ముందే ప్రోత్సాహక ధర కనుక ప్రకటించినట్లయితే రైతులు ఉత్సాహంగా చెరకు పంట వేయడానికి ముందుకు వస్తారు, ఆ విధంగా చెరకు పంట విస్తీర్ణము పెరగడానికి అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం బెల్లం ధర మార్కెట్‌లో 700 రూపాయలు ఉంది. రైతుకు బెల్లం వలన డబుల్ ప్రొఫిట్ వస్తున్నది. బెల్లంనకు ఆకర్షణ పొంది రైతులు ఫ్యాక్టరీలకు చెరకు సప్లయి చేయడం లేదు. ఒక ఎకరానికి రైతు చెరకు పండిస్తే మన రాష్ట్ర ప్రభుత్వానికి ఆల్కహాల్ వలన 1300 రూపాయల వరకు ఆదాయం వస్తున్నది. వచ్చే ఆదాయంలో రైతుకు కొంత డబ్బు కేటాయించాలి. సెంట్రల్ గవర్నమెంటు రేటు ప్రకటించేది సీజను ఎండ్‌లో ప్రకటిస్తుంది. స్టేటు గవర్నమెంటు ఈ లోపల హాఫ్ రేటు యిస్తారు. చెరకు పంట విస్తీర్ణము తగ్గితే రాష్ట్రానికి దేశానికి ఆదాయం తగ్గుతుంది. ఈ చెరకు పంటను పెంచాలంటే ఇంటర్‌నేషనల్ మార్కెట్‌లో సుగర్ ఎక్స్‌పోర్టు చేస్తే బాగుంటుంది. సుగర్ మినిష్టరు శ్రీ జానీగారికి ఎక్స్‌పోర్టు ప్రమోషను పోర్టుఫోలియో కూడా ఉంది. మన దేశంలో నుంచి సుగర్ ఉత్పత్తి అవుతుంది. జహీరాబాదు, మధురా నగర్‌లో ఉత్పత్తి అయ్యే మొత్తం సుగర్ ఎక్స్‌పోర్టు అవుతున్నది. అటువంటప్పుడు పంట ఎక్కువ పండించి మన రాష్ట్ర రైతులకు ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయాన్ని వచ్చే విధంగా ఎక్స్‌పోర్టు చేసేందుకు జానీగారు ప్రయత్నం చేస్తూ ఉన్నారు. రైతుకు గిట్టుబాటు ధర యివ్వలేకపోతున్నాము. యస్. యస్.ఎఫ్. మేనేజిమెంటు దక్షిణాదిన పెద్ద మేనేజిమెంటు. దీని క్రింద బోధన్‌లో సుగర్ ఫ్యాక్టరీ ఉంది. దీని క్రింద 8 యూనిట్స్ ఉన్నాయి. ఈ మేనేజిమెంటు క్రింద కొన్ని వేల యకరాలు ల్యాండు ఉంది. చెరకు పండించుకునేందుకు వాడుకుంటున్నారు. ప్రతి సంవత్సరము మూడు కోట్ల రూపాయలు నష్టము వస్తూంది. ఈ నష్టాన్ని రైతులపైన రుద్దుతున్నారు. ఈ విధముగా లాస్ ఉండడము వలన ప్రోత్సాహకరమైన ఇన్సెంటివ్స్, లాభములు యిచ్చే పరిస్థితులు లేకుండా పోయినవి. యస్.యస్.యఫ్ ఫ్యాక్టరీని హోల్డింగు కంపెనీగా మార్చుకోమనండి. అప్పుడు ఏ యూనిట్‌కు ఆ యూనిట్‌కు లాభము ఎంత, నష్టము ఎంత అనేది మూడ వస్తుంది. నంద్యాల, హిందుపురం, మిర్యాలగూడెంలలో నష్టము వస్తున్నది. హిందూపురంలో చెరకు

లేదు· మెసినరీ తరలించే అవసరం లేదు· హోల్డింగు కంపెనీగా ఈ యూనిట్స్‌ను పెట్టాలి· మెదక్, మధురానగర్‌లో లాభాలు వస్తున్నాయి కాని రైతులకు దీని మూలంగా బోనస్ యిచ్చే పరిస్థితి లేదు· సెంట్రల్ గవర్నమెంటు ఏ రేటు డిక్లేరు చేస్తున్నది – రాష్ట్ర ప్రభుత్వం అంతకంటే ముందు టన్నుకు 600 రూపాయలు చొప్పున గిట్టుబాటు· ధర వచ్చేటట్లు డిక్లేరు చేయాలని జానీగారిని కోరుతున్నాను· తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ డి· ముద్దుకృష్ణమనాయుడుగారి పేరుతో 21–12–1992 వ తేది ఆంధ్రజ్యోతిలో ఒక స్టేటుమెంటు వచ్చింది· తెలుగుదేశం ప్రభుత్వము హాయములో అప్పటి ప్రతిపక్ష నాయకులు శ్రీ యం· బాగారెడ్డిగారి అధ్యక్షతన ఒక కమిటీని నియమించారని, వారు ధర 500 రూపాయలు టన్నుకు యివ్వాలని సూచించారని స్టేటుమెంటు యిచ్చారు· నేను గౌరవ సభ్యులు శ్రీ డి· ముద్దుకృష్ణమనాయుడుగారితో చెప్పదలచుకున్నాను – అది తప్పుడు స్టేటుమెంటు అని·

శ్రీ యస్· చంద్రబాబునాయుడు:– ..... వారు ఏమి చేశారో చెప్పమనండి.....

శ్రీ పి· నరశింహారెడ్డి:– *** కొంతసేపు కూర్చోండి..... చెబుతున్నాను·

(ఇంటరప్షన్స్)

20 శ్రీ ఎన్·టి· రామారావు:– *** ఏమిటి ఈనాడు ఈ అసెంబ్లీలో? అసెంబ్లీలో మాట్లాడే పద్ధతి ఇదేనా? దయచేసి ఆ మాటలను తొలగించండి·

ఛైర్మన్:– తొలగించాను·

శ్రీ పి· నరసింహారెడ్డి:– థ్యాంక్స్· ఇప్పుడున్న ప్రతిపక్ష నాయకులు మానరబుల్ ఎన్·టి· రామారావుగారు, మేము అప్పుడు చెరకు రైతుల ఉద్యమాన్ని లేవతీసినప్పుడు, మాకు మద్ధతు ధర ఎక్కువ చేయాలని రైతులు వాళ్ల స్వంత ఖర్చులతో లారీలవెన్న, బండ్లవెన్న ఇక్కడకు వచ్చినప్పుడు, ఒక ఐదు నిముషాలు టైం ఇవ్వండి మా విన్నపాన్ని సబ్‌మిట్ చేసుకొంటాము అని అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న ఈ ప్రతిపక్షనాయకుడిని రిక్వెస్ట్ చేస్తే, నాకు టైం లేదు పో అని వందలాది మంది వేలాది మంది చెరకు రైతులను జిపిఆర్ బాబు నుండి వచ్చిన రైతులను వాపసు పంపారు· అటువంటి ఈ ఎన్·టి· రామారావుగారు.....

(ఇంటరప్షన్స్)

నేను హ్యావ్ చేస్తాను· ఇది నిజం కాకపోతే నేను నా సభ్యత్వానికి రాజీనామా చేస్తాను· ఎన్·టి·ఆర్· ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, రైతులను రెండు నిముషాలు చూచే పరిస్థితిలో

XXX Expunged as ordered by the Chair.

లేకుండె. ఇటువంటి ఎన్.టి. రామారావుగారు, తెలుగుదేశం సభ్యులు ముద్దుకృష్ణమ నాయుడుగారు తప్పుడు ప్రచారము చేస్తూ, మా పార్టీని బదనాం చేస్తున్నాడు. అందులో ఈ సేట్‌మెంట్ నిర్ధారణ. అసలు విషయం ఏమిటంటే బాగారెడ్డిగారిని కమిటీకి అధ్యక్షులుగా చేసినది డా. చెన్నారెడ్డిగారు. వారు అప్పుడు ముఖ్యమంత్రి 1989-90లో అప్పుడు ఒక కమిటీని వేసి, దాన్ని పరిశీలన చేసి, రిపోర్టును సబ్‌మిట్ చేయమని అనింది డా. చెన్నారెడ్డిగారు. ఆయన కమిటీ రిపోర్టు ఇచ్చారు. ఆ కమిటీ రిపోర్టులో వారు సలహా ఇచ్చారు. ప్రభుత్వము దాన్ని ఒప్పుకున్నారు. ఆ తరువాతనే టాక్స్ పెంచారు. ఆ తరువాతనే ధరను పెంచారు. ఆ తరువాతనే అన్ని సౌకర్యాలు మా కాంగ్రెసు ప్రభుత్వము చేస్తూ వుంటే, ఓర్వలేని తెలుగుదేశం మిత్రులు, ఓర్వలేని మిత్రుడు ముద్దుకృష్ణమ నాయుడు, ఆనరబుల్ అల్లుడుగారు అన్ని విధాలుగా మాకు ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేసి, తప్పుదారి పట్టిస్తున్నారు. ఈ ఒక విషయాన్ని ఈ ఆగష్టు హౌస్ ముందు తెలియ జేస్తున్నాను. ఈ సేట్‌మెంట్‌ను మీ పరిశీలన కొరకు పంపిస్తున్నాను. ఇది ఎంత అబద్ధపు సేట్‌మెంటో పరిశీలన చేయాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను. థాంక్యూ వెరీ మచ్.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఇక్కడ రెండు ముఖ్యమైన విషయాలున్నాయి. ఎవరు ఏమి చేశారు, బాగారెడ్డిగారు వచ్చిన తరువాత అనేది అందరికి తెలుసు. కాబట్టి, అది ఇక్కడ అప్రస్తుతం. ఒక వాస్తవాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. ఈ సంవత్సరం 92-93కు క్రషింగ్ సీజన్ ఇదివరకే స్టార్ట్ అయింది. ధర పెరగలేదు. ప్రభుత్వాన్ని ఇక్కడ కోరేది సెంట్రల్ గవర్నమెంటు ధర ఇది అని చెప్పి, అంతటితో వూరుకోకుండా, మొత్తం సెంట్రల్ గవర్నమెంటు ఎంత ప్రకటించినా, దానికి మ్యాచింగ్‌గా కలిపి మొత్తం 8.5 కు రు. 400 లు వుండేట్లు ప్రకటించి తీరాలని కోరుతున్నాను. ఇప్పుడు ఏదయితే ఇస్తున్నారో టన్‌కు రు. 15 లు స్పెషల్ ఇన్‌సెంటివ్ ఖచ్చితంగా ప్రకటించాలని, గత సంవత్సరము రు. 15 లు ప్రకటించినప్పటికి చాలా ఇబ్బందులు ఉరిగాయి. చాలా ఫ్యాక్టరీలు మొన్నటివరకు పే చేయలేని పరిస్థితిలో వుండినవి. ఎన్.ఎస్.ఎఫ్.లో ఇప్పటి వరకు కొంత ప్రకటించని పరిస్థితి వుంది. మంత్రిగారు స్పష్టంగా ఇక్కడ నుండే ఇస్తామని ప్రకటించాలి. అలాగే పర్చేజ్ టాక్స్ కానీ, ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ ఏదయితే రు.50 లుగా క్యాష్ ఇవ్వాలని అడుగుతున్నామో, దాన్ని కంటిన్యూ చేసే విధంగా ప్రకటించాలని, వెర్నెటీ మిక్స్‌లో వుండే దానిలో రు. 35-45లు ఇస్తామని చెప్పారు. కొన్ని ఫ్యాక్టరీలలో ఇచ్చారు. కొన్ని చోట్ల కొన్ని ఇబ్బందులవల్ల ఇవ్వలేదు. అన్ని ఫ్యాక్టరీలలో ఇచ్చే విధంగా చేయాలి. గతములో బాగారెడ్డిగారు చేసిన సిఫారసులను అమలుచేయలేదు. అవి అమలు చేయాలని కోరుతున్నాను. ఈ సంవత్సరము ప్లాంటేషన్ చేయబోతున్నాము. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి 40 శాతం పడిపోయింది. మీరు వచ్చే సంవత్సరం కూడా ధర ఈ విధంగా వుంటుందని ప్రకటించకపోతే, చెరుకు పెట్టడానికి రైతులు సిద్ధంగా లేరు. కాబట్టి, దీన్ని ప్రకటించాలని కోరుతున్నాను. దానికి ప్రత్యేకంగా 8.5 కి రు. 500 లు వుండాలని, అంతేకాకుండా, ఏదయితే ఫ్యాక్టరీ ముందుకు వచ్చి, సీడ్, ఎరువులు ఫ్రీగా ఇచ్చే పరిస్థితిలో వుంటే, ప్రభుత్వము తరపు నుండి ఎలాటి ఇబ్బంది

లేకుండా – గతంలో ఫయినాన్స్ డిపార్ట్‌మెంటు క్లియరెన్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన పరిస్థితి వుంది· సుగర్ కమీషనర్ చీక్కులు ఎదుర్కొనవలసిన పరిస్థితులున్నాయి· ఇవేమీ చేయకుండా వచ్చే క్రషింగ్ సీజన్‌కు 8·5 కు రు· 500 లు వుండి, మొత్తంగా రు· 700 లు వుండేట్లుగా ప్రకటిన చేస్తేతప్ప, రైతు చెరకును పెట్టే పరిస్థితిలో లేడు· అది కూడా ఈ సభా ముఖంగా ప్రకటించాలని మీ ద్వారా కోరుతున్నాను· ఏదో చేస్తామని రైతును మభ్యపెట్టే పరిస్థితిలో వుండకూడదు· కనీసము ఈ సంవత్సరమైనా రెమ్యునరేటివ్ ప్రయిస్ రానిచోట ఎవరయినా రైతుకు ఒక రూపాయి వచ్చే విధంగా వుంటే బెల్లం తయారుచేసుకోడానికి ముందుకు వస్తే, వారికి ప్రభుత్వము ప్రోత్సాహము ఇవ్వాలి· నాన్‌జోన్ ఏరియాలో చెరకు తీసుకొనడానికి, లేకపోతే బెల్లం తయారు చేసుకొనడానికి మీకు పర్మిషన్ ఇస్తేనే రైతుకు చెరుకు పెట్టే పరిస్థితి వుంటుంది·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, చెరకు ప్రధానమైన పంట అసి అందరికి తెలుసు· ఇప్పుడు అన్ని పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి· ఒక ఎకరాకు రు· 12,500 అయింది· దాన్ని బట్టి రైతుకు గిట్టుబాటు ధర రావలసి వుంది· ఈ ప్రభుత్వము రేట్లను సవరించవలసిన అవసరముంది· కేంద్ర ప్రభుత్వము కూడా సవరించవలసిన అవసరముంది· నేను, ప్రధానంగా టన్నుకు రు· 600 లు రైతుకు ఇస్తేనే గిట్టుబాటు ధర అవుతుందని మనవిచేస్తున్నాను· ప్రత్యేకంగా మంత్రిగారు దీన్ని ఆలోచన చేయాలి· అదేవిధంగా స్టేట్ గవర్నమెంటు కూడా రు· 55 లు ఇన్సెంటివ్ ప్రయిస్ క్వింటాల్‌కు ఇవ్వవలసిన బాధ్యత వుంది· రు· 16లు పర్చేజ్ టాక్స్ కూడా మనము ఇవ్వవలసిన అవసరముంది· రు· 15 లు ఇన్సెంటివ్ కూడా మొన్ననే ముఖ్యమంత్రిగారు లాభసాటిమైన ఇస్తామని అన్నారు· అది కూడా ఇవ్వాలి· ఈ సంవత్సరం చెరకు ఉత్పత్తి పడిపోయింది· పోయిన సంవత్సరం 85 లక్షల టన్నుల ఉత్పత్తి వుంటే 55 లక్షల టన్నులకు పడిపోయింది· దీనికి ప్రధాన కారణము కేంద్ర ప్రభుత్వం యొక్క పాలసీ· స్టేట్ గవర్నమెంటు యొక్క సహకారము లేని పర్యవసానంగానే ఇప్పుడు రైతు చాలా బాధపడుతున్నాడు· కాబట్టి, ఏ ఏ పరిశ్రమలకు ఏ ఏ ధరలు ఇస్తున్నారో, ఇన్సెంటివ్ ఎట్లా ఇస్తున్నారో వివరాలు చెబితే, మన రైతులు ఫ్యాక్టరీలకు చెరకు తీసుకొని వస్తారు· ఖండసారి పరిశ్రమకు కూడా అదనంగా ప్రయిస్ ఇస్తున్నారు· దానికంటే ఎక్కువ ఇస్తేనే గిట్టుబాటు ధర అవుతుంది· మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసి వుంటుంది· ఖండసారి పరిశ్రమలకు జి·ఓ· ఇష్యూ చేయాలి· రు· 600 లు టన్నుకు రైతుకు ఇవ్వవలసి వుంటుంది· లేకపోతే మేము ప్లానిక్యూట్ చేస్తామని చెప్పి, ఖచ్చితంగా చర్యలు తీసుకోవలసి వుంటుంది· ఈనాడు క్వింటాల్ వెయ్యి రూపాయలుంది· కాబట్టి, రైతుకు రు· 600 లు ఇస్తేనే, ఇంకా రు· 400 లు వాళ్లకు మిగులుబాటుంటుంది· దీన్ని ఆలోచన చేసి, వెయ్యి రూపాయల ప్రయిస్ ఇప్పించేదానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రభుత్వం రెకమెండ్ చేయాలని మనవిచేస్తూ, మంత్రిగారు వివరాలతో స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ జె. రత్నాకరరావు:– అధ్యక్షా, ఈ సీజాం సుగర్ ఫ్యాక్టరీ, మెట్‌పల్లి మా 12.3 నియోజకవర్గంలో ఉంది. మా రెండు నియోజకవర్గాలకు సంబంధించినటువంటి బుగ్గారం, మె. మెట్‌పల్లిలలో ఇంతవరకు ఆ ఫ్యాక్టరీ 12,500 టన్నులు అప్పుడు క్రషింగు అయ్యేది. ఇప్పుడు దానిని 2,500 టన్నులు చేసినారు. అక్కడ ఇప్పుడు గానుగ అడడం లేదు. అక్టోబరు, నవంబరులో స్టార్టు కావలసినది ఇప్పటివరకు కాలేదు. రెండు మాసాల క్రితం చెరకు కొట్టి గానుగ ఆడినట్టు ఉండి ఉంటే రెండవ పంట కూడ తీసుకునే అవకాశం ఉండేది. అక్కడ రైతులు రెండవ పంట కూడ కోల్పోయారు. ఆ ఉత్పత్తి ఎప్పటినుంచి మొదలు అవుతుంది అనే విషయం ఇప్పటికి కూడ 15 వ తేదీ అని చెబుతున్నారు. మరి మంత్రిగారు ఖచ్చితంగా ఒక డేటు చెబితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అక్కడ ఈ రోజు వరకు చెప్పడం లేదు. అది కాకుండా ఈ రోజు మంత్రిగారు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రకటించవలసినటువంటి రేటు కూడ రాలేదు అని చెబుతున్నారు. అది వచ్చినా రాకపోయినా స్టేటు గవర్నమెంటుకి సంబంధించింది ఏదైతే ఉందో దానిని మంత్రిగారు ఈ రోజు ఈ సభలో చెప్పాలని కోరుతున్నాను. 16, 15 రూ.లు బోనసు ఇచ్చినాము అన్నారు. గత సంవత్సరంది ఇప్పటివరకూ కూడ ఇవ్వలేదు. కనీసం మొన్న విడుదల చేసినాము అని మంత్రిగారు చెప్పినారు. మరి ఈ రోజు వరకు ఇవ్వలేదు. రైతులు అంతా గత సంవత్సరందే రాలేదు అని చెబుతున్నారు. కాబట్టి వెంటనే ఇవ్వమని చెప్పండి. బ్యాన్సు పోర్టుకి సంబంధించినటువంటి కూడ పెంచాలనే అభిప్రాయం రైతులు వెళ్ళ బుచ్చుతున్నారు దయవుంచి దానిని పెంచమని చెబుతూ దానిని కనీసం 450 రూపాయలుగా మంత్రిగారు ప్రకటించాలని చెప్పి తమ ద్వారా కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, నా ఈ స్టేటుమెంటు చదివిన తరువాత సభ్యులు అడిగిన ప్రశ్నలు అన్నిటికి జవాబు చెబుతాను. చిన్న స్టేటుమెంటు, పెద్ద స్టేటుమెంటు ఏమీ కాదు. ఇది అయిన తరువాత వాళ్ళు అడిగిన దానికి సమాధానం చెబుతాను.

ప్రతీ సంవత్సరం చెరకు గానుగాడే సీజను ప్రారంభంలో, రైతులకు చెల్లించవలగిన చట్టబద్ధమైన కనీస ధరను కేంద్రప్రభుత్వం ప్రకటిస్తుందని సభకు తెలియపరచడమయింది. ఈ ధర ఆధారంగా, ప్రభుత్వరంగంలోని ఫ్యాక్టరీలు, సహకార,

ప్రయివేటు రంగాలలోని ఫ్యాక్టరీలతో సహా అన్ని చక్కర ఫ్యాక్టరీలు చెల్లించవలగిన రాష్ట్ర నిర్ధారిత చెరకు ధరను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది· మన రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ ఈ రాష్ట్ర నిర్ధారిత చెరకు ధరను నిర్ణయించడమయింది· రాష్ట్ర నిర్ధారిత చెరకు ధర, చట్టబద్ధమైన కనీస ధర – రెండు కూడా 8·5 శాతం దిగుబడి ఆధారంగా చెరకు ధర చెల్లింపుకు తత్సమానమైనట్టివి· 1991-92లో కేంద్రప్రభుత్వం ఆ సంవత్సరానికి చట్టబద్ధమైన కనీస ధరను మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ· 260/- లు గాను, 1992-93 సంవత్సరానికి చట్టబద్ధమైన కనీస ధరను మెట్రిక్ టన్నుకు రూ· 270/-లు గాను ప్రకటించింది· 8·5 శాతం దిగుబడితో 1991-92 గానుగాడే కాలానికి రాష్ట్ర నిర్ధారిత చెరకు ధరను మెట్రిక్ టన్నుకు రూ· రు· 295/-లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది· ఎరువులు, ఇతర అవసర వస్తువుల ధరను పెరగడం వంటి చెరకు సాగులోని సమస్యలకు సంబంధించిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి, 1992-93లో రూ· 325/- ల మొత్తాన్ని చెల్లించాలని అంటే 1991-92 చెల్లించిన రూ· 35/-లకు బదులుగా చట్టబద్ధమైన కనీస ధరకు మించి రూ· 55/-ల అదనపు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించింది· తదనుసారంగా, కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరంలో ప్రటించిన రూ· 270/-ల చట్టబద్ధమైన కనీసధరపై 1992-93 గానుగాడే కాలంలో రైతులకు చెల్లించదగి ఉండేతాత్కాలిక చెరుకు ధర 8·5 శాతం దిగుబడితో మెట్రిక్ టన్నుకు రూ· 325/-లుగా ఉంటుంది· అయితే, ఇది తాత్కాలిక చెరుకు ధర మాత్రమే· ఇది 1992-93 సంవత్సరానికి ఆశించిన చట్టబద్ధమైన కనీస ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాతచేసే సవరణకు లోబడి వుంటుంది· రాష్ట్రంలోని చెరకు ఉత్పత్తిదార్లకు ప్రతిఫలదాయకమైన చెరకు ధరను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది· కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన కనీస ధరను ప్రకటించడానికి ముందు, వారు కూడా ఎరువుల ధరలు, ఇతర అవసర వస్తువుల ధరలలో పెరుగుదల వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నందున, కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని ఆశించిన చెరకు ధర కూడా రైతులకు హ్రాత్సాహకరంగా ఉండగలదు· సవరించిన చెరకు ధరను కేంద్ర ప్రభుత్వం సవరించిన ధరకు ప్రకటించిన వెనువెంటనే, రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ ధరను సవరించి, రైతులకు ప్రతిఫలదాయకమైన చెరకు ధర లభించేటట్లు చూడడానికి కృషిచేస్తుంది·

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణఖేడ్):- అధ్యక్షా, స్టేట్ సపోర్టు ధర ఎంత ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం సపోర్టు ధర ఎంత ఇస్తుంది? మంత్రిగారు దీనిపైన క్లియరుగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, నేను వివరముగా చెప్పాను. వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరానికి చెరుకుధర ప్రకటిస్తుంది అని చెప్పింది గాని ప్రకటించ లేదు. మేము ఎదురు చూస్తున్నాము ఏడ్నైనా ప్రకటిస్తారని. ఈ లోపల సభ్యులు చెప్పినట్టుగా సీజను మొదల్నైంది. రైతులు తమ చెరుకును ఫ్యాక్టరీలకు తోలుతున్నారు. క్రషింగు జరిగిపోతున్నది. తోలిన చెరుకుకు కొన్ని బిల్లులు ఇవ్వాలి. ఈ విధంగా రైతుసంఘాలు గాని, శాసనసభ్యులుగాని అనేక రోజులనుంచి ప్రభుత్వానికి రిప్రజెంటు చేయడం జరిగింది. దీంట్లో అన్ని వర్గాలకు సంబంధించి సమాన దృష్టితో చేస్తూ నేను సి.పి.ఐ.కి సంబంధించిన రైతుసంఘంతో, సి.పి.ఎం. కి సంబంధించిన వారితో తెలుగుదేశంకు సంబంధించిన శోభనాద్రీశ్వరరావుగారు ఎం.పి.తో కూడ డిస్కస్ చేయడం జరిగింది. శాసన సభ్యులందరితో వాళ్లతో కూడ డిస్కస్ చేయడం జరిగింది. వాళ్ల ఆవేదన సరిఅయినదే. ఇప్పటికే రైతుకి తక్కువ ధర వస్తున్నది. పరిశ్రమలు కాస్త దెబ్బతినే వైపుకి వెళ్లుతున్నాయి. దీనిని ఎట్లా అయినా సరే చేయాలి అనే ఆవేదన వాళ్లతోబాటున్నేను కూడ పాలు పంచుకోడానికి వెనుకాడడంలేదు. ఏడ్నైనా సరే ఒక సరి అయిన ఆలోచన చేసి రైతుకి గిట్టుబాటు ధర ఇస్తేనే గాని రైతు రాబోయే కాలంలో చెరుకువేసే పరిస్థితిలో లేదు అని అనుకునే అవకాశాన్ని కూడ ప్రభుత్వం గుర్తించింది అని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. అందుకోసమే పోయిన సంవత్సరంకంటే కూడ ఈ సంవత్సరం కాస్త ఆశాజనకమైన ధర ఉన్నకి ఇవ్వాలి అనే యోచన, ప్రభుత్వం చేస్తుంది అని మనవి చేస్తున్నాను. అందుకనే పోయిన సంవత్సరం 35 రూపాయలు రాష్ట్రప్రభుత్వం తరఫున ఇచ్చిన దానిని తిరిగి 55 రూపాయలు పూర్వపు పద్ధతికి తీసుకురావడం కోసం మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఉన్నకి 55 రూపాయలు స్టేట్ సపోర్టు ప్రయిసుగా కూడ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రకటించడం జరిగింది. అన్నమాట నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, గౌరవసభ్యులు నరసింహారెడ్డిగారు చెప్పారు. అన్నీ మీరు పోల్చుకుని చూస్తే 1980-81లో రాష్ట్రప్రభుత్వం 55 రూపాయలు ఇచ్చింది. 1982-83లో 55 రూపాయలు, 1983-84 లో 50 రూపాయలు, 1984-85లో 55 రూపాయలు, 1985-86లో 30 రూపాయలకు దించడం అనేది జరిగింది. ఇది మేము చేయలేదు. ఎవరు చేశారో ఆ వివరాలకు పోదలచుకోవడం లేదు. 1986-87 కుగాను 35 రూపాయలు 1987-88 కి 20 రూపాయలు 1988-89 కి 45 రూపాయలు 1989-90 కి తిరిగి 55 రూపాయలు ప్రకటించడం అనేది జరిగింది. 1990-91 లో దీనిని కొనసాగించడానికి అలాగే 1991-92 లో పోయిన సంవత్సరం సీజనులో ఫ్యాక్టరీల పరిస్థితి దృష్టిలో పెట్టుకుని పేయింగు కెపాసిటీ లేదు అనే ఆలోచనతో దానిని 35 రూపాయలు చేయడం జరిగింది. అయితే దాని అనుభవములో ప్రభుత్వానికి పరిస్థితి ఏది ఎదుర్నైంది అంటే ఈ ధరవల్ల రైతులు శాటిస్ఫై కాలేదు. తృప్తికరంగా లేరు. మార్కెట్‌లో ఇతర కమర్షియల్ క్రాప్సుకి అధిక రేటు రైతు పొందుతున్నాడు మీర్నీగాని ప్రక్క గాని. ఈ విధంగా ఉన్నప్పుడు చెరుకు ఎందుకు చేయాలని రైతు అన్నమాట అక్కడక్కడ వినిపించింది. రైతులతో మాట్లాడేప్పుడు రైతు సంఘాలతో మాట్లాడేప్పుడు కూడ అదేవిధమైన భావన వారు వ్యక్తం

చేయడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను· అందుకనే తిరిగి రాష్ట్రప్రభుత్వం వంతుగా 55 రూపాయలు ప్రకటన చేయాలని తొందరతోబాటు ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ తప్పనిసరిగా అది ప్రయివేటు సెక్టారీలో ఉన్న ఫ్యాక్టరీ కావచ్చు· కోపరేటివ్ సెక్టరులో ఉన్న ఫ్యాక్టరీ కావచ్చు· ప్రభుత్వరంగంలో ఉన్న ఫ్యాక్టరీ కావచ్చు· ఖచ్చితముగా ఇవ్వాలి అనే ఆదేశాలు మేము ఇవ్వడం అనేది జరిగిందనే మాట కూడ నేనుఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· ఆశాజనకంగా కేంద్రంవైపు చూస్తున్నాము· వాళ్ళకనుక ఇంకా కాస్త మంచిరేటు కనుక ఇస్తే అదీ ఇదీ బేరీజు వేసి ఒకేమారు 600 రూపాయలకి అయితే నేను చేరలేను గాని మరి గత సీజనులో ఇచ్చిన దానికి దిగజారకుండా మధ్యలోనికి తీసుకురావడం కోసం మా ప్రయత్నం అన్నది ఉన్నది· కేంద్రప్రభుత్వం ధర ప్రకటన చేసిన తరువాత మరల ఇంకొకసారి మనందరము కూర్చుని ఒక మంచి రేటు వచ్చేటట్లుగా మనం కార్యక్రమం తీసుకుంటానని అనేమాట కూడ నేను మనవిచేస్తూ ఇప్పుడు ఈ సభలో ప్రకటించిన 325 రూపాయలమీద ఏయే ఫ్యాక్టరీలలో ఖచ్చితముగా అంత ఎమవుంటు పే చేయాలి అనేమాట కూడ నేను
40 ఈ సందర్భంగా ఈ సభకు తెలియజేస్తున్నాను· ఇప్పుడు ఈ సభలో ప్రకటించిన రు· 325 మీద అయా ఫ్యాక్టరీలలో ఖచ్చితంగా ఉంది· ఎమౌంట్ పే చేయాలనే మాటకూడా నేను ఈ సందర్భముగా ఈ సభలో తెలియజేస్తున్నాను· దానిలో ప్రత్యేకంగా చక్కెరనగర్ బోధన్‌లో ఉన్నప్పుడు రు· 483 తక్కువ లేకుండా పే చేయాలనేటటువంటి మాట ప్లస్ ఏదయితే కేంద్ర ప్రభుత్వం నిర్ధారణ చేస్తుందో అది కూడా దానికి ఏడ్ అవుతుందని కూడా నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· అలాగే మధునగర్ రు· 474, మెట్‌పల్లి రు· 462, మెదక్ రు· 516, బొబ్బిలి రు· 434, సీతానగరం రు· 467, హిందూపూర్ రు· 468· ఇవి కాకుండా కేంద్రప్రభుత్వం ఏదయితే ఇస్తుందని ఎదురుచూస్తున్నామో దానికి ఇది ఏడ్ అవుతుంది· దీనికి అన్నిటికి కేంద్రప్రభుత్వం ఇచ్చేదిఅల్లా ఏడ్ చేయడం జరుగుతుంది· కోపరేటివ్ రంగములో ఉన్న అమాదానవలస రు· 431, అనకాపల్లి రు· 401, చిత్తూరు రు· 431, చోడవరం రు· 451, ఏటికొప్పాక రు· 466, హనుమాన్‌జంక్షన్ రు·431, కొత్తూరు రు· 411, తెనాలి రు· 391, నిజామాబాదు రు· 471, పాలేరు రు· 431, పాలకొల్లు రు· 401, తొండవ రు· 451, రేజిగుంట రు· 441, భీమసింగి రు· 441, భీమడోలు రు· 451· ఈ విధంగా ఖచ్చితముగా ఈ ఫ్యాక్టరీలు – కోపరేటివ్ రంగములో ఉన్నది కాని ప్రభుత్వరంగములో ఉన్నవి కాని ఖచ్చితముగా ఈ రేటు ఇవ్వాలని చెప్పేసి ప్రకటన తప్పనిసరిగా అని ఈ హవుస్‌లో నేను ఇస్తున్నాను· దానితరువాత కేంద్రప్రభుత్వం ఏమీ చెపుతుందో చూద్దాము· మరల ఇంకొకసారి మనము రైతుసంఘాలు, సంబంధిత ఎమ·ఎల·ఏ·లు అందరు కూర్చుని దీనిపైన ఇంకొకసారి కూర్చుని ఇంకా అదనముగా ఎంతవరకు చేయగలుగుతాము ఆ మేరకు తిరిగి ప్రకటన చేద్దామని కూడా మనవిచేస్తూ – వెంకటేశ్వరరావుగారు రు· 15 పేమెంటు చేయలేదు ఎన్·ఎస్·ఎఫ్· అని చెప్పారు· ఇది పే చేయడం జరిగిందని చెప్పి తెలియజేస్తున్నాను· వారిదగ్గర ఉన్న డబ్బులలో వారు పే చేసినా పే చేయకపోయినా ప్రభుత్వానికి, రైతుకు ఇవ్వవలసిన రు· 15 బాకీని వెంటనే చెల్లించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది· ఇప్పుడు ఇక్కడే ఆఫీసర్స్‌ని నేను అడగడం జరిగింది· పే చేశామనే మాట వారు చెప్పడం జరిగింది· అలాకాని పక్షంలో రేపటి లోపల డబ్బులు రైతులకు చేరేటట్లుగా చేస్తామనే మాట కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను·

శ్రీ టి. సీతారామ్:- మంత్రిగారు 92-93 సంవత్సరం చెరుకుధర నిర్ణయించడములో మరి చాలావరకు వివరణ ఇవ్వడం జరిగింది. కాని మేము స్పెసిఫిక్‌గా రైతు ఇంటరెస్ట్‌ను దృష్టిలో పెట్టుకొని - ఈవేళ రైతు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడో, ఆందోళనవైపు వెడుతున్నారో వారికి తెలియనిది కాదు. ఈవేళ మార్కెట్లో వంటకలప టన్ను వెయ్యి రూపాయలు ఉంది. ఈవేళ మీరు చెరుకుకు కనీస మద్దతుధర ప్రకటించడానికి ఇటు రాష్ట్రప్రభుత్వం అటు కేంద్రప్రభుత్వం తటపటాయిస్తూ ఉంటే నిజముగా ఇది రైతుల యొక్క దురదృష్టకరమైన పరిణామమని నేను ఈ సందర్భముగా మనవిచేస్తూ మేము స్పెసిఫిక్ పాయింట్స్‌మీద డిమాండ్ చేస్తున్నాము. ఈ చెరకు మద్దతు ధర అనేటటువంటిది ఈవేళ యూనిఫార్మల్‌గా, కోపరేటివ్‌లో కానివ్వండి, ప్రభుత్వ రంగములో కానివ్వండి టన్నుకు కనీస మద్దతుధర రు. 550 ప్రకటించమని చెప్పి ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాము, డిమాండు చేస్తున్నాము. అదే పద్ధతిలో ట్రాన్స్‌పోర్టువంటిది చెప్పారు. సబ్సిడీ ఇస్తున్నాము అని. అసలు ఎంత సబ్సిడీ ఇస్తున్నారు? అక్కడ టన్నుకు ఇస్తున్నారా, లేదు లారీని బట్టి ఇస్తున్నారా, దానిని ఎంతవరకు పెంచబోతున్నారు అనేటటువంటిది. అలాగే ఈవేళ సీడ్ ఉంది. అందులో డిఫరెంట్ క్వెండ్స్ ఆఫ్ సీడ్ మనము ఇస్తున్నాముఅక్కడ సాయల్స్‌ను బట్టి, మీరు సీడ్‌కి వెర్నేటీని బట్టి సబ్సిడీ ఎంత ఇస్తున్నారు చెరుకు విధానానికి సంబంధించినంత మేరకు? అలాగే ఈవేళ కటింగ్ ఛార్జెస్ ఉన్నాయి రైతుకు. ఈ కటింగ్ ఛార్జెస్ అనేటటువంటివి పూర్తిగా ఫ్యాక్టరీ భరింపుకోవలసిన అవసరాన్ని ఈ సందర్భముగా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. కాబట్టి వీటికి సంబంధించినటువంటి డిమాండ్స్‌కు వివరణ ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. విఠల్‌రెడ్డి (రామాయంపేట):- ఇప్పుడు ఏదైతే సాలీనా మూడుకోట్ల రూపాయల నష్టానికి దారితీస్తున్నదో అటువంటి వ్యవసాయ క్షేత్రం నిజామాబాద్‌లో దానిని అమ్మే ప్రతిపాదన ఏమైనా ఉందా? మరి యూనిట్‌వైజ్ లాభనష్టాలు తీసి ఎక్కువ ఏదయితే ఆదాయాన్ని ఇస్తున్నదో దానికి ఇన్‌సెంటివ్స్ ఎక్కువ ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా మెదక్ ముంబోజిపల్లిలో షుగర్ ఫ్యాక్టరీ ఏదయితే ఉందో అక్కడ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఎన్‌హాన్స్ చేయలేదు. దానికి కూడా డిస్టెన్స్‌ను బట్టి ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఎన్‌హాన్స్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:- గౌరవసభ్యులు సీతారామ్‌గారు అడిగినట్లు ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడి గతములో ఇవ్వకపోయినా రైతుకి ఇబ్బంది జరుగుతుందని కంపల్సరీగా ప్రతి ఫ్యాక్టరి ప్రైవేటు రంగములో కాని, కోపరేటివ్ కాని ఉన్నవి లాభములో ఉన్నా నష్టాలలో ఉన్నా తప్పకుండా రైతుయొక్క బాధను పంచుకోవాలనే నిర్ణయముతో కంపల్సరీగా ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ ఇవ్వాలని చెప్పేమాట - దానికి నేను ఏమీ సూచన వేశాను అంటే రైతు మీటింగులోనే ఇటు మేనేజిమెంటు, అటు రైతుల ప్రతినిధులను, అందరిని కూర్చోపెట్టుకొని కిలోమీటర్‌కు ఇంత అని చెప్పేని నిర్ణయం చేయండి. అది 75 పైసలు ఇస్తారో, రూపాయి ఇస్తారో, 75 పైసలకు తక్కువ లేకుండా దానిని నిర్ణయం చేయండనే మాట నేను వాడికి సూత్రప్రాయంగా, గ్రైడెన్స్‌గా వారికి ఇవ్వడం జరిగిందని సీతారామ్‌గారికి మనవి చేస్తున్నాను. తరువాత సీడింగ్ టైములో సబ్సిడీ ఇవ్వాలని అనేది ప్రతి ఫ్యాక్టరీకి చెప్పాము.

ప్లాంటింగ్ టైములో సబ్సిడీ అనేది దాదాపు రు. 20 నుంచి రు. 60 వరకు వివిధ ఫ్యాక్టరీలలో అది ఇవ్వవలసిన అవసరం ఉంది. ఒకవేళ మీ ఫ్యాక్టరీలలో ఇవ్వకపోతే ఖచ్చితముగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని మాట సభకు మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

ఇచ్చిన సబ్సిడీ పట్టుకోరు. రికవరీ చేసుకోరు. లోన్ కనుక ఇస్తే, రైతు పంట వేసుకున్నప్పుడు లోన్ కనుక ఇచ్చినట్లయితే ఆ లోన్‌ను మాత్రం బిల్స్‌లో రికవర్ చేసుకుంటారు.

శ్రీ జె. రత్నాకర్‌రావు:- మెట్‌పల్లి ఫ్యాక్టరీ ఎప్పుడు స్టార్ట్ అవుతుందో చెప్పాలి.

శ్రీ మహమ్మద్ జానీ:- మెట్‌పల్లి ఫ్యాక్టరీ ఎక్స్‌టెన్షన్ వర్క్ జరుగుతున్నది. గౌరవసభ్యులు నా దగ్గరకు వచ్చినప్పుడు కూడా నేను వారికి తెలియజేసాను. 1250 కెపాసిటీ కలిగిన మెట్‌పల్లి ఫ్యాక్టరీని 2500 కు పెంచడంకోసం ముమ్మరంగా చాలా స్పీడ్ వర్క్ జరుగుతోంది. దానికోసం మేము ఇన్‌టైమ్‌లో స్టార్ట్ చేయలేకపోయాము. జనవరి 8 తరువాత 15 లోపల ఎప్పుడయినా స్టార్ట్ చేస్తామనే మాట మనవి చేస్తున్నాను. మధునగర్ ఆల్‌రెడీ స్టార్టెడ్.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (కామారెడ్డి):- మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే నా ప్రాంతములో చెరకు చాలా ఉంది. సుమారు 32వేల ఎకరాలలో చెరకు ఉంది. అక్కడ షుగర్ ఫ్యాక్టరీ విషయములో గవర్నమెంటు ఈ సంవత్సరం ఏమైనా పాలసీ చేంజ్ చెయ్యాలందుకు ఆలోచన చేస్తున్నారా లేకపోతే ఎన్.ఎస్.ఎఫ్. ద్వారా కొత్త ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నారా? లేకుంటే ప్రైవేటు సెక్టారులో మీరు ఏమైనా ప్రయత్నం చేసి మా ప్రాంతానికి తెచ్చే ఏర్పాటు చేస్తున్నారా? అలాగే ఇన్‌సెన్‌టివ్స్ రు. 50 గత సంవత్సరం ఇచ్చారు. మరి ఈ సంవత్సరం కూడా ఇస్తారా?

150 శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్ష, కామారెడ్డి ప్రాంతంలో షుగర్‌కేన్ ఎక్కువగా ఉంది. అక్కడ షుగర్ ఫ్యాక్టరీ పెడతారా అన్నారు. దాదాపు 3,500 టన్నుల కెపాసిటీ కలిగిన బోధన్ షుగర్ ఫ్యాక్టరీ కెపాసిటీని 5 వేల టన్నులకు పెంచే ఆలోచనచేస్తున్నాం. తద్వారా ఈ ప్రాంతంలో తున్న చెరుకును కూడా బోధన్ ఫ్యాక్టరీలో క్రుష్ చేయడానికి వీలు వుంటుందని మనవిచేస్తున్నాను. రెండవది కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కామారెడ్డి ప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంకోసం అప్లికేషన్ పెట్టారు. రాష్ట్రప్రభుత్వం దానిని పరిశీలన చేసి అక్కడ ఫ్యాక్టరీ పెట్టడానికి తగిన వాతావరణం ఉంది. మీరు లైసెన్స్ ఇవ్వండి అని కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగింది. కేంద్రప్రభుత్వం యొక్క ఆర్డర్స్‌కోసం రాష్ట్రప్రభుత్వం వెయిట్ చేస్తున్నది.

సభా కార్యక్రమము

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇంతటితో 304 అంశాన్ని క్లోజ్‌చేసి ప్రొహిబిషన్‌పై చర్చిద్దాం అధ్యక్ష.

(అంతరాయము)

It was an agreement. The Leader of the House is there. We have committed.

(The TDP Members were on their legs and shouting slogans' Takeup discussion on prohibition)

ఇక్కడ అపోజిషన్ లీడర్ లేచినా సరే మేము లీడర్ ఆఫ్ హవుస్ మీద నమ్మకంతో ఊరుకొన్నాము· With the permission of the Chair there was an agreement. Please let us stick to it. లాస్ట్‌డే నాడు వయొలేట్ చేయవద్దు· ప్రొహిబిషన్ మీద డిస్కషన్‌కు పర్మిషన్ ఇవ్వాలని తమను అడుగుతున్నాను·

(ఈ సందర్భంలో డాక్టర్ వి· శివరామకృష్ణారావుగారు నిలుచున్నారు)

I request you sir. Otherwise, they will run away from the commitment. Already, they are running away. I hope the Leader of the House will understand.

డాక్టర్ వి· శివరామకృష్ణారావు(బద్వేలు):– కమిట్‌మెంట్ ఏమిటంటే ఈ స్లెడ్‌నుంచి, ఆ స్లెడ్ నుంచి కూడా తీసుకోవాలనేది, మా 304 రాకుండా చేస్తే ఎట్లా?

శ్రీ కె· బాపిరాజు:– "దే ఆర్ రన్నింగ్ అవే" అంటే ఎట్లా? స్వీపింగ్ రిమార్క్స్ పాస్ చేశారు· ఇట్ నెవర్ హాపెన్డ్ విత్ అజ్·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్ష, వారిమీద మాకు అగౌరవం లేదు, కమిట్‌మెంట్‌ను అనర్ చేయమంటున్నాం·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్ష, ఆర్·బి·సి· బస్‌ఛార్జెస్ పెంపు గురించి ప్రతిపక్షాలు కోరినమీదట డిస్కషన్‌కు అనుమతించారు· దానిపై రినప్పయి ఇవ్వడానికి వారం రోజులనుంచి ప్రతిరోజూ కావలసిన మెటీరియల్ తీసుకొని వస్తున్నాను· కాని ఇంతవరకూ రిప్లయి ఇవ్వడానికి నాకు అవకాశం ఇవ్వలేదు· షార్ట్ డిస్కషన్ అంశాలలో ఇది మొదటి అంశంగా ఉంది·

(Repeated interruptions)

It is one of the items in the short discussion. I am ready to give reply. It has to be taken up earlier than other things.

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్ష, తమరు ఒకసారి గుర్తు తెచ్చుకోండి· క్లాం సేవ్ చేయడానికి 304 మీద డిస్కషన్ లేకుండా స్టేట్‌మెంట్ చదివి వినిపిస్తే సబబుగా ఉంటుందనే మాట చెప్పాము· నాగేశ్వరరావుగారు కూడా ఉన్నారు· తరువాత ఎట్లా డీవియేట్ అయిందో నాకు తెలియదు కాని డిస్కషన్‌లోకి పోవడం జరిగింది· వాళ్లది కూడా తప్పు అనను· మొత్తానికి డిస్కషన్ ప్రారంభమైంది· ఇక ఇప్పుడు మేము తప్పుకొంటున్నామంటున్నారు· వెనక్కి వెళ్లే ప్రశ్నే లేదు····

శ్రీ పి. నాగేశ్వరరావు:- అటు ఒకటి, ఇటు ఒకటి అని ఒప్పుకొన్నాము.

శ్రీ కె. రోశయ్య:- నేను ఆ మాట చెప్పలేదు. రికార్డు చూడండి. నేను 304 మీద వర్శించకుండా స్టేట్‌మెంట్ ఇవ్వవచ్చు అన్నాను.

Sri P. Nageswara Rao:- The Chair has announced.
Dr. V. Sivaramakrishna Rao:- No.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, సభా నాయకుడు ఇక్కడ ఉండగా నేను ప్రతిపాదన పెట్టాను. వారు విన్నారు. స్పీకర్‌గారి నిర్ణయానికి వదలివేద్దామన్నాము. రోశయ్యగారు ఈ విషయములో తప్పుకోరని నాకు గట్టి నమ్మకం. నేను చెప్పింది ఏమిటంటే మీ దగ్గర 304 నోటీసులు 5, 6 ఉన్నాయి. అయితే అందులో ఒకటి అధికార పక్షానికి, ఒకటి ప్రతిపక్షానికి తీసుకొని అవకాశం ఇవ్వమని చెప్పాము. ఇప్పుడు 12.30 గంటలు దాటిందని తప్పుకోవద్దని నా మనవి. అనుకొన్న ప్రకారం చర్చ కొన సాగించాలని నా రిక్వెస్ట్.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- వ్యాపిటిషన్ కావాలి....

డాక్టర్ పి. శివరామకృష్ణారావు:- 304 కావాలి .

(రెండువైపుల నుంచీ నినాదాలు)

వైస్ ఛైర్మన్:- 304 అంశాలను ఒంటిగంట వరకు నడుపుతామని స్పీకర్‌గారు ఎనౌన్స్ చేసి పోయారు...

డాక్టర్ పి. శివరామకృష్ణారావు:- మా 304 నోటీసు తీసుకోవలసిందే.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వన్ ఓ క్లాక్ అంటే వన్ ఓ క్లాక్ అయిపోయింది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- మొదట అనుకొన్నాం.

శ్రీ కె. రోశయ్య:- ఎనిమిదిన్నరకు క్వశ్చన్ అవర్ అని ప్రతిరోజూ అనుకొంటున్నాం. మీకు వదలివేస్తున్నాను అధ్యక్షా. స్టేట్‌మెంట్ చదివి వినిపిస్తే సరిపోతుందని నేను క్లియరుగా చెప్పాను. శ్రీ బి. వెంకటేశ్వరరావుగారు అటుఒకటి, ఇటు ఒకటి అన్నారు. అటు ఒకటి, ఇటు ఒకటి అన్నప్పుడు మా నోటీసు తీసుకోవాలి కదా అని శివరామకృష్ణారావు గారు అంటున్నారు.

డాక్టర్ పి. శివరామకృష్ణారావు:- ఇటుఒకటి, అటు ఒకటి తీసుకొంటామని చెప్పారు. కానీ మాకు అవకాశం ఇచ్చారా? మాకు అవకాశం ఇవ్వాలి....

వైస్ ఛైర్మన్:- విద్యాధర్‌రావుగారితో ప్రారంభించబడింది మొదటి 304. ఆ తరువాత నరసింహారెడ్డిగారినీ మాట్లాడనిచ్చాను.

(The House witnessed uproarious scenes at this juncture).

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)·

శ్రీ వి· శివరామకృష్ణారావు:– అధ్యక్ష,····

(అధికారపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులందరూ లేచి నిలబడ్డారు)·

మిస్టర్ స్పీకర్:– మన ప్రొసీజర్ ఏమిటి, ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అందరూ ఒకేసారి లేవడం పెట్టుకోకండి? ఎవరు అయినా, వారు గాని, మీరు గాని··· దయచేసి కూర్చోండి··

(ఇంటరప్షన్)

ఒంటిగంట లోపు పూర్తి చేయమన్నాను· లీడర్ ఆఫ్ది హౌసు, అందరూ ఒప్పుకున్నారు· పూర్తికాకుంటే, డైవర్షన్ తీసుకోవడం··· ఏడ్నైనా మొదలు పెట్టడం వద్దు అన్నానా లేదా···స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత మీరు ఇంత దూరం పొడిగిస్తే బాగా లేదు కదా? మీరు ఎందుకు పొడిగించారు?···

శ్రీ జె·కె· రెడ్డి:– మీరు చెప్పిన దానికి ఒప్పుకున్నాము· 12·45 నిముషాలకు ఒకదాన్ని చేశారు· ఇంతలో ఇంకో 304 అయ్యేది కదా··· వారు సమయాన్ని వృధా చేశారు· 15 నిముషాలు యివ్వండి?····

మిస్టర్ స్పీకర్:– 15 నిముషాల్లో క్లోజ్ చేస్తారా?···

శ్రీ జె·కె· రెడ్డి:– యస్· సార్····

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– నో·.·· నో···

మిస్టర్ స్పీకర్:– హియర్ మి బాబూ··· 1·05 ని·లు అవుతోంది 1·15 ని·లకు క్లోజ్ చేయండి? తరువాత ప్రొహిబిషన్‌కు పోదాము· నేను కరెక్టుగా చెప్పుతున్నాను· నేను ఏమీ తప్పు చెప్పటం లేదు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– మీరు రూలింగు యివ్వండి?··· చివరి రోజు, ఇంత వరకు ఏదో నడిపాము· ఇది కూడా నడుపుకొని మంచినీటికి పోదాము· మీరు యిచ్చారు కదా అండి· ఒంటిగంటవరకు అన్నారు· రెండు 304 లు అని చెప్పారా?·· వారే లీడ్ చేశారు· అందుకని, లెటజ్ గో టు ది ప్రొసీడింగ్సు··· ప్రొహిబిషన్ మీద ఇమ్మీడియెట్‌గా చర్చ జరుపుతాము·

మిస్టర్ స్పీకర్:– లీడర్ ఆఫ్ ది హౌసు· వన్ వో క్లాక్ మొదలు పెట్టండి· సామరస్యంగా చెప్పాలని చెప్పుతున్నాను· అందరూ నష్టపోతారు·

శ్రీ కె· రోశయ్య:– నిన్న చెప్పాను· టైమ్‌లోపల ముగించుకుంటే బాగుంటుంది· టైమ్‌ను సద్వినియోగం వాడుకుందాము· 15 నిముషాల్లో అయితే, వికెన్ గో టు ది బిజినెస్

అని చెప్పాను. డిస్కషన్ కమెన్స్ అయింది. జరిగిపోయింది. అధ్యక్షా, నేను తమను కోరేది ఏమిటటే, మీరు యూజ్ ఛైర్‌మెన్, మీరు ఎట్లా చెప్పితే ఎట్లా నడపడానికి మీరు నిర్ణయిస్తే ఆ ప్రకారంగా మేము నడుమకోడానికి తయారుగా ఉన్నాము. ఛైర్ రూలింగును శిరసావహించి నడుపుకుందామని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– మళ్లీ బెల్ తీసుకోకుండా, అదే, 15 నిముషాలు తీసుకోండి. వన్ వోక్లాక్ లోపల తీసుకోకపోవడం పొరపాటు.

(ఇంటరప్షన్)

శ్రీ కె. సాయిరెడ్డి:– కరువు పరిస్థితుల మీద చర్చ తప్పకుండా జరగాలి. కరువు పరిస్థితుల మీద, మంచినీరు మీద, యివన్నీ యీరోజు గందరగోళంగా వున్నాయి. ఒక బెల్ పెట్టండి.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– నో మై రూలింగ్ యూజ్ .....

శ్రీ ఎ: నరేంద్ర:– అధ్యక్షా, తమరు సభకు హామీ యిచ్చారు.

మిస్టర్ స్పీకర్:– ఒంటిగంట లోపు పూర్తిచేసే పద్ధతి చెప్పాను.

10 శ్రీ ఎ. నరేంద్ర:– తమరు ఛైర్‌లో వుండి ఎనౌన్స్ చేశారు. డిస్కషన్ కాకపోయినా, మ. 4 గంటలకు సమాధానం యిప్పిస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్:– యిప్పిస్తాను. నేను తప్పు మాట్లాడను. మాట్లాడనీయను.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, దాదాపు 25 నిముసాల సమయం వాగ్వివాదాలతో వేస్ట్ అయింది. 15 నిముషాల్లో ఆన్సర్ వస్తుంది. సారా నిషేధించవలసిందే. కరువు పరిస్థితులను గురించి మాట్లాడవలసిందే. మంచినీరు కావలసిందే. వీటన్నింటి గురించికూడా చెప్పవలసిన అవసరం వుంది. సభను పొడిగించుకుందాము. 15 నిముషాల్లో ఆన్సర్ యిప్పించండి. తోటి సభ్యులతోకూడా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– నేను అన్నమాట నుండి డీవియేట్ కావడం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర:– స్టేట్‌మెంట్ వచ్చిన తరువాత డిస్కషన్ ప్రారంభిద్దాము.

మిస్టర్ స్పీకర్:– స్టేట్‌మెంట్ వల్ల ఏమి ఉపయోగం?

శ్రీ ఎ. నరేంద్ర:– తమరు నా రెస్పాన్సికి రావాలి.

మిస్టర్ స్పీకర్:– ఆన్సర్ తప్ప ఏమీ లేదట. వాళ్లు కూడా పరిశీలన చేయాలి కదా. ఆ సమాధానం తప్ప దేర్ ఈజ్ నో సప్లిమెంటరీ అని అన్నారు.

